



# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com





సంపుటి : 19 | సంచిక : 89 వెల : 4 శుక్రవారం 14 మార్చి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

## స్పీకర్ ను బెదిరించేలా జగదీశ్ రెడ్డి మాట్లాడారు: శ్రీధర్ బాబు



హైదరాబాద్,మార్చి13:గవర్నర్ ప్రసంగానికి సంబంధం లేనివి మాట్లాడితేనే మా సభ్యులు స్పందించారని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. స్పీకర్ ను బెదిరించేలా మాట్లాడిన వ్యాఖ్యలు ప్రజలంతా చూస్తున్నారని అన్నారు. జగదీష్ రెడ్డికి శ్రీధర్ బాబు రీకౌంటర్ ఇచ్చారు. జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. పదేళ్లలో వాళ్లేం చేశారు.ఏడాదిలో తామేం చేశామో.. చెప్పే ప్రయత్నం చేశామని తెలియజేశారు. 14 నెలల్లో అనేక సంక్షేమ కార్యక్ర మాలు చేపట్టామని పేర్కొ న్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏం చేయలేదో ప్రజలకు చెప్పామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## అప్పులున్నా అభివృద్ధి ఆగడం లేదు

☛సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం☛బిజెఎల్‌పి నేత ఏలేటి వ్యాఖ్యలపై పొన్నం ఆగ్రహం




వివరాలు 2లో

## 15 నుంచి ఒంటిపూట బడులు



/హైదరాబాద్,మార్చి13: తెలంగాణ లో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటల నుంచే భానుడి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో ఇళ్ల నుంచి బయటకు రావటానికి జనం జంకుతున్నారు. రాబోయే రోజుల్లో తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ప్రభుత్వం పాఠశాలల సమయంపై కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ క్రమంలో హాఫ్‌డే స్కూల్స్‌పై అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు మాత్రమే పాఠశాలలు కొనసాగుతాయని పేర్కొంది. ఆ తర్వాత పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అందిస్తారని చెప్పింది. ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశా లకు హాఫ్ డే ఉంటుందని.. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని వివరాలు 2లో

## తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

- ఎట్టకేలకు చట్టసభలోకి దాసోజు శ్రవణ్



/హైదరాబాద్,మార్చి13: తెలంగాణ లో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఐదు స్థానాలకు 5 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి వివరాలు 2లో

## ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల

☛కొందరు నాయకులతో పార్టీకి భారీగా నష్టం☛వారు బయటకుపోతేతప్పిదే రాష్టంలో బీజేపీ అధికారంలోకి రాదు☛రాజాసింగ్ లేఖపై సర్వత్రా చర్చ



/హైదరాబాద్,మార్చి13:పార్టీలో కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖను రిలీజ్ చేశారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో కొందరు నేతలు రహస్య సమావేశాలు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి మీటింగ్లు పెట్టుకుంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించారు. కేంద్ర అధికారులు గమనించాలన్నారు. తెలంగాణ హిందూ సేఫ్‌గా ఉండాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే పాత సామాను బీజేపీ నుంచి బయటికి వెళ్లి పోవాలన్నారు. కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలని కోరారు. ఇది నా పార్టీ.. నా అయ్యా పార్టీ అనేవాళ్లు తెలంగాణలో చాలామంది ఉన్నారన్నారు. వాళ్లని రిటైర్ చేస్తేనే తెలంగాణలో బీజేపీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఇది తాను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని లేఖలో వివరాలు 2లో

## ఉద్దేశ్యపూర్వకంగా సస్పెండ్ చేశారు

☛మీడియా పాయింట్ వద్ద కెటిఆర్ ఆరోపణ



/హైదరాబాద్,మార్చి13: జగదీశ్‌రెడ్డిని ఉద్దేశపూర్వకం గా సభ నుంచి సస్పెండ్ చేశారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తర్వాత భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...స్పీకర్ పట్ల జగదీశ్‌రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదు. అనని మాటను అన్న ట్టుగా చిత్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా.. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. స్పీకర్ పట్ల ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని, తాను చేసిన తప్పేంటని వివరణ అడిగే అవకాశం కూడా జగదీశ్‌రెడ్డికి ఇవ్వలేదు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయాలని, సభ సజావుగా జరిగేందుకు సహకరిం చాలని ఆదేశించాలన్నారు. ఇదే విషయాన్ని స్పీకర్, మంత్రి శ్రీధర్‌బాబుకు స్పష్టంగా చెప్పాం. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలని కోరాం. అయినా, పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలతో సభను 5 గంటలపాటు వాయిదా వేశారు. ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులతో మాట్లాడించి.. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు.



వివరాలు 2లో

## తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి...

- జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

- ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్
- సమావేశాలు ముగిసేవరకు వేటు
- జగదీశ్ రెడ్డి తీరుపై మండిపడ్డ మంత్రులు
- దళిత స్పీకర్‌ను అవమానించడం దారుణమన్న సీతక్క
- ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని డిమాండ్





/హైదరాబాద్,మార్చి 13: మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ నుంచి సస్పెండ్ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. సస్పెండ్ అయిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. కాగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. 'మీరు మేము ఎన్నుకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు - సభ అందరిదీ' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు జగదీష్ వ్యాఖ్యలపై శాసనసభలో వాడీవేడీ చర్చ జరిగింది. సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఏకవచనంతో స్పీకర్‌పై మాట్లాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించకుండా ఆదర్శంగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని.. వివరాలు 2లో

## డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

వివరాలు 2లో

న్యూఢిల్లీ,మార్చి13: కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు తీసుకుని డిఎంకె నిర్వహించే జెఏసి సమావేశానికి హాజరవుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్ కారణఃగా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రఅన్యాయం జరుగబోతోందని అన్నారు. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ కూడా అఖిలపక్ష భేటీని ఏర్పాట చేసిందన్నారు. దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కూడా ఆహ్వానించామని అన్నారు. కేంద్ర కేబినేట్‌లో ఉన్న కిషన్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాల ఇబ్బందులను కేంద్రానికి తెలియచేయాల్సి ఉందన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేంవత్‌ని ఈ నెల 22న జరగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి హాజరు కావాలని తమిళనాడు డీఎంకే నేతలు ఆహ్వానించారు. ఈ క్రమంలో జేఏసీ సమావేశానికి రేవంత్ రెడ్డి రావాలని డీఎంకే ఎంపీలు కనిమొళి, రాజా, ఎన్. ఇలాంగో, కళానిధి వీరస్వామి సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు.



- 22న జెఏసి సమావేశానికి రేవంత్‌కు డిఎంకె ఆహ్వానం
- పార్టీ ఆదేశాలు తీసుకుని వస్తానని వెల్లడించిన రేవంత్
- తెలంగాణలో అంతకుముందే అఖిలపక్ష భేటీ
- భేటీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికీ ఆహ్వానం
- ఢిల్లీలో వెల్లడించిన సిఎం రేవంత్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

రాజాసింగ్ పేర్కొన్నారు. గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో కిషన్ రెడ్డి ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నట్లు అప్పట్లోనే రాజాసింగ్ లేఖ రాశారు. దీనిపై బీజేపీ జాతీయ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ధీటుగా ఎదిగే అవకాశం ఉంటుందని నెలరోజుల క్రితం రాజాసింగ్ విడుదల చేసి లేఖ కూడా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు కొనసాగిస్తుండగా కొంతమంది బీజేపీ పార్టీ నుంచి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు రహస్యంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో సమావేశం అవుతున్నారని, ఇది బీజేపీకి మంచిది కాదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో మొదటి నుంచి పేరుకుపోయిన చాలా మంది నేతలను పార్టీ నుంచి బయటకు పంపించి వేయాలని, వాళ్లని పార్టీ నుంచి బహిష్కరించాలన్నారు. దాంతో పాటుగా పార్టీని తమ అయ్య జాగీరుగా భావిస్తున్న వారు బీజేపీలో చాలా మంది ఉన్నారని, వారంతో కొన్ని సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే అంటూ ఆరోపణలు చేస్తూ లేఖను రిలీజ్ చేశారు రాజాసింగ్. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నవారి వివరాలు తనకు తెలుసని.. వారిపై త్వరలోనే బీజేపీ జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు లేఖలో పేర్కొన్నా రాజాసింగ్. దీనిపై రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది.

# తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి...

● జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



/న్యూఢిల్లీ,మార్చి13: రాబోయే 25 సంవత్సరాల్లో తెలంగాణను సమున్నతంగా నిలిపేందుకు తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా నిలవాలని విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి గురువారం కలిశారు. ఈసందర్భంగా 2025 సంవత్సరంలో హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ వివరాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాల నిర్వహణ ద్వారా తెలంగాణ రైజింగ్‌ను ప్రోత్సహించేందుకు మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రి జైశంకర్‌ను సీఎం కోరారు. తెలంగాణ రైజింగ్‌ను విదేశాల్లో భారత్ కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలని, దౌత్య, లాజిస్టిక్ సహాయంతో హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఉందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమైన హైదరాబాద్‌లో చేపట్టే కార్యక్రమాలకు తమ మంత్రిత్వ శాఖ మద్దతుగా నిలుస్తుందని కేంద్ర మంత్రి జైశంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. కార్యక్రమంలో విదేశీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, నాగర్ కర్నూలు, భువనగిరి లోక్‌సభ సభ్యులు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ హోలీ శుభాకాంక్షలు

హైదరాబాద్: మార్చి13: హోలీ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దినదినాభివృద్ధి సాధిస్తూ, అగ్రగామిగా నిలుస్తున్న తెలంగాణలో అన్నివర్గాల ప్రజలు ఆనందోత్సాహాలతో హోలీ వేడుకలు జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రజల జీవితాల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అందరూ సంతోషంగా పండుగ జరుపుకొని హోలీ ప్రాముఖ్యతను చాటాలని పిలుపునిచ్చారు. చిన్నా, పెద్ద, ఆడా, మగ తేడాలేకుండా ఉత్సాహంగా జరుపుకొనే హోలీ పండుగలో సహజమైన రంగులనే వాడాలని, రసాయన రంగులకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# అప్పులున్నా అభివృద్ధి ఆగడం లేదు

● సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం

● బిజెఎల్‌పి నేత ఏలేటి వ్యాఖ్యలపై పొన్నం ఆగ్రహం



/హైదరాబాద్: మార్చి13:తెలంగాణ శాసన సభలో బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు. ప్రభుత్వ విధానాలపై బీజేపీ నిరాధార ఆరోపణలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 'మేము ఏ పథకాన్ని నిలిపివేయలేదని స్పష్టంగా చెప్పగలము. ప్రభుత్వం కొత్త ఉద్యోగ నియామకాలకు ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులకు విద్యాబోధన సక్రమంగా అందించాలని సూచిస్తున్నాం' అని చెప్పారు. నిజానికి అప్పులు ఉన్నాయనే విషయం మాకు తెలుసు. అయితే, ఆర్థిక వ్యవస్థీకరణ చేస్తున్నాం. తెలంగాణ ఆర్థికంగా ఎదిగిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ పరిపాలన అనుభవం కలిగినది, పాత పథకాలను కొనసాగించడంతో పాటు కొత్త పథకాలను కూడా అమలు చేస్తున్నాం' అని ఆయన వివరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీపై విమర్శలు గుప్పిస్తూ, 'కేంద్రం పెద్దన్న లాగా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలి. బీజేపీ నేతలు తులం బంగారం గురించి మాట్లాడుతున్నారు. 15 లక్షల రూపాయలు అందిస్తామని చెప్పారు, ఏమైపోయాయి? రైతులకు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు, కానీ వారి కోసం ఉరి చట్టాలు తీసుకొచ్చారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు' అని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చే నిధులను కేంద్రం తిరిగి ఇవ్వడం లేదు. పైగా, బాత్రూంలపై, రేషన్ షాపులపై బీజేపీ నేతల ఫోటోలు పెట్టాలని చెబుతున్నారు' అని మంత్రి మండిపడ్డారు. 'రైతు రుణమాఫీపై బీజేపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. కానీ, తెలంగాణ ప్రభుత్వం

# ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో దుర్మార్గాలను ఎదుర్కొన్నాం

● ఈ సస్పెనషన్ ఓ లెక్క కానేకాదు: జగదీశ్ రెడ్డి



/హైదరాబాద్: మార్చి13: ఉమ్మడి రాష్ట్రం నుంచి ఎన్నో దుర్మార్గాలను ఎదుర్కొని వచ్చామని.. ఈ సస్పెన్షన్ తనను ఏమాత్రం భయపెట్టలేదని సూర్యాపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సభ్యులతో కలిసి అంబేద్కర్ భారీ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ రోజు రాష్ట్రంలో ఏం జరుగుతుందో.. శాసనసభలో ఏం జరుగుతుందో ప్రజలంతా చూశారు. మేం మాట్లాడుతున్న సందర్భంలో దురదృష్టవశాత్తు.. శాసనసభలో ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన సభ్యులు మాట్లాడుతున్న దాన్ని లైవ్ కూడా ఇవ్వడం లేదని ప్రజలు మాకు చెబుతున్నరు. అయినప్పటికీ ఈ ప్రభుత్వం నిజాలు దాచిపెడుతామనుకుంటే సాధ్యం కాదని అన్నారు. శాసనసభలో ఒక్కరోజు కూడా అన్‌పార్లమెంటరీ వర్డ్ కానీ, ఇతరులను కించపరిచేవిధంగా, శాసనసభ హుందా తనాన్ని తగ్గించే విధంగా కానీ నేను ఎప్పుడూ మాట్లాడలేదు. ప్రత్యేకించి చైర్‌కు సంబంధించి.. స్పీకర్ అధికారాలు ఏందో.. స్పీకర్ విధులు ఏంటో అన్నీ నాకు తెలుసు. ఎక్కడా కూడా స్పీకర్ గౌరవానికి భంగం కలిగించే పద్ధతుల్లో మాట్లాడలేదు. ఇది కేవలం ప్రభుత్వ కుట్ర. ఈ చర్యకు స్పీకర్ సమ్మతిస్తరని నేను అనుకోవడం లేదు. ఎంత దురదృష్టకరమంటే.. జరిగింది చర్చ నాకు, కాంగ్రెస్ పార్టీకి మధ్యన. స్పీకర్ పెద్దమనిషిగా.. రెఫరీగా ఉంటారు కాబట్టి.. ఆయనను పదేపదే రిక్వెస్ట్ చేశాను. కాంగ్రెస్ సభ్యులు ఇద్దరు 1.20గంటలు మాట్లాడారు. అప్పుడు మా సభ్యులు అభ్యంతరం తెలుపలేదు.. వారు సాఫీగా మాట్లాడుకున్నరు' అని తెలిపారు.స్పీకర్ నాకు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ తరఫున మాట్లాడేందుకు కేసీఆర్ నాకు అవకాశం ఇచ్చారు. నేను దానికి సంబంధించి రాత్రి జిల్లాలోని రైతులు, అన్నివర్గాల ప్రజలతోని మాట్లాడాను. వాళ్ల సమస్యలను ఎలా ప్రతిబింబించాలి.. రాష్ట్రంలో ఎండిపోతున్న పొలాలు, అక్కడ రైతులు చెబుతున్న బాధలు.. వివిధ వర్గాల ప్రజలు ఎలా మోసపోయోమని చెబుతున్నరో.. వాటన్నింటిని శాసనసభలో మరోసారి

# 15 నుంచి ఒంటిపూట బడులు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగే పాఠశాల్లో మాత్రం తరగతులు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయని పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులను తెలియజేయడంతో పాటు అమలును స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్ట్ ఆదేశించారు.

# తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, భారాస నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం ఎన్నికయ్యారు. వీరు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం సాయంత్రం 5గంటలకు ముగిసింది. దీంతో ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. దాసోజు శ్రవణ్ ఎట్టకేలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం దక్కించుకున్నారు.

# ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

మహబూబ్‌నగర్,మార్చి13: ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్‌లో సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సహాయక చర్యల పురోగతిని సమీక్షించి.. తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహాయక బృందాలతో ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తూ.. ఏ రోజుకు ఆ రోజు చేయాల్సిన పనులను అధికారులు సహాయక బృందాలకు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. సహాయక బృందాలు ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్లను 24 గంటలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కట్టర్స్, థర్మల్ కట్టర్స్ బృందాలు టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్‌ను కత్తిరించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్ కటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నా యని, తవ్వకాలు జరుగుతున్న డీ-1, డీ-2 ప్రాంతాల్లో సింగరేణి ర్యాట్ మైనర్స్ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యల్లో టన్నెల్ బోరింగ్ మిషన్ భాగాలను తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు చెప్పారు. సహాయక చర్యల్లో రోబో వినియోగం తదితర పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. డీ-1, డీ-2 ప్రదేశాలకు మరోసారి కేరళకు చెందిన కడవర్ డాగ్స్ స్క్వాడ్‌లను పంపినట్లు తెలిపారు. నిరంతరాయంగా డీ-వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ర్యాట్ మైనర్స్, కడవర్ డాగ్స్, హైడ్రా,అన్వి రోబోటిక్స్, బృందాలుసహాయక చర్యల్లో పాల్గొంటున్నాయనిటన్నెల్ సహాయక చర్యలు నిరంతరాయంగాకొనసాగుతున్నాయని తెలిపారు.

# డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి.. స్టాలిన్ డీలిమిటేషన్ విషయంలో చూపిన చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. తమిళనాడులో సమావేశానికి హాజరయ్యేందుకు ఏఐసీసీ అనుమతి తీసుకుని వస్తామన్నారు. డీలిమిటేషన్ పక్రియ దక్షిణాది రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని, ఉత్తరాది రాష్ట్రాల కంటే ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నాయని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా డీలిమిటేషన్ పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా రావాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో కిషన్ రెడ్డి తన అభిప్రాయాలను కేంద్ర క్యాబినెట్‌లో వినిపించాల్సిన అవసరం ఉందని రేవంత్ ప్రస్తావించారు. తెలంగాణలోని అన్ని పార్టీలు కూడా ఆ సమావేశంలో పాల్గొనాలని కోరారు. ఈ క్రమంలో డీలిమిటేషన్ పై మార్చి 22న జరుగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం అందింది. తమిళనాడులో జరగనున్న ఈ సమావేశానికి పలు ప్రాంతీయ పార్టీలు హాజరై డీలిమిటేషన్ పై వారి అభిప్రాయాలను తెలియజేయనున్నాయి. ఇప్పటికే డీలిమిటేషన్ పై తమిళనాడు డీఎంకే నేతలు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ పక్రియ తమ రాష్ట్రంలో ప్రజల హక్కులను హరించే దిశగా ఉందని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ కూడా ఈ అంశంపై చర్చిస్తామన్నారు. దీంతో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం ముఖ్యమైన చర్చలకు ఒక వేదికగా నిలిచే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల ప్రగతికి సంబంధించిన నిర్ణయాలను తీసుకునేందుకు కీలక అంశంగా మారనుంది. డీలిమిటేషన్ వల్ల వచ్చే రాజకీయ పరిణామాలు, రాష్ట్రాల మధ్య సంబంధాలు, వాస్తవాలపై ప్రాధాన్యం కలిగిన అనేక అంశాలపై చర్చలు జరగనున్నాయి. అయితే ఈ భేటీకి మరికొన్ని రోజుల సమయం ఉన్న నేపథ్యంలో మరిన్ని రాష్ట్రాలు కూడా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

అప్పటి వరకు ఈ సేషన్ మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంత్రి సీతక్క మాటాడుతూ.. ఈరోజు సభ్యుడు మాట్లాడిన భాష అత్యంత అవమానకరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. బలహీన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక... బీఆర్ఎస్ అడిగినన్ని సార్లు అవకాశం ఇచ్చారన్నారు. జగదీష్ రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. మీకు మీకు అని మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గవర్నర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గవర్నర్ మాట్లాడింది.. తమ ప్రభుత్వ విధానం అని కేసీఆర్ సభలో చెప్పలేదా అని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌ను దారుణంగా అవమానించారన్నారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్‌ను కోరుతున్నాని మంత్రి సీతక్క తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ప్రసంగం సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌లను సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌లో టీఎంసీ సభ్యుడు ప్రవర్తన సరిగా లేనందున సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. జగదీష్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. సభ్యులు చర్చ అనంతరం జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు.అయితే సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరగా.. అందుకు స్పీకర్ అనుమతి ఇవ్వక పోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను సభ నుంచి బయటకు వచ్చేశారు. సస్పెండ్ అనంతరం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో కూర్చున్న జగదీష్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లాలని చీఫ్ మార్షల్ కోరారు. అయితే సభా వ్యవహారాల నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని చీఫ్ మార్షల్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు వాదించారు. ఏ రూల్ ప్రకారం బయటికి పంపాలని చూస్తున్నారని అడిగి రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పారు. దీంతో చీఫ్ మార్షల్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

# సాగర్ మూడోవ జోన్ కు 1500 క్యూసెక్కులు సాగునీటిని వెంటనే విడుదల చేయాలి

**ఆళ్ళ గోపాలకృష్ణ(సాగు నీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు)**





**విస్సన్న పేట :న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** సాగర్ మూడోవ జోన్ కు 1500 క్యూసెక్కులు సాగునీటిని వెంటనే విడుదల చేయాలి 2.36 లక్షల ఎకరాల ఆయకట్టు లో ఎండిపోతున్న ఆరుతడి పంటలను రక్షించాలి. నూతిపాడు ఆంధ్ర బోర్డర్ 101 కి.మీ. రెగ్యులేటర్ దగ్గర క్షేత్ర స్థాయి పరిశీలనలో వెల్లడించిన సాగు నీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళనాగార్జున సాగర్ ఎడమ కాలువ మూడోవ జోన్ లో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొన్న పరిస్థితులలో ఆయకట్టు లోని తిరువూరు, మైలవరం, నూజివీడు, నందిగామ, గన్నవరం శాసన సభ్యులు ఈ విషయాన్ని అసెంబ్లీ వేదికగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు డా. నిమ్మల రామానాయుడు గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళగా ఈ విషయాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లగా ఈ విషయం మీద ఈ రోజు ఉదయం ఎన్.టి.ఆర్. జిల్లా విస్సన్నపేట మండలం నుతిపాడు దగ్గర ఎడమ కాలువ 101 వ కి.మీ. ఆంధ్ర ప్రదేశ్ బోర్డర్ రెగ్యులేటర్ దగ్గర నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు,డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ లు యన్.టి.అర్. జిల్లాకు చెందిన తాళ్లూరి రవిశంకర్ (తిరువూరు), కటారి కోటేశ్వరరావు (కునపరాజ పర్వ), కొల్లి శ్రీనివాస రెడ్డి (రెడ్డి గూడెం), పామర్తి శ్రీనివాసరావు (నున్న), ఏలూరు జిల్లా చెందిన రా పర్ల బాలకృష్ణ (ముసునూరు), కృష్ణాజిల్లా కు చెందిన దేవినేని సత్యన్నారాయణ (మడిచెర్ల) తదితరులు పై నుంచి వస్తున్న సాగర్ జలాలను క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఆ సమయంలో కేవలం 234 క్యూసెక్కులు పైన ఉన్న తెలంగాణ ప్రభుత్వం క్రిందకు విడుదల చేయడాన్ని వారు గమనించారు. ఈ రెగ్యులేటర్ దగ్గర నుంచి ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ నాగార్జున సాగర్ ఎడమ కాలువకు 32 టి.ఎమ్.సి లు వాటా ఉన్నప్పటికీ కృష్ణా నదీ యాజమాన్య బోర్డు నీటి ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ఈ రోజు వరకూ కేవలం 18 టి.ఎమ్.సి లు మాత్రమే పైన ఉన్న తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిందని మూడోవ జోన్ లో ఈ ఆయకట్టును నమ్ముకొని ఎన్.టి.ఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల లోని తిరువూరు, నూజివీడు, గన్నవరం, మైలవరం, నందిగామ, దెందులూరు నియోజక వర్గాలలో 2.36 లక్షల ఎకరాల ఆయకట్టులో రైతులు ప్రత్తి, పొగాకు, జొన్న, మొక్కజొన్న, మామిడి తదితర ఆరుతడి పంటలకు సాగు చేశారని ఈ పంటలకు గత రెండు నెలలుగా ఒక తడి కూడా ఇవ్వకపోవడం వలన ప్రస్తుతం ఎండిపోయే దశలో ఉన్నాయని గ్రామాలలో చెరువులలో కనీసం త్రాగు నీరు లేకపోవటం వలన భూగర్భ జలాలు కూడా రోజు రోజుకు అడుగంటి పోతున్నాయని ఈ తీవ్ర నీటి ఎద్దడి దృష్ట్యా నాగార్జున సాగర్ ఎడమ కాలువ పైనుంచి తెలంగాణా ప్రభుత్వం మానవతా దృక్పథంతో అలోచించి కనీసం 2000 క్యూసెక్కులు ఏప్రిల్ 15 వ తారీకు వరకు ఆంధ్ర ప్రదేశ్ బోర్డర్ కు నిరంతరంగా విడుదల చేసి సాగు చేసిన ఆరుతడి పంటలను రక్షించాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆనవాయితీ ప్రకారం పాలేరు రిజర్వాయర్ హెడ్ ను 20 అడుగులు కు పెంచి ఆంధ్ర ప్రదేశ్ కు మిగిలి ఉన్న 13 టి. ఎమ్. సి ల కోటా నుంచి ఈ 2000 క్యూసెక్కు లను విడుదల చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆయకట్టులోని రైతు నాయకులు సగ్గుర్తి సుభాష్ చంద్రబోస్, తాళ్లూరి కిరణ్, కవులూరి రాజా చంద్రమౌళి, ఎన్. ఎస్.పి. అసిస్టెంట్ ఇంజనీర్లు కె. మహేష్, పి. సునీత, ఎల్. బ్రహ్మం, కె. ప్రసన్న కుమార్, తెలంగాణ ఎన్. ఎస్.పి. అధికారులు శ్రీనివాసరెడ్డి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాలలో అంబరాన్నంటిన హెూలీ సంబరాలు

**జీవితాల్లో ఆనందాన్ని నింపడమే హెూలీ పండుగ ప్రత్యేకత సంప్రదాయ పద్ధతుల్లో హెూళి జరుపుకుందామని డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్**





**విస్సన్న పేట :న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** జీవితాల్లో ఆనందాన్ని నింపడమే హెూలీ పండుగ ప్రత్యేకత అని డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు. గురువారం నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.ఈ పాఠశాలలో ఘనంగా ముందస్తుగాహెూలీ వేసుకులను కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆదేశాల అనుసరం పాఠశాల ఇంచార్జ్ శశికల ఆధ్వర్యంలో అంబరాన్నంటిన హెూలీ సంబరాలు చిన్నారులు తమ స్నేహితులు, ఉపాధ్యాయులకు రంగులను చల్లుతూ ఒకరికి ఒకరు హెూలి శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ స్వచ్ఛమైన మనస్సుతో ఆనంద తన్మయత్వం చెందారు. చిరునవ్వులను చిందిస్తూ రంగేళిని ఎంతో ఉత్సాహంగా కేరింతల నడుమ జరుపుకున్నారు.ఈ సందర్భంగాపాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ..రంగులతో ఆడుక ుంటూ ఆనందించే ఏకైక పండుగ హెూలీ అని హెూలీ పండుగను కాముని దహనం అని కూడా అంటారని, హెూలి పండుగ దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగలలో ఇది ఒకటి అన్నారు. ఈ పండుగ సత్యయుగం నాటి నుంచి జరుపుకుంటున్నారంటూ, హిందు పురాణాల ప్రకారం హెూలీ అనగా అగ్నితో పునీతమైనదంటూ మనలోని చెడు కోరికలను దహింప చేసుకొని, సమాజ హితాన్ని కోరుతూ మతసామరస్యాన్ని పెంపొందింప జేసుకో వాలంటూ,అనారోగ్యం కలిగించే రసాయానిక రంగులు చల్లుకోవద్దని , సహజ సిద్ధమైన పసుపు, కుంకుమ రంగులను చల్లుకోని సంప్రదాయ పద్ధతుల్లో హెూళి జరుపుకుందామని పిలుపునిస్తూ.హెూలీ పండుగ ఐక్యతకు ప్రతీక అని పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించి అందరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కిడ్నీ అవగాహన కార్యక్రమాలు

**కిడ్నీ స్పెషలిస్ట్ అన్వేష్**



**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని విస్సన్నపేట,ఏ.కొండూరు రోడ్లో జివిఆర్ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో కిడ్నీ స్పెషలిస్ట్ డాక్టర్ అన్వేష్ కిడ్నీ అవగాహన కార్యక్రమాలలో భాగంగా అపోలో ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచితంగా రక్త పరీక్షలను దార్ల వినోద్ నిర్వహించారుఈ కార్యక్రమంలో షుగర్ వంశ పారపర్యంగా ఉన్నవారు కిడ్నీ వ్యాధి ఎక్కువగా వచ్చే పరిస్థితి ఉంటుంది కాబట్టి ప్రతి నెల రక్త పరీక్షలు చేయించుకోవాలని మూత్రపిండాల వ్యాధికి ప్రధానంగా మధుమేహం అధిక ఒత్తిడికి గురి కావటం కారణముగా వస్తున్నదనీ మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాట్లను అనుసరించవలసి ఉంటుందని డాక్టర్ గోళ్ళ అన్వేష్ తెలిపారుప్రతి ఒక్కళ్ళు ఒత్తిడిని తగ్గించుకోనీ ప్రశాంతమైన జీవితం సాగించాలని తెలిపారు ధూమపానం వంటి చెడు అలవాట్లు మానివేయ్యాలని హితవుపలికారు అవగాహన అంతరం ఎనిమిది వందల రూపాయలు విలువ కలిగిన రక్త పరీక్షలతో పాటు మందుల కిట్లు ఉచితంగా అందించారు.

# పోగొట్టుకున్న, దొంగిలించబడిన సెల్ ఫోన్ల రికవరీ,యజమానులకు అందజేత

**పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాస రావు ఐపిఎస్ ఆదేశాల మేరకు సుమారు 31.22 లక్షల విలువైన 223 దొంగిలింపబడిన మరియు పోగొట్టుకున్న సెల్ ఫోన్లను రికవరీ చేసిన పల్నాడు జిల్లా పోలీసులు ఈరోజు(13.03.2025) జిల్లా పోలీస్ కార్యాలయము నందు బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాస రావు ఐపిఎస్**




**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**ప్రస్తుత కాలంలో సమాచార చేరవేతకు, వినోదానికి, విజ్ఞాన సమూపార్జన కొరకు మొబైల్ ఫోన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయి. చాలా సందర్భాల్లో ప్రజలు తమ సెల్ ఫోన్లను పోగొట్టుకోవడం లేదా దొంగలింపబడటం వలన చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఏమి చేయాలో దిక్కు తోచలేని పరిస్థితుల్లో పోలీసు వారిని ఆశ్రయిస్తున్నారు.పోలీసు వారు పోయిన సెల్ ఫోన్ల యొక్క వివరాలను బట్టి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, పోలీస్ వారు వాటిని వెతికి ఎటువంటి రుసుము చెల్లించనక్కరలేకుండా బాధితులకు అందజేస్తున్నారు.బాధితులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎవరైనా ప్రజలు తమ మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన ఎడల వెంటనే నందు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ (పరిపాలన) . సంతోష్ , నరసరావుపేట డిఎస్పి నాగేశ్వరరావు , సత్తెనపల్లి డి.ఎస్.పి హనుమంతరావు , గురజాల డిఎస్పి జగదీష్ మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలందరికీ హెూళీ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాస రావు ఐపిఎస్

**మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలి:జిల్లా ఎస్పీ**




**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**హెూలీ పండగ రోజు సంప్రదాయ రంగులు ఉపయోగం ఆరోగ్యకరం.ఎదుటివారి మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించొద్దు.ఇబ్బంది కలిగించవద్దు. మహిళల పట్ల మర్యాదగా ఉండాలి.ప్రధాన కూడళ్ళు, కాలనీలు, రహదారులపై సిసి కెమెరాలు ఉండటంతో పాటు డ్రోన్లు వినియోగిస్తున్నాం.రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం లేదా ఏవేని సమస్యలకు కారణమైతే చట్టపరమైన చర్యలు తప్పవు.ప్రజలందరూ మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా, ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించకుండా ఇబ్బంది కలిగించకుండా పండుగ జరుపుకోవాలన్నారు.సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసి మెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలి అన్నారు. జిల్లాలోని ముఖ్యమైన పట్టణాలు, ప్రదేశాలు, కాలనీలు, రహదారులపై సిసి కెమెరాలు ఉండటంతో పాటు డ్రోన్ కెమెరాల నిఘా ఉందని, వాహనాల తనిఖీలు నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని ఎస్పీ తెలిపినారు.ఎవరైనా ఎవరినైనా కించపరిచేలా లేదా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం లేదా ఏవేని సమస్యలకు కారణమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి పండుగ పర్వదినాల సందర్భంగా ముఖ్యంగా యువత ఆదర్శంగా ఉండాలన్నారు.ద్విచక్ర వాహనాలపై వేగంగా మరియు సైలెన్సర్లు తొలగించి పెద్ద శబ్దాలు చేసుకుంటూ వెళ్ళరాదన్నారు .ఎదుట వారిని ఇబ్బంది కలిగించవద్దని, మహిళల పట్ల మర్యాదగా ఉండాలని తెలిపారు.ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దు అన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరు గుతుంది అని వాచ్చరించారు.తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగాఉండాలిఅనిఎసీ గారు విజ్ఞప్తి చేశారు.

# జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం లో భాగంగా గాలికుంటు వ్యాధి మరియు బ్రూసెల్లిసిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం







**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం లో భాగంగా గాలికుంటు వ్యాధి మరియు బ్రూసెల్లిసిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం జిల్లాలో జరుగుతోంది. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు జిల్లా ఉపసంచాలకులు డాక్టర్ పి. రామారావు గారు కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్శనలో పశుసంవర్ధక సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. ఇప్పటివరకు 350 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగింది. కారంపూడి మండలంలో మొత్తం 11,650 పశువులకు టీకాలు వేయాల్సి ఉండగా, ప్రస్తుతం 3,029 పశువులకు టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మండలం ఇన్చార్జ్ సహాయ సంచాలకులు డాక్టర్ వెన్న శ్రీనివాస్ రెడ్డి, కారంపూడి ఇన్చార్జి పశువైద్యులు డాక్టర్ దిలీప్, ఒప్పిచర్ల పశుసంవర్ధక సహాయకురాలు కౌసర్, పశువైద్య సిబ్బంది బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.పశుపోషకులకు విజ్ఞప్తిపశు పోషకులు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలి. లేకపోతే, పశువులు వ్యాధి బారిన పడినప్పుడు తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొని, పాల ఉత్పత్తి తగ్గడంతో పాటు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంది. ఎటువంటి అపోహలకు గురి కాకుండా టీకాలు వేయించుకోవాలని సూచించారు.ఈ టీకాల కార్యక్రమం ఈనెల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఉచితంగా అందుబాటులో ఉంది. పశువైద్య సిబ్బంది మీ గ్రామాలకు వచ్చినప్పుడు సహకరించి, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.జిల్లా స్థాయి గణాంకాలుపల్నాడు జిల్లాలో 4,59,600 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 88,259 పశువులకు టీకాలు అందించారు.బ్రూసెల్లిసిస్ వ్యాధి నివారణ కోసం 14,600 పెయ్య దూడలకు టీకాలు వేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 4,935 దూడలకు టీకాలు అందించారు. గాలికుంటు వ్యాధి లక్షణాలుతీవ్రమైన జ్వరం, నీరసం,నోటి చుట్టూ, కాళ్ల మధ్య గీతల వద్ద గాయాలు,ఎండ కారంపూడి ఇన్చార్జి పశువైద్యులు డాక్టర్ తట్టుకోలేకపోవడం,పాల ఉత్పత్తి తగ్గిపోవడం,పాలు త్రాగే దూడల్లో మరణాలు సంభవించడం.బ్రూసెల్లిసిస్ వ్యాధి లక్షణాలుగేదెలలో జ్వరం, బలహీనత, గర్భస్రావం, గర్భం నిలవకపోవడం.మగ పశువుల్లో వృషణాల వాపు.ఈ వ్యాధి పశువుల ద్వారా మనుషులకు కూడా వ్యాపించే ప్రమాదం ఉంది.నివారణకు టీకా మాత్రమే మార్గం, దీనికి చికిత్స లేదు.పశుపోషకుల సహకారం అవసరం.పశువైద్య సిబ్బంది మీ ఇంటివద్దకు వచ్చి టీకాలు వేయించడానికి సహాయప డతారు.

# రేషన్ బియ్యం పంపిణీ ఆకస్మిక తనిఖీ :జాయింట్ కలెక్టర్



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**పల్నాడు జిల్లా నరసరావు చౌక ధరల ద్వారా బియ్యం పంపిణీ పేటలో చౌక ధరల ద్వారా బియ్యం పంపిణీ ఏ విధంగా నడుస్తున్నది అన్నదానిపై జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గానోరే గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. నరసరావు పేటలో పంపిణీ చేస్తున్న ఎం.యు.డి బియ్యం పంపిణీ వాహనాన్ని తనిఖీ చేశారు.స్టాక్ వివరాలు ఏ విధంగా ఉన్నాయని ఎం.యు.డి బియ్యం పంపిణీ దారులతో మాట్లాడారు. బియ్యం పంపిణీ సక్రమంగా జరుగుతుందా లేదా అనే విషయంపై వచ్చిన ప్రజల తో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నరసరావు పేట ఆర్డిఓ మధులత, నరసరావుపేట తహశీల్దార్ తదితరులు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే తో ఉన్నారు.

# ఉచిత గ్యాస్ స్కీం..నెలాఖరు లోగా మొదటి సిలిండర్ బుక్ చేసుకోవాలి


**ఏప్రిల్ నుంచి రెండవ ఉచిత గ్యాస్ బుకింగ్ ప్రారంభం ని**




**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**దీపం-2 పథకంలో ఇప్పటి వరకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఒక్కసారిగా కూడా బుక్ చేసుకోనివారు ఈ నెలాఖరులోగా మొదటి సిలిండర్ బుక్ చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ సూచించారు. లేదంటే మూడు ఉచిత సిలిండర్లకు గాను ఒకటి కోల్పోతారని స్పష్టం చేశారు. ఏప్రిల్ నుంచి రెండో సిలిండర్ బుకింగ్లు ప్రారంభమవుతాయని తెలిపారు.సూపర్-6 హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'దీపం-2' పథకం కింద ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 97 లక్షల మంది లబ్ధిదారులు ఉచిత గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకోగా.. వారిలో 94 లక్షల మంది బ్యాంకు ఖాతాల్లో 48 గంటల్లోనే సబ్సిడీ డబ్బులు జమ చేసినట్లు బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా 14 వేల మందికి సబ్సిడీ చెల్లింపులు పూర్తి కాలేదని వెల్లడించారు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# యువతలో ఎఐ నైపుణ్యాలకు మైక్రో సాఫ్ట్ తో కీలక ఒప్పందం

**ఎఐ, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల్లో 2లక్షలమందికి శిక్షణమంత్రి లోకేష్ సమక్షంలో మైక్రోసాఫ్ట్, ఎపిఎస్ఎస్ డి నడుమ అవగాహన**

**అమరావతి:** రాష్ట్రంలోని యువతకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ), అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల్లో నైపుణ్యాభివృద్ధి కోసం అంతర్జాతీయస్థాయి ప్రఖ్యాత సంస్థ మైక్రోసాఫ్ట్ తో ఎపి ప్రభుత్వం కీలకమైన ఒప్పందం చేసుకుంది. అమరావతి సచివాలయంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో మైక్రోసాఫ్ట్ ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులు ఎంఓయుపై సంతకాలు చేశారు. వృత్తి విద్య, మాధ్యమిక పాఠశాల పిల్లలు, యువతలో ఎఐ, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలలో ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించి రాష్ట్రంలో ఐటి ఆధారిత, ఇతర పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యవంతమైన సిబ్బందిని తయారు చేయడం ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఈ ఒప్పందం ప్రకారం ఎపిలో ఏడాది వ్యవధిలో 2లక్షలమంది యువతకు మైక్రోసాఫ్ట్ సంస్థ స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ ఇస్తుందని తెలిపారు. అంతర్జాతీయంగా ఎఐ, అధునాతన టెక్నాలజీల్లో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని, ఉద్యోగావకాశాలు పొందేందుకు మైక్రోసాఫ్ట్ శిక్షణ ఉపకరిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని 50 గ్రామీణ ఇంజనీరింగ్ కళాశాలల్లో 500మంది అధ్యాపకులు, 10వేలమంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎఐ, క్లౌడ్ కంప్యూటింగ్ పై మైక్రోసాఫ్ట్ శిక్షణ ఇస్తుంది . గ్రామీణ ప్రాంతాల్లో నెలకొని ఉన్న 30 ఐటిఐలలో 30వేలమంది విద్యార్థులకు డిజిటల్ ప్రొడక్టివిటీలో ఎఐ శిక్షణను అందిస్తారు. ఎపిలో యునిసెఫ్ భాగస్వామ్యంతో పాస్ పోర్ట్ టు ఎర్నింగ్ 2.0ని ప్రవేశపెట్టేందుకు వీలుగా 40వేలమందికి, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ సహకారంతో మరో 20వేల మందికి ఎఐ నైపుణ్యాల్లో శిక్షణ ఇస్తారు. ప్రభుత్వ పౌర సేవలను మెరుగుపర్చడం తోపాటు ప్రభుత్వాధికారుల్లో సామర్థ్యం పెంపుదలకు 50వేల మందికి 100 గంటలపాటుశిక్షణను అందిస్తుంది. తద్వారా సివిల్ సర్వీసెస్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్‌ను అమలు చేస్తారు. శాఖల మధ్య సహకారంపై స్వీయ-అభ్యసన మార్గాలు, వర్క్‌షాప్‌లు, వెబినార్‌ల ద్వారా 20వేలమంది మంది సిబ్బందికి %ూ×% అప్‌స్కిల్లింగ్, రీస్కిల్లింగ్‌ను అందిస్తారు. ఆయా ప్రాంతాల్లో ఎఐ శిక్షణకు అవసరమైన భౌతిక మౌలిక సదుపాయాలను ఎపి స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ సమకూరుస్తుంది. ఎఐ శిక్షణ అందించడానికి ఆయా విభాగాలను సమన్వయ పరుస్తుంది. విద్యాసంస్థల్లో ఎఐ పాఠ్యాంశాలను ప్రవేశపెట్టేందుకు అవసరమైన శిక్షణ, సర్టిఫికేషన్ ను మైక్రోసాఫ్ట్ అందజేస్తుందని మంత్రి లోకేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి గణేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ దినేష్ కుమార్, మైక్రోసాఫ్ట్ సౌత్ హెడ్ ఫర్ గవర్నమెంట్ బిజినెస్ దినేష్ కనకమేడల, మైక్రోసాఫ్ట్ ఇండియా %-% సౌత్ ఏషియా డైరక్టర్ సందీప్ బంద్వేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు భద్రతకు శక్తి యాప్ రక్షణ కవచం.

**ప్రతీ ఒక్క మహిళ ఫోన్లో నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందగలరు.జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాస రావు ఐపీఎస్.**




**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు,బాలికల భద్రత కొరకు శక్తి యాప్ (శక్తి అప్ ) ను ప్రవేశపెట్టింది.ఈ యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు ,అత్యాచారాలు, మరియు ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగ పడుతుంది అని కావున పల్నాడు జిల్లాలో ప్రతీ ఒక్క మహిళ,గృహిణిలు విద్యార్థినిలు,బాలికలు వారి యొక్క ఫోన్లు నందు ఈ శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం, సహకారం పొందాలని పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు.ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్.ఓ.ఎస్ బటన్ ప్రెస్ చేస్తే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ నకు డయల్ 112 నెంబరుకు చేరుతుందని వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ యాప్ ను ఫోన్లో నిక్షిప్తం,ఉపయోగించే విధానం.1.ముందుగా ఫోన్లో ఉన్న గూగుల్ ప్లే స్టోర్ ద్వారా "శక్తి అప్ " ను డౌన్లోడ్ చేసుకోవాలి.2.మీ వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకోవాలి.3.ఓటిపి తో ఫోన్ నెంబర్ అనుసంధానం చేసుకోవాలి.4.అత్యవసర పరిచయాలను (ఎమర్జెన్సీ కాంటాక్ట్స్ ) జోడించాలి.5.ఏదైనా ప్రమాదం జరిగితే, యాప్ ఓపెన్ చేసి బటన్ ను నొక్కితే,మీ యొక్క స్థానాన్ని గుర్తించి పోలీసులు తక్షణమే స్పందిస్తారు.శక్తి యాప్ యొక్క ముఖ్య ప్రయోజనాలు:1.అత్యవసర సహాయం - మహిళలు ఏదైనా ఆపదలో ఉన్నప్పుడు,ఈ యాప్ ద్వారా పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వవచ్చు.2.ఒక క్లిక్ %ూూ% అలర్ట్ - ఒక్కకీ నొక్కితే పోలీసులకు, కుటుంబసభ్యులకు, లేదా స్నేహితులకు అప్రమత్తమైన సందేశం వెళ్ళిపోతుంది.3.జియో-లోకేషన్ ట్రాకింగ్ - అత్యవసర పరిస్థితుల్లో, పోలీస్ కంట్రోల్ రూమ్ మహిళ ఉన్న ప్రదేశాన్ని తక్షణమే గుర్తించి సహాయం అందించగలదు.4.నేరం నివేదిక (కంప్లైంట్స్ రిజిస్ట్రేషన్ ) - వేధింపు, లైంగిక దాడి, ఎవరైనా శారీరకంగా హాని కలిగించినప్పుడు, మహిళలు ఈ యాప్ ద్వారా నేరాన్ని అధికారులకు తెలియజేయవచ్చు. 5.సమాచార అవగాహన - మహిళా హక్కులు, రక్షణ చట్టాలు, మరియు ప్రభుత్వ నిబంధనల గురించి పూర్తి వివరాలు పొందవచ్చు.
6 ప్రత్యక్ష పోలీస్ సహాయం - సమీపంలోని పోలీస్ స్టేషన్ సమాచారం, హెల్ప్ లైన్ నంబర్లను యాప్ లో పొందుపరిచారు.
జిల్లా మహిళలకు జిల్లా ఎస్పీ గారు ముఖ్య విజ్ఞప్తి. మహిళలు,బాలికలు,విద్యార్థి పరిస్థితుల్లో రక్షణ అవసరమైన వారు ఈ యాప్ ద్వారా మరింత భద్రంగా ఉండగలరు మరియు అత్యవసర సమయంలో పోలీస్ వారి యొక్క సహాయాన్ని పొందగలరు అని,మహిళలు, చిన్నారులు తమకు ఎదురయ్యే వివిధ పిర్యాదులు,ఇబ్బందులపై పోలీసు వారి సహాయం కొరకు శక్తి యాప్ ద్వారా పొందవలనని,సిబ్బంది తక్షణమే స్పందించి డయల్ 112 కాల్స్ ను దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరవేస్తే పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి వారికి తక్షణ సహాయం, సహకారం అందిస్తారని, కావున జిల్లాలో ప్రతీ ఒక్క మహిళ, విద్యార్థినిలు, బాలికలు,ఉద్యోగినులు, గృహిణులు మీ యొక్క ఫోన్లు నందు ఈ శక్తి యాప్ ను నిక్షిప్తం(డౌన్లోడ్) చేసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాస రావు ఐపిఎస్ కోరారు.అనంతరం శ్రీ ఎస్పీ జిల్లా నందు శక్తి వాహనాలను ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ (పరిపాలన) . సంతోష్ , నరసరావుపేట డిఎస్పి నాగేశ్వరరావు, సత్తెనపల్లి డి.ఎస్.పి హనుమంతరావు, గురజాల డిఎస్పి జగదీష్, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి వెంకట రమణ, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుభాషిణి మరియు మహిళా ఎస్సై లు, మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 17 నుండి ఏప్రిల్ 1 వరకూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు



**ఉ.9.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.45గం.ల వరకూ పరీక్షలు 3వేల 450 పరీక్షా కేంద్రాలు-హాజరుకానున్న 6లక్షల 19వేల 275 మంది విద్యార్థులు పరీక్ష రోజు పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు పరీకా కేంద్రాల పరిధిలో జిరాక్సు,నెట్ సెంటర్లను మూసి ఉంచాలి ఫేక్ న్యూస్,వదంతులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి రాష్ట్ర స్థాయిలో 08662974540 నంబరు కంట్రోల్ రూమ్ ఏర్పాటుచీఫ్ సూపరింటిండెంట్ తప్ప ఎవరి మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించొద్దు జిల్లా కలక్టర్లు,ఎస్పిల స్థాయిలో జిల్లా స్థాయి కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించాలి - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**

**న్యూస్ 9 అమరావతి:-**రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 17వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకూ నిర్వహించే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేని రీతిలో సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలక్టర్లు,ఎస్పిలు,విద్యా తదితర శాఖల అధికారులను ఆదేశించాం ఁ.పదవ తరగతి పరీక్షలపై బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలక్టర్లు, ఎస్పిలతో వీడియో సమావేశం ద్వారా సన్నాహక ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవా లని ఆదేశించారు.చీఫ్ సూపరింటిండెంట్ మినహా ఎవరి మొబైల్ ఫోన్ ను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు.ఎవరైనా మొబైల్ ఫోన్లు తీసుకువస్తే వాటిని పరీక్షా కేంద్రాల ప్రధాన గేటువద్దే వాటిని సేకరించి భద్రపర్చి పరీక్ష అనంతరం వాటిని తిరిగి అప్పగించాలన్నారు.పరీక్షలు జరిగే రోజుల్లో పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించాలని చెప్పారు.అదే విధంగా పరీక్షా కేంద్రాల పరిధిలోని జిరాక్సు,నెట్ సెంటర్లన్నీ మూసి ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలని కలక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో వివిధ సోషల్ మీడియా సహా ఇతర ప్రసార మాధ్యమాల్లో పేపరు లీకు వంటి వదంతులు లేదా ఫేక్ న్యూస్ వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు.ఎక్కడైనా అలాంటివి వ్యాప్తి జరిగితే వెంటనే విచారణ చేసి తగిన స్పష్టత ఇవ్వాలని నకిలీ వార్తలు ప్రసారం చేసినట్టు తెలితే అలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇటీవల బిఇడి పరీక్షల నిర్వహణ సమయంలో పేపర్ లీక్ వంటి వదంతులు వచ్చాయని కావున అలాంటి వాటిపై పూర్తి అప్రమత్తంగా ఉండి పరీక్షల సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలక్టర్లు,ఎస్పిలను ఆదేశించారు.రానున్న10వ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించేలా వెంటనే జిల్లా కలక్టర్,ఎస్పిల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులతో కోఆర్డినేషన్ కమిటీ సమావేశాలు నిర్వహించుకోవాలని చెప్పారు.సెన్సిటివ్ పరీక్షా కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయ రామరాజు 10వ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ మొత్తం 3వేల 450 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో 163 సెన్సిటివ్ పరీక్షా కేంద్రాలుగా గుర్తించి అక్కడ ప్రత్యేకమైన సిసిటివి కెమెరా సర్వైలెన్స్ ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.10వ తరగతి పరీక్షలకు మొత్తం 6లక్షల 19వేల 275 మంది విద్యార్థులు హాజరు కానుండగా వారిలో 3లక్షల 15వేల 697 మంది బాలురు,3లక్షల 3వేల 578 మంది బాలికలు హాజరు కానున్నారని తెలిపారు. కర్నూల ,అనంతపురం,ప్రకాశం జిల్లాల్లో ఎక్కువ మంది విద్యార్థులు హాజరు కానున్నట్టు చెప్పారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 156 ఫ్లైయింగ్ స్క్వాడ్స్,682 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని అన్నారు.అలాగే ప్రతి జిల్లాకు ప్రత్యేక నోడలు అధికారులను నియమించామని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో 08662974540 నంబరుతో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని జిల్లాల్లో కూడా ప్రత్యేక కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని కలక్టర్లకు సూచించారు.పరీక్షల నిర్వహణకు సంబంధించిన కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ ను ఇప్పటికే జిల్లాలకు పంపడం జరిగిందని అన్నారు.వేసవి దృష్ట్యా అన్ని పరీక్షా కేంద్రాల్లో తగిన తాగునీటి సౌకర్యం కల్పించాలని,ప్రతి కేంద్రంలో ప్రథమ చికిత్స వంటి సేవలకు ఒక ఎఎన్ఎంను అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరాకు ఉండేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు అదే విధంగా మార్చి 17 నుండి 28 వరకూ 10వ తరగతి(ఏపెన్ స్కూల్)పబ్లిక్ పరీక్షలు ప్రతి రోజు ఉ.9.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.30గం.ల వరకూ జరగనున్నాయని ఈపరీక్షలకు 30వేల 334 మంది విద్యార్థులు హాజరు కానున్నారని డైరెక్టర్ విజయ రామరాజు చెప్పారు. ఈపరీక్షలను కూడా 471 రెగ్యులర్ పరీక్షా కేంద్రాల్లోనే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు వివరించారు.రానున్న పరీక్షలను సక్రమంగా సజావుగా నిర్వహించేందుకు వీలుగా అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నట్టు విజయ రామరాజు వివరించారు.ఈసమావేశంలో సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా,సిసిఎల్ఏ జి.జయలక్ష్మి, పలువురు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.అలాగే జిల్లా కలక్టర్లు,ఎస్పిలు ,జెసిలు,డిఇఓలు, సంబంధిత శాఖల అధికారులు ఈసమావేశంలో వర్చువల్ గా పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాలపై చర్చించిన నల్లగొండ జిల్లా అడిషనల్ కలెక్టర్

**ఎండింగ్ లో ఉన్న మున్సిపాలిటీ బకాయిలను పట్టణ ప్రజలు సకాలంలో చెల్లించి ప్రభుత్వ ఉన్నతాధికారులకు సహకరించాలి- మున్సిపల్ కమిషనర్.**




**మిర్యాలగూడ 13 మార్చి,( న్యూస్ 9 )** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో అడిషనల్ కలెక్టర్ (ఎల్‌బిలు) నల్గొండ మరియు మిర్యాలగూడ మున్సిపాలిటీకి ప్రత్యేక ఉన్నతాధికారి,సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ సిబ్బందితో గురువారం పట్టణంలోని చివరి ప్రాంతాలకు తాగునీటి సరఫరా,ఎల్ఆర్ఎస్,ఆస్తి పన్ను వసూళ్లు, పారిశుద్ధ్యం పై డి.ఇ,అన్ని వార్డుల అధికారులు మరియు మున్సిపల్ సిబ్బందితో పాటుగా మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పలు అంశాలపై చర్చించిన అనంతరం అనేక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తి పన్ను అనేది ప్రజల చట్టబద్ధమైన బాధ్యతని గుర్తుచేస్తూ ఆస్తిపన్ను చెల్లించని వారి షాపులకు సీలింగ్, జరిమానాలతో పాటుగా నీటి సరఫరాలో కోత,విద్యుత్తు కోత,మొదలైన వాటితో సహా చట్ట ప్రకారంగా అవసరమైన తగు చర్యలు తీసుకోబడతాయని తెలియజేస్తూ అనేక మంది డిఫాల్టర్లు డేంజర్ జోన్‌లో ఉన్నారని కావున సంబంధిత బాధితులు పెండింగ్ లో ఉన్న బకాయిలను తక్షణమే చెల్లించాలని లేకుంటే పర్యవసానానికి బాధ్యత వహించాల్సి ఉంటుందని చట్ట ప్రకారం ఎలాంటి మినహాయింపులు సిఫార్సులు స్వీకరించబడవని తెలియజేస్తూ ప్రభుత్వ ఉన్నతాధికారులు తీసుకునే ఈ చర్యకు మిర్యాలగూడ పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన చర్యలు కనుక మిర్యాలగూడ పట్టణ కమిషనర్ ఈ విషయంలో తక్షణమే చర్యలు తీసుకుంటారని మిర్యాలగూడ పట్టణ ప్రజలకు తెలియజేయడం జరిగింది కావున మిర్యాలగూడ పట్టణ ప్రజలు ప్రభుత్వ ఉన్నతాధికారులకు సహకరించి సకాలంలో పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని మరొకసారి విజ్ఞప్తి చేయడం జరిగింది .

# మిర్యాలగూడలో తొలి తెలుగు మహిళా కవయిత్రి కుమ్మర మొల్ల తల్లి జయంతి వేడుకలు

**ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంఘాల నాయకులకు శాలువాలతో సన్మానంద**



**మిర్యాలగూడ 13 మార్చి,(న్యూస్9)**నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గురువారం ఎన్ఎస్పి క్యాంప్ వద్ద తొలి తెలుగు మహిళా కవయిత్రి కుమ్మర మొల్ల తల్లి జయంతి కార్యక్రమంను వివిధ బిసి బహుజన జేఏసీ కుల సంఘాల నాయకులతో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మిర్యాలగూడ నియోజవర్గ కుమ్మరి సంఘం అధ్యక్షుడు మల్లికంటి వెంకటయ్య ఆధ్వర్యంలో వివిధ బిసి కుల సంఘాల నాయకులు దాసరాజు జయరాజు,చేగొండి మురళీ యాదవ్,మలి కంటి సైదయ్య,ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి బహుజన



ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వజ్రగిరి అంజయ్య బీసీ సంక్షేమ సంఘం మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లలకు సన్మానం చేసిన తదనంతరం వారు మీడియా ముఖంగా మాట్లాడు తూ కుమ్మరి కుల ప్రజల బంధు మిత్రులందరికీ మొల్ల మాంబ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది. వివిధ బీసీ బహుజన సంఘాల ఆధ్వర్యంలో మిర్యాలగూడ నియోజకవర్గ కుమ్మరి సంఘం అధ్యక్షులు మలికంటి వెంకటయ్యకి శాలువాతో సన్మానించడం జరిగింది

# జాన్‌పహాడ్ దర్గాలో ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

**పాలకవీడు, :** జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను గురువారం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జానపహాడ్ దర్గా నందు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులడు రాపోలు నవీన్‌కుమార్, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ షోయబ్ ఆధ్వర్యంలో దర్గా నందు పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను గురువారం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జానపహాడ్ దర్గా నందు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు దర్గా నందు పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ.. బతుకమ్మతో తెలంగాణ సంప్రదాయాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి కవిత అన్నారు. కవితక్క జానపహాడ్ సైదన్న ఆశీస్సులతో మరెన్నో పుట్టినరోజు వేడుకలు చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హరిత సేన ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ ఇంజమూరి రాజేశ్, పాలకవీడు మహిళా అధ్యక్షురాలు మమత,



అంజి యాదవ్, గుర్రాల శ్రీకాంత్, ముస్తాక్, శ్రీను నాయక్, రాజశేఖర్, నాగుల్ మీరా, మేష్ నాయక్, షేక్ బాబు, శూన్యంపహాడ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు అశోక్ నాయక్, జాన్‌పహాడ్ దర్గా గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్, రమేశ్ నాయక్, రవి నాయక్ సాయి చరణ్, సైదులు, కిషోర్, వెంకటేశ్వర్లు, వి.కిరణ్, టోనీ, జోసెఫ్ పాల్గొన్నారు.

## నమ్మి వచ్చిన బ్రిటన్ మహిళపై స్నేహితుడి అత్యాచారం

**ఢిల్లీ :** సోషల్ మీడియా లో పరిచయమైన స్నేహితుడి మాయమాటలు నమ్మి బ్రిటన్ కు చెందిన ఓ యువతి అతడిని కలిసేందుకు భారత్ కు వచ్చింది. కానీ స్నేహితుడి చేతిలోనే ఆమె మోసపోయింది. ఆమెను ఓ హోటల్‌కు తీసుకెళ్లిన స్నేహితుడు అక్కడ అత్యాచారానికి పాల్పడ్డాడు. దేశ రాజధాని ఢిల్లీ లోని మహిపాల్‌పూర్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుందని పోలీసులుతెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. ఢిల్లీలోని ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న కైలాశ్‌కు బ్రిటన్‌కు చెందిన మహిళతో ఇన్‌స్టాలో పరిచయం ఏర్పడింది. అతడిని చూసేందుకు ఇటీవల ఆమె భారత్‌కు వచ్చింది. మహిపాల్‌పూర్‌లోని ఒక హోటల్ గదిని బుక్ చేసుకుంది. ఆమెను కలిసేందుకు వచ్చిన కైలాశ్.. మహిళతో అభ్యంతరకరంగా వ్యవహరించాడు. మరో స్నేహితుడితో కలిసి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు.వారి నుంచి తప్పించుకున్న బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. తొలుత కైలాశ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని, అక్కడి నుంచి తప్పించుకొని రిసెప్షన్ వద్దకు చేరుకునేందుకు లిఫ్ట్ ఎక్కిన తనను అతడి స్నేహితుడు లైంగికంగా వేధించాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. భారత్‌కు వచ్చిన ఆ మహిళ తొలుత మహారాష్ట్ర, గోవాల్లో



పర్యటించింది.కైలాశ్‌ని కూడా అక్కడికి రమ్మని అడిగింది. అయితే తాను రాలేనని చెప్పి ఆమెనే ఢిల్లీకి రావాలని కోరాడు. ఆమెతో ఇంగ్లిష్‌లో మాట్లాడేందుకు ఇబ్బందిపడిన కైలాశ్.. గూగుల్ ట్రాన్స్‌లేట్ వాడినట్లు బాధితురాలు ఫిర్యాదులో వెల్లడించింది. ప్రస్తుతం ఈ ఘటనను భారత్‌లోని బ్రిటన్ హైకమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కర్ణాటకలో కూడా ఇదే తరహా ఘటన చోటుచేసుకుంది. కర్ణాటకలోని కొప్పళ జిల్లాలో కొందరు నిందితులు విదేశీ పర్యాటకులపై దాడి చేసి, ముగ్గురిని కాల్వలోకి తోసి, ఇద్దరు మహిళలపై అత్యాచారానికి పాల్పడ్డారు. నదిలో పడిన వారిలో ఒక వ్యక్తి మృతి చెందాడు. అత్యాచారానికి గురైన వారిలో ఇజ్రాయెల్‌కు చెందిన మహిళ ఉందని పోలీసులు తెలిపారు.

# రేవంత్ రెడ్డీ.. కేసీఆర్‌కు, తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పు : బీఆర్ఎస్

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సాధకుడు అయిన కేసీఆర్ గురించి రేవంత్ రెడ్డి పరుష వ్యాఖ్యలు చేశాడని, ఆయనను మార్చురీకి పంపిస్తానని అహంకారంతో మాట్లాడాడని బీఆర్ఎస్ విమర్శించింది. మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ విప్ కేపీ వివేకానంద, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, మాణిక్ రావు, అనిల్ జాదవ్ అసెంబ్లీ మీడియా పాయింట్లో మాట్లాడారు. గంగుల మాట్లాడుతూ.. తాను 2009 నుంచి అసెంబ్లీలో ఉన్నానని, వైఎస్ఆర్, రోశయ్య, కిరణ్ కుమార్‌రెడ్డి, కేసీఆర్, చంద్రబాబు లాంటి సీఎంలను చూశానని, కానీ రేవంత్ రెడ్డి లాంటి చేతగాని సీఎంను ఎప్పుడూ చూడలేదని అన్నారు.కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి కేవలం మాజీ ముఖ్యమంత్రిగా చూస్తున్నడని, కానీ తాము తెలంగాణ తెచ్చిన గొప్ప వ్యక్తిగా చూస్తున్నామని గంగుల అన్నారు. కేసీఆర్ చావాలని కోరుకుంటావా..? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తనకు తాను తెలంగాణ సీఎంనే అని అనుకుంటే.. పితృ సమానులైన కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తండ్రి లాంటి కేసీఆర్ చావును ఎవరూ కోరుకోరని, తెలంగాణ సమాజానికి కూడా రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు.గత 15 నెలలుగా రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష అభ్యంతరకరంగా ఉందని, ఆయన కేసీఆర్‌ను కేసీఆర్ కుటుంబాన్ని ఎలా తిట్టాలని చూస్తున్నడని, ఇలాంటి భాష మాట్లాడితే ఊరుకునేది లేదని సుధీర్‌రెడ్డి హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పండబెట్టి తొక్కుతానని, లాగులో తొండలు విడుస్తానని గతంలో మాట్లాడారని, ఇప్పుడేమో కేసీఆర్‌ను మార్చురీకి పంపిస్తా అంటున్నాడని, ఇది



ముఖ్యమంత్రి మాట్లాడే భాషేనా..? అని ప్రశ్నించారు. కచ్చితంగా రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి అసభ్యంగా మాట్లాడుతున్నారని కేపీ వివేకానంద అన్నారు. రేవంత్ రెడ్డి మానసిక స్థితి బాగోలేదని, ఆయనను కాంగ్రెస్ అధిష్టానం పట్టించుకోవడం లేదని, ఆయన ఆరుగురు మంత్రులను నియమించుకోలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి ఏంచేయాలో అర్థం కాక కేసీఆర్ కుటుంబాన్ని తిడుతున్నారని అన్నారు. గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించారని అన్నారు. రేవంత్ రెడ్డి దేవుళ్లపై ఒట్లు పెట్టారని, బూతులు తిడుతున్నారని విమర్శించారు.కాళేశ్వరం అనే పవిత్రమైన పేరును సీఎం రేవంత్ రెడ్డి కూలేశ్వరం అంటున్నారని, ఆయన అధికార మదంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి హామీలు ఎగ్గొట్టడంలో, అవినీతి చేయడంలో డైనమిజం ప్రదర్శిస్తున్నారని, అన్నారు. రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్న సభలో తాము ఎమ్మెల్యేలుగా ఉన్నందుకు సిగ్గుపడుతున్నామని, తక్షణమే రేవంత్ రెడ్డి కేసీఆర్‌కు, తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## కరాటే గోల్డ్ మెడలిస్ట్ రోహన్ ను అభినందించిన సీఎం చంద్రబాబు నాయుడ.



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** దక్షిణాఫ్రికా రాజధాని దర్బన్ వేదికగా జనవరి 11న జరిగిన కామన్ వెల్త్ అంతర్జాతీయ కరాటే ఛాంపియర్ షిప్ లో వినుకొండ యువ క్రీడాకారుడు రామినేని రోహన్ ప్రతిభను కన బరిచి గోల్డ్ మెడల్ సాధించారు. సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు, గురువారం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు వద్దకు తీసుకువెళ్లగా జాతీయ స్థాయిలో వినుకొండకు వన్నెతెచ్చిన యువతేజం రోహన్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధి,ంచాలని ప్రతిమ అందించి అభినందించారు.

## అబద్ధాలకు, అసత్యాలకు బ్రాండ్ అంబాసిడర్ సీఎం రేవంత్ : హరీశ్‌రావు

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విరుచుకుపడ్డారు. అబద్ధాలకు, అసత్యాలకు బ్రాండ్ అంబాసిడర్ సీఎం రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అసెంబ్లీలో అవే అబద్దాలు, బయట అవే అబద్దాలు చెబుతున్నాడని మండిపడ్డారు.13 రోజులు గడుస్తున్నా వైద్యారోగ్య శాఖలోని టీవీవీపీ విభాగంలో ఉన్న 13వేల మందికి జీతాలు చెల్లించనిది వాస్తవం కాదా? డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నది మీ కళ్లకు కనిపించడం లేదా? ఆరోగ్య శాఖలోనే కాదు, పోలీసు శాఖలోనూ ఇదే దుస్థితి. పెంచిన



జీతాలు, అలవెన్సుల మాట దేవుడెరుగు, ఉన్న జీతాలు ఇప్పటికీ రాక హోంగార్డులు ఆవేదన చెందుతున్నది నిజం కాదా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది వేతనాలు రాక ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తున్నామనే వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాల ఆవేదన అర్థం కావడం లేదా? దుష్ప్రచారంతోనే ఏడాదిన్నర గడిపారు. ఇంకెంత కాలం వెళ్లదీస్తారు.? టీవీవీపీ డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది సహా, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, హోంగార్డులకు వెంటనే వేతనాలు విడుదల చేయాలని బీఆర్ఎస్‌పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఎంజీయూ క్రీడా మైదానాలను వినియోగించుకోవాలని వినతి



**నల్గొండ :** అత్యంత అధునాతన టెక్నాలజీతో అభివృద్ధి చేసిన నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో గల క్రీడా మైదానాలను రాష్ట్ర స్థాయిలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా పోటీలకు వినియోగించుకోవాలని కోరుతూ వర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కె.హరీశ్‌కుమార్ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.సోనీ బాలాదేవిని కోరారు.గురువారం బాలాదేవిని కలిసిన హరీశ్‌కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎంజీయూలో క్రీడా మైదానాలు, ఇండోర్ స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్, క్రీడల నిర్వహణకు అందుబాటులో ఉన్న మౌలిక వసతులను వివరించారు. అలాగే యూనివర్సిటీ ఆధ్వర్యంలో 4 పర్యాయాలు టీఎస్ పీఈసెట్ విజయవంతంగా నిర్ణయించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.త్వరలో ఎంజీయూను సందర్శిస్తాసోనీ బాలాదేవి స్పం దిస్తూ త్వరలోనే యూనివర్సిటీని సంద ర్శిస్తానని హామీ ఇచ్చారు. యూని వర్సిటీలు ఇ లాంటి క్రీడామైదానాలు అభివృద్ధి చేయడం అభిన ందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ప్రత్యేక అధికారి, ఖేలో ఇండియా స్కీమ్ ప్రొఫెసర్ సోమలింగం, యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వై శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఆర్.మురళీ పాల్గొన్నారు.

## రాద్ధాంతం చేస్తూ సభను నిలిపేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశాంత్‌రెడ్డి ఫైర్

**హైదరాబాద్ :** హామీలు అమలు చేయడం లేదని ప్రస్తావిస్తే.. రాద్ధాంతం చేస్తూ సభను నిలిపివేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు కావడం లేదని.. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా మహిళలకు రూ.2500, నిరుద్యోగులకు రూ.4000 ఇస్తామని ఇవ్వడం లేదని.. హామీలు అమలు చేయడం లేదంటూ జగదీశ్‌రెడ్డి సభలో ప్రస్తావించారన్నారు. ఈ సభ మనందరిది.. ఈ సభలో ఉన్న సభ్యులందరికీ సమాన హక్కులుండాలి.. ఇది అందరి సభ.. కాంగ్రెస్ సభ కాదంటూ మాట్లాడాలన్నారు. దీనిపై స్పీకర్‌ను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ నిందలు వేస్తూ.. రాద్ధాం చేస్తూ నాలుగు గంటల పాటు సభను నిలిపివేశారన్నారు. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు



వివరించామన్నారు.ఆయన సూచనల మేరకు తాము నడుచుకుంటామన్నారు. తాము మాట్లాడిన దాంట్లో తప్పు లేకపోయినా స్పీకర్ ఎదుట హుందాగా విచారం వ్యక్తం చేసి సభను నడిపేలా చూడాలని సూచించారన్నారు. తప్పు చేయకున్నా స్పీకర్‌కి క్షమాపణలు చెప్పి సభను నడిచేలా చూడాలని కేసీఆర్ చెప్పారన్నారు. సీఎం ఢిల్లీలో ఉన్నారని.. సభ నడిపిస్తారా? లేదా? స్పీకర్‌ను కోరామన్నారు. సభలో జరిగిన దానిపై రికార్డులు పరిశీలించాలని.. ఒక వేళ తప్పు ఉంటే జగదీశ్వర్‌రెడ్డి విచారం చేస్తారని చెప్పామన్నారు. అయినా, దీనిపై ఇంతర వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన పోరాడేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, సభ నిర్వహించాలని కోరుతున్నామన్నారు. ఏమీ లేకున్నా ఏదో జరిగినట్లు నాలుగు గంటల సభ వాయిదా వేశారని, జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలపై రికార్డులను అఖిలపక్షాన్ని పిలిచి పరిశీలించాలన్నారు. ప్రతిపక్షం గొంతు నొక్కవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలంటూ కేటీసీ లారీల అడ్డగింత

**ఇల్లెందు, :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కోయగూడెం ఉపరితల గని నుంచి వివిధ ప్రాంతాలకు బొగ్గు రవాణా చేస్తున్న లారీలు, టిప్పర్ల ద్వారా వస్తున్న దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్నట్లు పేర్కొంటూ సింగరేణి అధికారులను, వారి వాహనాలను రేగులతండా గ్రామస్తులు గురువారం అడ్డుకున్నారు. రెండేళ్ల క్రితం మండల కేంద్రం దాస్తండా గ్రామ పంచాయతీ పరిధిలో రేగులతండా నుండి దాస్తాండా వరకు రోడ్డు విస్తీర్ణంలో భాగంగా పనులు మొదలుపెట్టిన గుత్తేదారు పనులు మధ్యలో ఒదిలిపెట్టాడు. దాంతో రోడ్డుకు ఇరుపక్కలా ఉన్న రేగులతండా, దాస్ తండా గ్రామస్తులు దుమ్ము ధూళితో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.ఈ విషయంపై గ్రామస్తులు అనేకసార్లు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని విజ్ఞాపనలు, నిరసనలు చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కోయగూడెం ఉపరితల గని నుంచి వివిధ ప్రాంతాలకు బొగ్గు రవాణా చేస్తున్న లారీలు, టిప్పర్ల ద్వారా వస్తున్న దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్నట్లు పేర్కొంటూ సింగరేణి అధికారులను, వారి



వాహనాలను రేగులతండా గ్రామస్తులు గురువారం అడ్డుకున్నారు. సింగరేణి అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు అందజేశారు.మండల కేంద్రం దాస్తండా గ్రామ అయినా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాకపో వడంతో గురువారం రేగుల తండాలో ఇస్లావత్ నామానాయక్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారుల వాహనాలను అడ్డుకున్నారు.ఈ విషయమై సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం ఈసం కృష్ణయ్య, స్థానిక సీఐ తాటిపాముల సురేశ్‌తో ఫోన్ ద్వారా వారితో మాట్లాడి ఈ నెలాఖరు నాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు నిర సనను విరమించారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ఇలా ఇబ్బంది పెట్టడం సరికాదని, ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవతో సమస్యను పరిష్కరించాలని కోరారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం:పిడుగురాళ్ల డిపో మేనేజర్ కోటేశ్వరావు నాయక్

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** ఈనెల 17వ తేదీ నుండి 31వ తేదీ వరకు పదో తరగతి పరీక్షల సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత సౌకర్యం కల్పిస్తున్నట్లు పిడుగురాళ్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కోటేశ్వరావు నాయక్ గురువారం తెలిపారు. విద్యార్థులు ఎటువంటి బస్సు పాస్ లేకుండానే కేవలం మీ టెన్త్ క్లాస్ హాల్ టికెట్ చూపించి ఈ ఉచిత బస్సు ప్రయాణం చేయవచ్చు అన్నారు. పరీక్షల సందర్భంగా పిడుగురాళ్ల ఆర్టీసీ డిపో నుండి వివిధ ప్రాంతాలకు అదనపు బస్సులు కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు.




విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాల్లోనూ పేదలకు దక్కని పథకాలు

**కొల్లాపూర్:** ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయలేక గ్రామాలలో ఐక్యంగా ఉండే ప్రజల మధ్యన వైశమ్యాలను పెంచుతోంది. ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రుణమాఫీ నూతన పింఛన్‌లు, నూతన రేషన్ కార్డులు గ్రామాలలో అర్హులైన లబ్ధిదారుల కంటే అనర్హులైన రాజకీయ పార్టీ నాయకులకు 100% వర్తిస్తున్నాయి. సంక్షేమ పథకాలలో డొల్లతనాన్ని ఇవి బయటపెడుతున్నాయి. బుధవారం కొల్లాపూర్ నియోజక వర్గంలోని కోడేరు, పెద్దకొత్తపల్లి మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన పసుపుల, చంద్రబండ తండాలలో నమస్తే తెలంగాణ బృందం పర్యటించింది. ఆ రెండు గ్రామాలలో కూడా సంక్షేమ పథకాల అమలులో చాలా లోపాలు ఉన్నట్లు స్పష్టంగా నమస్తే టీమ్ పరిశీలనలో తేలింది. అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లుకోడేరు మండలంలోని పసుపుల గ్రామాన్ని సంక్షేమ పథకాల అమలు కోసం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. 2147 మంది జనాభా కలిగిన ఆ గ్రామంలో 455 ఇండ్లు ఉన్నాయి. జనవరి 26న రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌ల సమక్షంలో గ్రామ సభ జరిగింది. లబ్ధిదారుల లిస్టును గ్రామసభలో ప్రకటించారు. అయితే మంత్రి జూపల్లి కృష్ణారావు గ్రామంలోని నాయకుల సూచన మేరకు గ్రామంలో పర్యటించి 20 మంది లబ్ధిదారులను స్వయంగా గుర్తించారు. అయితే మంత్రి గుర్తించిన జాబితాలో కూడా నిజమైన లబ్ధిదారులకు చోటు దక్కలేదు. ఎస్సీలకు మూడు, ఎస్టీలకు ఒక ఇందిరమ్మ ఇల్లు మాత్రమే మంజూరైనట్లు తెలిసింది. అర్హులకు దక్కని ఆత్మీయ భరోసారైతు భరోసా సైతం 1317 మంది రైతులకు పూర్తిస్థాయిలో పడలేదు. నూతన పింఛన్‌లు, నూతన రేషకార్డుల కోసం అర్హులు దరఖాస్తులు పెట్టుకున్నా ఇంతవరకు రేషన్ కార్డులు, పింఛన్‌లు మంజూరు కాలేదు. ఆత్మీయ భరోసాలో కూడా కూలి పని చేసిన వారికి పథకం వర్తించలేదు. ఉపాధి హామీ పని చేయని, వ్యవసాయ భూమి ఉండి ఇతర ప్రాంతాల్లో ప్రైవేటు జాబ్ చేసే కొండల్‌రావు



లాంటి వ్యక్తులకు ఆత్మీయ భరోసా డబ్బులు పడ్డాయి. కానీ దళిత కాలనీలోని ఒంటరి మహిళ శాంతమ్మకు గుంట భూమి లేదు. ఉండేందుకు ఇల్లు కూడా లేదు. రెక్కల కష్టంపై ఆధారపడి జీవిస్తున్నా, ఉపాధి హామీ జాబు కార్డు ఉండి ఉపాధి హామీ పనులు చేసినా ఆత్మీయ భరోసా కానీ, ఇందిరమ్మ ఇల్లుకానీ దక్కలేదు. స్థితిమంతులకే సంక్షేమ పథకాలుగ్రామంలో 615 ఉపాధి జాబ్ కార్డులు ఉన్నాయి. సగటున 243 మంది ప్రతి ఏడాది ఉపాధి హామీ పనులపై ఆధారపడి బ్రతికే వారు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. తమకు చెందాల్సిన సంక్షేమ పథకాలను రాజకీయ నాయకులు ఆర్థికంగా బలంగా ఉన్నవాళ్ళకు, అగ్రకులాల వారికి ఇస్తున్నారని దళిత మహిళ శాంతమ్మ వాపోయింది. మానసిక స్థితి సరిగా లేని కూతురుతోపాటు కుమారుడి పోషణ కూడా తనపై ఉందని, సుస్తీ చేసినా కూలికి వెళ్తే తప్ప పూట గడవదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. 20 ఏళ్ల కింద బేస్‌మెంట్.. ఇప్పటికీ పూర్తికాని ఇల్లుదళిత మహిళ మిద్దె మశమ్మ నమస్తే తెలంగాణతో మాట్లాడుతూ.. ఊర్లో పని లేక భర్తతో కలిసి నాందేడులో మట్టి పని చేసుకుని బ్రతుకుతున్నామని, ఇప్పుడు ఊర్లో ఇల్లు ఇస్తున్నారని చెప్తే జనవరి 17వ తేదీన గ్రామానికి వచ్చామని చెప్పారు. మంత్రి తమ గల్లీలో నుంచే వెళ్ళాడు కానీ తమను ఏ పథకానికి నకిలీ లేక ఇల్లు నిర్మించుకోలేక అవస్థలు పడుతు న్నామని ఆమె కన్నీటి పర్యతమయ్యారు. ఇల్లు కట్టివ్వండి.. గ్రామంలో వృద్ధ దంపతులైన మల్లె చంద్రమ్మ, నరసయ్యలకు మంత్రి జూపల్లి ఇల్లు మంజూరు చేయించారు. కానీ ఆ దంపతుల వద్ద కనీసం ఇంటి బేస్ నిర్మాణం చేసుకునేందుకు కూడా డబ్బులు లేవు. పింఛన్‌పై ఆధారపడి జీవిస్తున్నామని తాము ఇల్లు కట్టుకోలేమని ఆ వృద్ధ దంపతులు వాపోయారు. ప్రభుత్వం దయతలచి ఇల్లు నిర్మాణం చేయించి ఇవ్వాలని మొరపెట్టుకున్నారు. తొమ్మిది మందికే ఆత్మీయ భరోసాచంద్రబండ తండా కూడా పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైంది. అయినా ఇతర గ్రామాలకు భిన్నంగా ఏమి లేదు. జనవరి 26న గ్రామసభ ద్వారా గ్రామంలో 100% సంక్షేమ పథకాలు అమలవుతాయని అధికార పార్టీ నాయకులు, అధికారులు చెప్పినా ఆచరణలో మాత్రం సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు కాలేదు. 100% అమలు అయినట్లు ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా కూడా 1252 ఎకరాలకు పూర్తిగా రాలేదు. 162 మంది రైతులకు కూడా పూర్తిస్థాయిలో పడలేదు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను 21 మందికి, ఆత్మీయ భరోసాకు తొమ్మిది మందిని గుర్తించారు. దరఖాస్తులిచ్చినా దక్కని రేషన్ కార్డులుఉపాధిహామీ జాబ్ కార్డులు మాత్రం 150 మందికి ఉన్నాయి. పింఛన్ల కోసం, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు ఇచ్చిన వారికి ఇంతవరకు పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు కాలేదని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామంలో అధికార పార్టీలో గ్రూప్ తగాదాలు ఉండడంతో నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకుండా అధికార పార్టీ గ్రూపులు పంచుకుంటున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

# శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్

**హైదరాబాద్ :** తెలంగాణ శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెన్షన్ చేస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సెషన్ పూర్తయ్యే వరకు సభ నుంచి జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ పేర్కొన్నారు. దీంతో బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీశ్ రెడ్డి సభకు హాజరు కాలేరు. జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయాలని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో ప్రతిపాదన చేశారు. సభ నుంచి వెంటనే వెళ్లాలని జగదీశ్ రెడ్డిని స్పీకర్ ఆదేశించారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై బీఆర్ఎస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని



బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు.

## నకిలీ కిడ్నాప్ డ్రామా ఆడిన వ్యక్తి.. అరెస్ట్ చేసిన పోలీసులు

**లక్నో:** తండ్రి నుంచి డబ్బులు వసూలు చేసేందుకు ఒక వ్యక్తి ప్రయత్నించాడు. తనను కిడ్నాప్ చేశారంటూ తండ్రికి మెసేజ్ పంపాడు. ఆందోళన చెందిన తండ్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో ఆ వ్యక్తి ఆచూకీని పోలీసులు గుర్తించారు. నకిలీ కిడ్నాప్ డ్రామా ఆడినట్లు తెలుసుకుని అతడ్ని అరెస్ట్ చేశారు. (%మీుఅ ూతీతీవర్‌వ ఱ ళీశీతీ ళీుఎవ ఖఱఎఅఖుజూజూఅఅస్త్ర%) ఉత్తరప్రదేశ్‌లోని భదోహి జిల్లాకు చెందిన 28 ఏళ్ల ప్రదీప్ చౌహాన్ తన తండ్రి నుంచి డబ్బులు వసూలు చేసేందుకు ప్లాన్ వేశాడు. మార్చి 7న తండ్రి రామ శంకర్ చౌహాన్‌కు అతడు మెసేజ్ పంపాడు. తాను కిడ్నాప్‌నకు గురయ్యానని, కిడ్నాపర్లు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు అందులో పేర్కొన్నాడు. ఆ తర్వాత మొబైల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. కాగా, తండ్రి రామ శంకర్ చౌహాన్ ఆందోళన చెందాడు. తన కుమారుడు ప్రదీప్ కిడ్నాపైనట్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూణేలోని పింప్రి–చించ్వాడ్ ప్రాంతంలోని హింజెవాడిలో





ప్రదీప్ ఉన్నట్లు సాంకేతిక ఆధారాల ద్వారా తెలుసుకున్నారు. పోలీసులు అక్కడకు వెళ్లి అతడ్ని అదుపులోకి తీసుకుని ఉత్తరప్రదేశ్‌కు తరలించారు. మరోవైపు ప్రదీప్‌ను పోలీసులు ప్రశ్నించారు. తండ్రిని డబ్బులు డిమాండ్ చేసేందుకు నకిలీ కిడ్నాప్ డ్రామా ఆడినట్లు అతడు ఒప్పుకున్నాడు. దీంతో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ప్రదీప్‌ను అరెస్ట్ చేశారు. అయితే తన కుమారుడ్ని విడుదల చేయాలంటూ పోలీసులను తండ్రి ప్రాధేయపడ్డాడు. దీంతో ఆయన నుంచి డబ్బులు కట్టించుకుని బెయిల్‌పై విడుదల చేశారు. 2

# మాదిగలకు న్యాయం చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత : ఎమ్మార్పీఎస్

**సికింద్రాబాద్, :** సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని సీతాఫల్ మండి చౌరస్తా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జెడ్పీటీసీ స్థాయి నుండి ముఖ్యమంత్రి వరకు తన ఎదుగుదలకు కారణం మాదిగలే అని అనేక సభల్లో మాట్లాడిన రేవంత్ రెడ్డి నేడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేయడాన్ని తన నైతిక బాధ్యతగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మాదిగల వల్ల రేవంత్ రెడ్డికి లాభం జరిగిందే తప్ప ఆయన వల్ల మాదిగలకు ఒరిగిందేమీ లేదన్నారు. అయితే ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ లేకుండానే 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురాకముందే



గ్రూపు –1, గ్రూప్ –2, గ్రూప్ –3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మొదలగు పరీక్షల ఫలితాలు విడుదల చేసి మరొకసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసిందన్నారు. మాదిగలకు మాటలు చెప్పి మాలలకు ఉద్యోగాలు దోచిపెడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మాదిగలు దీక్షలు చేస్తుంటే, ఆ దీక్షలను అడ్డుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా పాలన అంటే అక్రమ అరెస్టులు, నియంతృత్వ విధానాలు అమలు చేయడమేనా అని ప్రశ్నించారు..? ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ జరగాల్సిందే అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందరం సీతారాం మాదిగ, వేణుగోపాల్ మాదిగ, శివప్రసాద్ మాదిగ, యాదగిరి మాదిగ, విజయకుమార్ మాదిగ, కొప్పుల సాయికుమార్ మాదిగ, సూరారం సుజాత మాదిగ, సత్యనారాయణ, స్థానిక సీతాఫల్‌మండి డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


# మహిళా క్యాన్సర్ పేషెంట్లకు హెయిర్ డొనేట్ మానవత్వాన్ని చాటిన శరత్

**జనగామ :** కేశాలంకరణ మహిళల అందాన్ని మరింత ద్విగిణీకృతం చేస్తుంది. కొప్పున్నమ్మ జడ ఎలా వేసినా అందమే అనే నానుడి వాటి ప్రాధాన్యతను చాటి చెబుతుంది. అమ్మాయిల ముఖ వర్చస్సును కేశాలంకరణ మరింత పెంచుతాయి. ఇంకా చెప్పాలంటే పొడుగు జడ ఉండాలని ప్రతి స్త్రీ కోరుకుంటుంది. అలాంటిది కొంతమందికి జుట్టే లేకుంటే వారి బాధలు వర్ణనాతీతం. అలాంటి వారి కోసం తన వంతు సాయం అందించేందేకు ఓ యువకుడు మానవత్వంతో ముందుకొచ్చాడు. క్యాన్సర్ బారిన పడిన అభాగ్యులకు హెయిర్ డొనోట్(%ఖుఱఅతీ ఒశీఅ్‌వం%) చేస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు. వివరాల్లోకివ వెళ్తే.. హైదరాబాద్‌లోని 'హెయిర్ డొనేషన్ ఫర్ క్యాన్సర్ పేషెంట్స్' సంస్థకు గురువారం జనగామ జిల్లాకు చెందిన రేవన్ జాయ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాటికాయల శరత్ తన హెయిర్స్‌ను డొనేట్ చేశారు. జిల్లాలోని జఫర్‌గడ్ మండలం హిమ్మత్ నగర్‌కు చెందిన శరత్ గత 12 ఏళ్లుగా రేవన్ జాయ్ స్వచ్ఛంద సేవా సంస్థ పేరిట ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది పేదలకు, పిల్లలకు, మహిళలకు సహాయం అంది స్తున్నారు. క్యాన్సర్ బారినపడి జుట్టును కోల్పో యిన నిరుపేద మహిళలు అనేక మంది ఆత్మ స్థైర్యం కోల్పోయి, నలుగురిలో కలవడానికి ఇబ్బంది పడుతూ తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు మాతృ మూర్తులైన ఆ మహిళల్లో మళ్లీ ఆత్మస్థైర్యం పెంపొంది



ంచడానికి గత మూడేళ్లుగా శ్రద్ధతో 25 ఇంచుల పొడవైన జుట్టును పెంచి హెయిర్ డొనేషన్ సంస్థకు దానం చేసినట్లు పేర్కొన్నారు. సదరు సంస్థ ద్వారా మహిళా క్యాన్సర్ పేషెంట్లకు ఈ హెయిర్స్‌ను విగ్గు రూపంలో అందజేస్తారని తెలిపారు. పేదలకు అన్నదానం ఒకటే కాదు విద్యా దానం, అవయవ దానంతో పాటు కేశ దానం (హెయిర్స్) కూడా చేయాలని శరత్ పిలుపు నిచ్చారు. ఇంకా ఎవరైనా మానవతా వాదులు తమ జుట్టును హెయిర్ డొనేషన్ సంస్థకు దానం చేయాలనుకుంటే ఆ సంస్థ చైర్మన్ ఎనుముల అవయవ దానం గురించి అమ్మ ఆర్గాన్ డొనేషన్ సంస్థ చైర్మన్ ఈశ్వర లింగంను సంప్రదించాలని సూచించారు. డాక్టర్ శరత్ సేవా గుణంపై ప్రశంసలు వెల్లువెత్తాయి.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో కొనసాగుతున్న సహాయక చర్యలు.



**తెలంగాణ:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్‌లో సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సహాయక చర్యల పురోగతిని సమీక్షించి.. తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహాయక బృందాలతో ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తూ.. ఏ రోజుకు ఆ రోజు చేయాల్సిన పనులను అధికారులు సహాయక బృందాలకు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. సహాయక బృందాలు ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్లను 24 గంటలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కట్టర్స్, థర్మల్ కట్టర్స్ బృందాలు టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్‌ను కత్తిరించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్ కటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, తవ్వకాలు జరుగుతున్న డీ–1, డీ–2 ప్రాంతాల్లో సింగరేణి ర్యాట్ మైనర్స్ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహాయక బృందాలతో ప్రతిరోజు సమీక్ష టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యల్లో టన్నెల్ బోరింగ్ మిషన్ భాగాలను తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు చెప్పారు. సహాయక చర్యల్లో రోబో వినియోగం తదితర పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. డీ–1, డీ–2 ప్రదేశాలకు మరోసారి కేరళకు చెందిన కడవర్ డాగ్స్ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా స్వాడ్‌లను పంపినట్లు తెలిపారు. నిరంతరాయంగా డీ–వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ర్యాట్ మైనర్స్, కడవర్ డాగ్స్, హైడ్రా, అన్వి రోబోటిక్స్, బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని.. టన్నెల్ లోపల సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

## కారేపల్లిలో వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం



**కారేపల్లి, మార్చి 13 :** ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలో గల సంత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం స్వామివారి కల్యాణం వైభవంగా జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్యాణ మహోత్సవం మంత్రోచ్ఛరణల మధ్య, మంగళ వాయిద్యాలు మోగుతుండగా స్వామి వారు అమ్మవారి మెడలో మంగళసూత్ర ధారణ చేశారు. అంతకుముందే స్వామి, అమ్మవార్లకు ఆభరణాలు పట్టు వస్త్రాలంకరణ చేశారు. రంగురంగుల పూలతో అలంకరించిన వేదిక పైన ఆసీనులను చేసి శాస్త్రోక్తంగా పుణ్యావాచనం, కంకణ ధారణ రక్షాబంధన్, పాదపక్షాళన, జీలకర్ర బెల్లం వంటి కలాణ తంతును నడిపించారు. భక్తుల గోవింద నామ స్మరణ మధ్య వేద పండితులు బి.వాసుదేవ శర్మ, దేవేంద్ర ధోని శర్మ, బొల్లోజు సతీష్ చార్యులు ఆధ్వర్యంలో కల్యాణాన్ని జరిపించారు. అనంతరం తలంబ్రాల ఘట్టం నిర్వహించారు. కల్యాణ పీటల మీద భక్తులు సురేందర్ మనియార్–వందన, నాగేశ్వరరావు–రేవతి, శ్రీనివాసరావు–అనురాధ దంపతులు కూర్చున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించి పరవశించిపోయారు. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను, అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ నల్లమోతుల శేషయ్య, సహాయకుడు మూడు మోహన్–జ్యోతి, విగ్రహ దాత పెండ్యాల లక్ష్మీనారాయణ–నాగమణి తోపాటు గ్రామ పెద్దలు, ప్రముఖ వ్యాపారులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి : విజయ్‌కుమార్

**ఖమ్మం రూరల్,** ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తర్వాతే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఖమ్మం బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు పెల్లూరి విజయ్‌కుమార్ అన్నారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఉప కులాల ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండలం తాసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం ఐదో రోజుకి చేరాయి. కట్టబెడుతుందని, న్యాయం జరిగే దాకా ఈ దీక్షలను కొనసాగిస్తామని తెలిపారు. దీక్షలకు బీసీ సంఘాలన్నీ మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. అవసరమైతే ప్రత్యక్ష పోరాటాల్లో సైతం పాల్గొననున్నట్లు వెల్లడించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంఎస్పి ఇన్‌చార్జి నాయకుడు, జాతీయ కోర్ కమిటీ నాయకుడు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ



జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ, కనకం జనార్ధన మాదిగ, ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి. ఎంఎస్పి రూరల్ మండల అధ్యక్షులు సిరిపురపు బొందయ్య మాదిగ, ఎంఆర్పిఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు గద్దల లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియం బోయిన కృష్ణ మాదిగ, బీజేవైఎం నాయకుడు వల్లాల రమేశ్, యువజన మోర్చా అధ్యక్షుడు కందుల శ్రీకృష్ణ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి : నాగారం ప్రశాంత్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో చేర్చినట్లుగా నిధులను కేటాయించాలని సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలోని న్యూ సెమినార్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రశాంత్ మాట్లాడుతూ గడిచిన 15 నెలలుగా విద్యా రంగానికి నిధులు లేకపోవడంతో చదువుతున్న 58 మంది విద్యార్థులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులని ఎవరెస్టు శిఖరం ఎక్కిస్తే, రేవంత్ రెడ్డి పాలనలో విద్యార్థులను పాడెలు





ఎక్కిస్తున్నారని దుయ్యబట్టారు. గురుకులాల్లో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు రూ. 50 లక్షల నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగు లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ. ఎనిమిది వేల కోట్లు తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీకిలోని ఇతర యూనివర్సిటీలకు అదన ంగా రూ. వంద కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చే శారు. విద్యా రంగానికి పొరుగు రాష్ట్రాలైన బీ హార్లో 21.4 శాతం నిధులు, ఢిల్లీలో 21.57 శాతం నిధులు కేటాయిస్తే,

## వరుస కథనాలతో కదిలిన యంత్రాంగం



**జడ్చర్ల, :** జడ్చర్ల పురపాలక పట్టణ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు బడానేతలు యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారని, బాదేపల్లి శివారులోని సర్వే నెంబర్ 140లో 940 గజాల పార్కు స్థలాన్ని కబ్జా చేశారని ఆంధ్రప్రభ దినపత్రికలో గత కొన్ని రోజులుగా పురపాలిక కార్యాలయంలో జరుగుతున్న అనేక లోగుట్టు వ్యవహారాలపై వస్తున్న వార్తలకు మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ఎట్టకేలకు స్పందించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పక్షం రోజులుగా ఆంధ్రప్రభ దినపత్రికలో వస్తున్న కథనాలపై స్పందించి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు చేపడుతున్న బిల్డింగ్ యజమానులకు ఇప్పటికే నోటీసులు అందజేశామని, అన్యాక్రాంతానికి గురైన పార్కులను గుర్తించేందుకు చర్యలు మొదలు పెట్టామని కమిషనర్ అన్నారు. మున్సిపల్ పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో పార్కు స్థలాలను కబ్జాకు గురైన విషయాలు ఇప్పుడిప్పుడే తమ దృష్టికి వస్తున్నాయని, ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి, వాటిని పరిరక్షించేందుకు అవసరమైన సూచిక బోర్డులను, కంచె, ప్రహరిగోడలు సైతం ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. పట్టణంలో ఎక్కడ ఎలాంటి అవినీతి చర్యలు జరిగినా ఎవరినీ ఉపేక్షించేది లేదని, 10% పార్కు స్థలాలు కబ్జాకు గురైతే వాటి వివరాలు తమకు అందజేయాలన్నారు. రహదారులపై ఇష్టానుసారంగా వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ సారిక రామ్మోహన్, కౌన్సిలర్లు ప్రశాంత్ రెడ్డి, శశికిరణ్, సతీష్, రఘురాం గౌడ్, టీపీఓ అధికారిణి మేఘన, శానిటేషన్ ఇన్ స్పెక్టర్ నాగేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ పాలనలో రాజ్యాంగ సంస్థలు నిర్వీర్యం
## సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుడు సోమయ్య



**కారేపల్లి, :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని, మాటల గారడీతో పాలన సాగిస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పి.సోమయ్య అన్నారు. చీమలపాడు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎరిపోతు నాగయ్య సంస్మరణ సభ గురువారం మండల కార్యదర్శి కె.నరేంద్ర అధ్యక్షతన జరిగింది. నాగయ్య స్థూపాన్ని పి.సోమయ్య, జెండాను పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కుల, మత ఉన్మాద చర్యలతో ప్రజలను విభజించి పాలన సాగిస్తుందని విమర్శించారు. పేదల బాధలు తీర్చడానికి పోరాడేది ఎర్రజెండా అన్నారు.
వ్యవసాయ కార్మికులు, రైతులు, గిరిజన, గిరిజనేతర పేదల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాల్లో ఎరిపోతు నాగయ్య ముందుండి పోరాడారని గుర్తు చేశారు. పార్టీని శత్రువు దాడుల నుండి కాపాడడంలో నిర్బంధాలను తట్టుకొని రక్షణ కవచంగా నిలబడ్డారని కొనియాడారు. నాగయ్య మార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, నాయకులు వజ్జా రామారావు, యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్, సూరభాక ధనమ్మ, వల్లబోయిన కొండలరావు ,కల్తీ రామచంద్రయ్య, మద్దెల నాగయ్య, ఎర్రిపోతు భద్రయ్య ,కరపటి సీతారాములు, కరపటి రాంబాయి, రాసబంటి పుల్లయ్య, మన్నెం బ్రహ్మయ్య, రేమల్ల వీరస్వామి ,భానోత్ కిషన్, రాచర్ల రణధీర్, బాదావత్ శ్రీను, బచ్చల బుజ్జమ్మ, శేరు లలితమ్మ, పుప్పాల రమ, భారత లక్ష్మి, మాచర్ల రమేష్, రేమల్ల బాబు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలిప్పే కార్యక్రమం మొదలైందనే సస్పెన్షన్.. : జగదీశ్‌రెడ్డి




హైదరాబాద్ : అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలు విప్పే కార్యక్రమం మొదలైందనే తనపై సస్పెన్షన్ విధించారని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ ఎస్ సభ్యులతో నిరసన తెలిపిన ఆయన.. అన ంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సస్పె న్షన్‌కు ఒక్క కారణం చూపించలేదు. శాసన సభ్యులు అందరూ వెళ్లి స్పీకర్ వద్దకు వెళ్లారు. దుర దృష్టవశాత్తు స్పీకర్ వారిని ఏమీ అనలేక.. మ మ్మల్ని అనే పరిస్థితి వచ్చింది. నేను మా ట్లాడడం ప్రారంభి ంచగానే.. అరవడం మొదలుపెట్టారు. స్పీ కర్‌కు పదేపదే విజ్ఞప్తి చేశాను. దయచేసి కం ట్రోల్ చేయండి.. నాకు మాట్లాడే అవకాశం ఇ వ్వాలి.. మీకు అధి కారం ఉందని, వారిని కూర్చో బెట్టాలని రిక్వెస్ట్ చేశాను. అదే సం దర్భంలో ఈ సభ కాంగ్రెస్ పార్టీది కాదని నేను చెప్పాను. ఈ సభ అం దరిదీ.. ఈ సభలో అం దరికీ సమాన హక్కులు ఉన్నయ్.. ఈ సభ పెద్దగా మీకు ఆ బాధ్యత ఉంది.. మమ్మల్ని అనడానికి లేదు. అందరినీ కంట్రోల్ చేయాల్సిన అవసరం, సభ నడపాల్సిన అవ సరం ఉందని గుర్తు చేశాను' అన్నారు.అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ ఎస్ సభ్యులతో నిరసన తెలిపిన ఆయన..కానీ, ఇక్కడ అనని మాటలను పట్టుకొని.. ఆ తర్వాత వరుసబెట్టి నిస్సిగ్గుగా.. ఆయన మాట్లాడుతూ.. 'సస్పె న్షన్‌కు ఒక్క కారణం చూపించలేదు. బీఆర్ఎసభ్యులకు మీడియా మా ట్లాడే అవ కాశం రా కుండా ఒకరి తర్వాత ఒకరిని 26మ ందిని మా ట్లాడించారు. శాస నసభ స్పీకర్ స్థానం గురి ంచి కదా మాట్లా డుతున్నది. దానికి కు లం, మతం ఉంటదా? దళితుల గు రించి మాట్లా డాల్సి వస్తే.. ఈ రాష్ట్రంలో ఏ నియో జకవర్గంలో.. ఎక్కడ.. ఏ మున్సిపా లిటీలో ఇచ్చారో తెలి యదు కానీ.. పట్టించేం దుకు.. బాగుం దదని.. ఈ సస్పెన్ష ప్రజల గొం తులను ఆప లేవు. ఏమీ లేనినాడు.. కేసీ ఆర్ మమ్మల్నితయారు చేసివినిపించిన..

# ఆనందాల కేళి హెూలీ.. రసాయన రంగులతో పొంచి ఉన్న ప్రమాదం



**జహీరాబాద్,:** ఆనందాల కేళి హెూలీ (%ఎశీశ్రీఱ%).. ఈ రంగుల పండుగ వస్తుందంటే చాలు చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగితేలుతుంటారు. బంధుత్వాలను, స్నేహాలను మరింత దగ్గర చేసేందుకు ఇలాంటి కలర్‌ఫుల్ ఫెస్టివల్స్ ఎంతగానో ఉపయోగపడతాయి. ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలో వచ్చే పౌర్ణమి నాడు హెూలీ, కాముని పున్నమి, డోలికోత్సవం జరుపుకుంటారు. హిందూ పురాణాల ప్రకారం, హెూలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం. 'హెూలికా పూర్ణిమ' రోజునే హెూలీ పండుగను జరుపుకుంటారు. ఈ ఏడాది మార్చి 14న హెూలీ పండుగ వచ్చింది. ఈ సందర్భంగా రంగుల పండుగ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం హెూలీ ఎప్పటినుంచి ప్రారంభమైందంటే..హిందూ పురాణాల ప్రకారం, రాధా, క్రిష్ణులతో హెూలీ పండుగ ప్రారంభమైంది. చిన్నతనంలో కన్నయ్య రాధ ముఖానికి రంగు పూసి ఆటపట్టించేవాడు. యశోద కూడా కన్నయ్య సరదాల్ని చూసి నవ్వుతూ మురిసిపోయేదట. అలా అప్పటినుంచి ప్రతి సంవత్సరం హెూలీ జరుపుకునే సంప్రదాయం ప్రారంభమైంది. హెూలీ వేళ కృష్ణుడు గోపికలతో కలిసి బృందావనంలోని పువ్వులతో, రంగులతో ఈ ఉత్సవాన్ని జరుపుకున్నట్లుగా భావిస్తారు. ఇలా రంగులు, పూలు చల్లుకోవడం ద్వారా ప్రేమ, సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని నమ్ముతారు. హెూలికా దహనం..మరో కథనం ప్రకారం, రాక్షస రాజు హిరణ్యకశపుడి కుమారుడు ప్రహ్లాదుడు నిత్యం విష్ణు మూర్తిని స్మరిస్తుంటాడు. అది హిరణ్యకశపుడికి నచ్చదు. దీంతో ప్రహ్లాదుడిని మట్టుబెట్టాలని నిర్ణయించుకుంటాడు. దీంతో అతని రాక్షస సోదరి హెూళికను పిలుస్తాడు. ఆమెకు ఉన్న శక్తితో ప్రహ్లాదుడిని మంటల్లో ఆహుతి చేయాలని ఆమెను కోరతాడు. దీంతో ఆమె ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చోబెట్టుకుని మంటల్లోకి దూకుతుంది. అయితే, విష్ణు మాయతో ప్రహ్లాదుడు ప్రాణాలతో బయపడగా, హెూళిక రాక్షసి మాత్రం ఆ మంటల్లో చనిపోతుంది. హెూలిక దహనమైన రోజునే 'హెూలీ' అని పిలుస్తారనే ప్రచారం ఉంది. అందుకే కొన్ని ప్రాంతాల్లో రాత్రి వేళ 'రంగులతో వేసవి కాలానికి స్వాగతం..శీతా కాలానికి వీడ్కోలు పలికి..హెూలి పండుగ వేళ సహజమైన రంగులను జల్లుకోవడం వల్ల అందరూ సంతోషకరమైన అనుభూతిని పొందుతారు. అంతేకాదు హెూలికా దహనం మరుసటి రోజు నుంచే శీతాకాలానికి వీడ్కోలు పలికి.. వేసవికాలంలోకి అడుగుపెడతాం. ఈ సమయంలో రంగులను ఉపయోగించడం వల్ల మన చర్మంపై బ్యాక్టీరియా ప్రభావం తగ్గుతుంది.బద్ధకస్తులు చురుగ్గా మారతారు..శాస్త్రీయ పరంగా.. హెూలీ పండుగ సమయంలో వాతావరణంలో జరిగే మార్పుల వల్ల మనమంతా త్వరగా అలసిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీంతో మనం చాలా త్వరగా నీ ర న వ డి పో త ు ం టా ం . న హా జ రంగులతో..హెూలీ పండుగ సమయంలో ఇలాంటి సమయంలో హెూలీ రంగులను జల్లుకోవడానికి వీధుల్లోకి రావడం వల్ల నీరసాన్ని అధిగమించొచ్చు. బద్ధకస్తులు కాస్త చురుగ్గా మారతారు. అంతేకాదు కాలనీల్లో, రోడ్లపైకి జనాలందరూ వచ్చి రంగులు చల్లుకుంటూ డిజే మ్యూజిక్, డ్యాన్సులు, పార్టీలు ఇతర కార్యక్రమాలను నిర్వహించడం వల్ల మీలో ఉత్సాహం పెరిగిపోతుంది.సహజ రంగులతో..హెూలీ పండుగ సమయంలో సహజ రంగులకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఎందుకంటే పూర్వకాలంలో హెూలీ పండుగలో రంగులను చల్లుకునేందుకు సహజ రంగులను వాడేవారు. ముందుగా ఎండిన పువ్వులను, ఇతర ఆకులతో కలిపి రంగులను తయారు చేసేవారు. అదే సంప్రదాయాన్ని ఇప్పటికీ ఉత్తర భారతంలో కొనసాగిస్తున్నారు. ఈ సహజ రంగులను మన శరీరంపై జల్లుకోవడం వల్ల చర్మ సమస్యల నుంచి బయటపడొచ్చు.' దహనం నిర్వహిస్తారు.సహజ రంగులతో ఉపయోగాలుపసుపుతో చేసిన రంగులు వ్యాధి నిరోధక శక్తిని పెంపొదిస్తాయి. తులసి ఆకులతో చేసిన రంగులు మానసికోల్లాసానికి తోడ్పడుతాయి. శ్వాసక్రియ శక్తిని పెంచుతాయి. కలబంద, వేపాకులు చర్మ వ్యాధులను తగ్గిస్తాయి. దురదల నివారణకు ఉపయోగపడుతాయి. గోరింటాకు శరీర పగుళ్లను నివారిస్తుంది. గంధం పొడి మనసుకు ప్రశాంతత కలిగించడంతోపాటు సువాసన వెదజల్లుతుంది.

# ఈ నెల 15 నుంచి ప్రభుత్వ స్కూళ్లలో కోర్సు



**నాగర్ కర్నూల్ :** నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు అర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ కోర్సును బోధించాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ 10 మండలాల్లోని 13 ప్రభుత్వ పాఠశాలలను ప్రయోగాత్మకంగా ఎంపిక చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి కోర్సు బోధనను ప్రారంభిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పఠనా సామర్థ్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో, ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐని ప్రవేశపెట్టాలని నిర్ణయించారు.ఈ ప్రయోగాత్మక నిర్ణయం ద్వారా విద్యార్థుల బుద్ధి వికాసాన్ని పెంపొందించడంతో పాటు, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే అవకాశాలు లభిస్తాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి విద్యను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. నాగర్ కర్నూల్ జిల్లాలోని 10 మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ ద్వారా 13 స్కూళ్లలో కోర్సును ప్రారంభించనున్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఇప్పటికే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీచేశారు.ఈ ఏఐ విద్యా ప్రణాళికను ప్రయోగాత్మకంగా మొదట నాగర్ కర్నూల్ జిల్లాలోని 10 మండలాల్లోని 13 ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయనున్నారు. బిజినపల్లి మండలంలోని వట్టెం ప్రాథమిక పాఠశాల, చారగొండ మండలంలోని జూపల్లి ప్రాథమిక పాఠశాల, కోడేరు మండలంలోని కొండ్రావుపల్లి ప్రాథమిక పాఠశాల, కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు ప్రాథమిక పాఠశాల, ఎన్మనబెట్ల ప్రాథమిక పాఠశాల, పెద్దకొత్తపల్లి మండలంలోని గండ్రావుపల్లి ప్రాథమిక పాఠశాల, చంద్రకల్ ప్రాథమిక పాఠశాల, పెంట్లవెల్లి మండలంలోని కొండూరు ప్రాథమిక పాఠశాల, తాడూరు మండలంలోని ఐతోల్ ప్రాథమిక పాఠశాల, తెలకపల్లి మండలంలోని ఆలేరు ప్రాథమిక పాఠశాల, తిమ్మాజిపేట మండలంలోని మారేపల్లి ప్రాథమిక పాఠశాల, చేగుంట ప్రాథమిక పాఠశాల, వంగూరు మండలంలోని వంగూర్ ప్రాథమిక పాఠశాలను అధికారులు ఎంపిక చేశారు.ఈ 13 ప్రాథమిక పాఠశాలల్లో 1183 మంది విద్యార్థులు ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యనందించేకు ఎంపిక చేసి ఒక్కో పాఠశాలలో 5 నుంచి 10 కంప్యూటర్లను సిద్ధం చేశారు. మొత్తం 13 పాఠశాలల్లో 75 కంప్యూటర్లను, హెడ్ ఫోన్స్, ఇంటర్నెట్ సదుపాయంతోపాటు ఇతర అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాలను ఏర్పాట్లు చేశారు. ఆయా స్కూళ్లలో ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎడ్యుటెక్ ఆధారిత శిక్షణ అందించనున్నారు.ఆధారిత లెర్నింగ్ టూల్స్ ద్వారా విద్యార్థుల బలహీనతలను గుర్తించి, వారి సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు టీచర్లు ప్రత్యేక శిక్షణ అందిస్తారు. ఇది విద్యార్థుల వ్యక్తిగత అభ్యాస శైలిని మెరుగుపరచడంలో సహాయపడనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థులకు తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకునే అవకాశం లభిస్తుంది. ఏఐ టెక్నాలజీ సహాయంతో వారి నేర్చుకునే విధానాన్ని విశ్లేషించి, వారికి తగిన మార్గదర్శకత ఇవ్వనున్నారు. దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్ల విద్యార్థులతో పోటీచేసే స్థాయికి చేరుకుంటారని నిపుణులు అంచనా వేస్తున్నారు. భవిష్యత్తులో ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే జిల్లావ్యాప్తంగా మరిన్ని స్కూళ్లలో దీన్ని విస్తరించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.విద్యార్థుల స్థాయిని బట్టి బోధనప్రత్యేక సాఫ్టువేర్‌తో చిన్నారులను ఆకట్టుకునేలా ఏఐ ద్వారా బోధన అందించి, ఎంపిక చేసిన 3, 4, 5 తరగతుల వారిని అయిదుగురికి ఒక బ్యాచ్ గా ఏర్పాటు చేసి, ఒక్కో బ్యాచ్‌కు తెలుగు వాచకం,బట్టి బోధనప్రత్యేక సాఫ్టువేర్‌తో చిన్నారులను ఆకట్టుకునేలా ఏఐ గణిత అభ్యాసాలపై 20 నిమిషాల వ్యవధిలో ఏఐ పాఠాలను బోధించనున్నామని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్ చెప్పారు. విద్యార్థి అర్థం చేసుకుంటున్నాడా లేదా అని ఏఐ గుర్తించి అర్థం కాకపోతే సరళమైన మార్గంలో.. అనే కంపెనీ సహకారంతో ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా ఏఐ బోధన అందిస్తామన్నారు. ఇందుకోసం ఆ పాఠశాలల్లో లేదా పక్కన ఉన్న ఉన్నత పాఠశాలల్లోని కంప్యూటర్లను ఉపయోగించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను అందిస్తున్నామని చెప్పారు

# హైబీపీని తగ్గించే ఆహారాలు ఇవి..
## తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి.



హై బ్లడ్ ప్రెషర్.. దీన్నే హైబీపీ లేదా హైపర్ టెన్షన్ అని కూడా అంటారు. రక్త నాళాల గోడలపై రక్తం అధిక పీడనాన్ని కలిగిస్తుంది. దీంతో హైబీపీ వస్తుంది. హైబీపీ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. అస్తవ్యస్తమైన జీవనవిధానం, ఆహారపు అలవాట్ల వల్ల చాలా మందికి బీపీ పెరుగుతోంది. అలాగే మద్యం సేవించడం, ఒత్తిడికి గురవడం కూడా హైబీపీకి కారణమవుతున్నాయి. హైబీపీని సాధారణంగా సైలెంట్ కిల్లర్‌గా వ్యవహరిస్తుంటారు. ఎందుకంటే ఈ సమస్య ఉన్నట్లు చాలా మందికి తెలియదు. దీంతో గుండె పోటు బారిన పడుతుంటారు. ప్రాణాలను కోల్పోతుంటారు. కనుక గుండె కొట్టుకోవడం ఏమైనా తేడాగా అనిపించినా, తరచూ అలసట, నీరసం వచ్చినా, ఆయాస పడుతున్నా కూడా ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే బీపీ చెక్ చేయించుకోవాలి. బీపీ సమస్య ఉన్నవారు డాక్టర్లు ఇచ్చే మందులతోపాటు పలు ఆహారాలను తీసుకుంటుంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు.ఆకుకూరలు, కూరగాయలు..ఆకుపచ్చని కూరగాయ లు లేదా ఆకుకూరలను తరచూ తింటుండాలి. వీటిల్లో పొటాషియం అధికంగా ఉంటుంది. ముఖ్యంగా పాలకూర, కీరదోస, క్యాబేజీ, కాలిఫ్లవర్, కొత్తిమీర, పుదీనా, మెంతి ఆకు వంటి ఆకుకూరలతోపాటు ఆకుపచ్చని కూరగాయలను తింటుంటే పొటాషియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. బీపీ అధికంగా ఉన్నవారు రోజూ ఆకు కూరలను తింటుంటే త్వరగా బీపీ అదుపులోకి వస్తుంది. ఆకుకూరలను జ్యూస్ రూపంలో తీసుకోవచ్చు. లేదా రోజూ కూరగా చేసి కూడా తినవచ్చు. లేదంటే సలాడ్స్‌లోనూ కలిపి తినవచ్చు. దీంతో బీపీ అదుపులోకి వస్తుంది.బెర్రీలు..బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, మల్‌బెర్రీలు, రాస్ప్ బెర్రీలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో బీపీ తగ్గుతుంది. ఈ పండ్లను కూడా రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే మంచిది. అలాగే ఓట్స్‌ను తింటున్నా కూడా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఓట్స్‌లో బీటా గ్లూకాన్స్ ఉంటాయి. ఇవి గుండెను సంరక్షిస్తాయి. ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా ఓట్స్‌ను తింటే ఎంతో మేలు జరుగుతుంది. అదేవిధంగా అరటి పండ్లను కూడా తింటుండాలి. ఈ పండ్లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. రోజూ ఒక మీడియం సైజ్ ఉన్న అరటి పండును తింటుంటే బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. దీంతో గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. చేపలు..వారంలో కనీసం 2 సార్లు చేపలను తింటున్నా కూడా బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. ముఖ్యంగా సముద్రపు చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్త సరఫరాను మెరుగు పరిచి బీపీని నియంత్రిస్తాయి. అందువల్ల చేపలను తరచూ తినాలి. అలాగే వెల్లుల్లిని కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. వెల్లుల్లిలో యాల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది బీపీని తగ్గిస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే 2 వెల్లుల్లి రెబ్బలను తింటుంటే బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. బీపీని తగ్గించడంలో బీట్ రూట్ కూడా అద్భుతంగా పనిచేస్తుంది. బీట్ రూట్‌లో నైట్రేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి బీపీని తగ్గిస్తాయి. రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల హైబీపీ తగ్గుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. దీంతో గుండె ఆరోగ్యం కూడా సంరక్షించబడుతుంది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆనందోత్సవాల నడుమ శ్రీరాగా యాజమాన్యంతో చూడ ముచ్చటైన చిన్నారుల హోలీ పండుగ శ్రీరాగా స్కూల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**మార్చి 13.** స్థానిక కొత్తగూడెం మునిసిపాలిటీ పరిధిలోని మేదర బస్తీలో గల శ్రీ రాగా ప్లే స్కూల్ లో హోలీ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. .ముందుగా ముఖ్య అతిథి గా స్కూల్ కరస్పాండె ంట్ మల్లారపు.వర ప్రసాద్ ఈ కార్య క్రమాన్ని ప్రారంభించి హోలీ విశిష్టతను విధ్యార్థులకు వివరించారు.ఈ హోలీ పండుగలో అందరూ వాటర్ కలర్స్ మాత్రమే ఉపయోగిం చాలని,కెమికల్స్ తో మిక్స్ చేసిన రంగుల తో అస్సలు ఆడొద్దని అన్నారు.అనంతరం స్కూల్ డైరెక్టర్ యం.కవిత ప్లే స్కూల్ స్టాఫ్ తో మరియు ప్లే స్కూల్ చిన్నారులతో కలిసి హోలీ ఆడారు.పిల్లలందరు రంగులు పుసుకున్నా రు.ఒకరికొకరు ఆనందో త్సాహాల నడుమ హోలీ శుభాకాంక్షలు తెలుఽ ్కున్నారు. ముందుగా ముఖ్య అతిథి గా స్కూల్ కరస్పాండె ంట్ మల్లారపు.వర ప్రసాద్ ఈ కార్య క్రమాన్ని ప్రారంభించి హోలీ విశిష్టతను విధ్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు రాంబాబు, సర్వేశ్వర రావు,రాం సింగ్,గాయత్రి,రేష్మ, నౌషిన్, అనుష, శోభా రాణి,నాగమణి జ్యోతిక ్,జ్యోతి,హారిక, పూజిత,హైందవి,ధన లక్ష్మి మొదలగువారు పాల్గొన్నారు.

# గతంలో ధ్వంసం చేసిన బ్రిడ్జి పునర్నిర్మాణం చేయాలి

**సిద్దిపేట మున్సిపల్ కమిషనరని కలిసి వినతి పత్రం అందజేసిసిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ షాబుద్దీన్**



**సిద్దిపేట జిల్లా**
మున్సిపల్ కమిషనర్ ను డిసిసి జనరల్ సెక్రెటరీ ఎండి షాబుద్దీన్ పలు కాంగ్రెస్ నేతలు కలిసి వారికి వినతిపత్రం ఇచ్చి వారితో షాబుద్దీన్ మాట్లాడుతూ గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో రోడ్ లేని స్థలానికి గత బి ర్ స్ గవర్నమెంట్ లో ఉన్నటువంటి మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ చైర్మన్ కమిషన్లకు పాల్పడి అక్రమంగా పర్మిషన్ ఇస్తే సంతోష్ రెడ్డి అనే వ్యక్తి అక్రమ బిల్డింగ్ కట్టడం జరిగింది అదేవిధంగా అక్రమ బిల్డింగ్ కట్టడం కాకుండా అదే సంతోష్ రెడ్డి ప్రభుత్వ ఆస్తి ఉన్నటువంటి బ్రిడ్జిను కూలగొడితే అప్పట్లో మేము మీ దృష్టికి తీసుకురాగా మీ బృందంతో సీజ్ చేయడం జరిగింది కానీ మేం కోరేది ఏందంటే కూలగొట్టినటువంటి బ్రిడ్జిను మళ్లీ తక్షణమే పునర్నిర్మానం చేయాలని సిద్దిపేట ప్రజల పక్షాన మరియు కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుతున్నామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెరుగు రాజు నాయకులు జి అనిల్ కాంగ్రెస్ నాయకులు రాజి రెడ్డి పాల్గొన్నారు...

# హోలీ పండుగను ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో సురక్షితంగా జరుపుకోవాలి.

**రోడ్లపై గుమి గుడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, పరిచయంలేని వ్యక్తులపై బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవు.జిల్లా ఎస్పీ గిటే మహేష్ సాహెబ్**



**రాజన్న సిరిసిల్ల మార్చి 13:**
హోలీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో , సురక్షితంగా జరుపుకోవాలని రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం,పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం,బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ హోలీ వేడుకల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని.యువకులు అత్యుత్సాహం ప్రదర్శింస్తూ ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేసిన, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వాహన యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. హోలీ వేడుకలు ముగిసిన తరువాత స్నానాల కోసం అదిక నీటి ప్రవాహం,లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు అని సూచించారు.పండుగ వేళ ఇతరులపై బలవంతంగా రంగులు వేసిన,గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా,ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని,తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పి విజ్ఞప్తి చేసినారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి ఉపాధి నిధుల మంజూరు

**ఎంపీ ఆర్ఆర్ఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన చీకటి కార్తీక్**



**భద్రాద్రికొత్తగూడెంజిల్లా** కొత్తగూడెం నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం 1కోటి 26లక్షల 50వేలు మంజూరైనట్లు యూత్ కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తెలిపారు. సుజాతనగర్ మండలానికి 48లక్షలు, చుంచుపల్లి మండలానికి 29 లక్షలు, లక్ష్మీదేవిపల్లి మండలానికి 49లక్షల 50వేలు చొప్పున ఈ మేరకు నిధుల మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నిధుల మంజూరు కోసం కృషి చేసిన ఎంపీ రామ సహాయం రాఘురాంరెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం నుండి ఓ ప్రకటన విడుదల చేస్తు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సహకారంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల కింద 1కోటి 26లక్షల 50వేలు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా సిమెంటు రోడ్లు మంజూరు చేసిన ఎంపీ ఆర్ఆర్ఆర్ కు ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.్య

# అందరికీ హోలీ శుభాకాంక్షలు





**సిద్దిపేట జిల్లా**
గురువారం రోజున ముందస్తు నలంద విద్యాలయ యుపిఎస్ ఇందిరమ్మ కాలనీలో హోలీ సంబరాలు నిర్వహించడం జరిగింది ఇందులో విద్యార్థులు విద్యార్థి జీవితంలో కొత్త వెలుగు నిండాలని కలర్ ఫుల్ గా జీవనం సాగాలని అన్ని సబ్జెక్టులో కలర్ ఫుల్ గా మార్పులు సంపాదించాలని వాళ్ళ జీవితాల్లో రంగులను నింపాలని మన భవిష్యత్తు మంచి కలర్ ఫుల్ గా ఉండాలని కెమికల్ కలర్ యూస్ చేయకుండా నాచురల్ కలలను వాడి ప్రతి విద్యార్థి జీవితంలో కొత్త వెలుగు నిండాలని కలర్ ఫుల్ గా జీవనం సాగాలని అన్ని సబ్జెక్టులో కలర్ ఫుల్ గా మార్పులు సంపాదించాలని పాఠశాల కరస్పాండెంట్ హెచ్ఎం గాలి పల్లి హరినాథ్ గారు తెలియజేసి వాళ్ళని ఆశీర్వదించినాడు ఇందులో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అనిత గౌసియా బేగం శిరీష రాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో గెలుపొందిన సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు

**అభినందించిన ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి**



**భద్రాద్రి కొత్తగూడెం**
**మార్చి 13.**చుంచుపల్లి మార్చి 13 (స్కై న్యూస్ ):చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామపంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు 7వ తరగతి చదువుతున్న జయ ప్రకాష్ పాల్ 5వ తరగతి చదువుతున్న జయ ప్రశాంత్ పాల్ ఈనెల 1 వ 2 తేదీ హైద రాబాదులోని యూసఫ్ గూడా ఇండోర్ స్టేడ ియంలో జరిగిన 13వ ఓపెన్ స్టేట్ లెవెల్ ఇంటర్ స్కూల్ టెక్నో వన్డో ఛాంపియన్షిప 2025 పోటీల్లో మాస్టర్ . జయ ప్రకాష్ పాల్ జూనియర్ అండర్ 14 ఇయర్స్ స్పైర్ రింగ్ విభాగంలో కాంస్య పతాకం, మాస్టర్ జయ ప్రశాంత్ పాల్ సబ్ జూనియర్స్ అండర్ 12 ఇయర్స్ స్ప్రైఫైరింగ్ విభాగంలో కాంస్య పతాకం సాధించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ వీరిద్దరిని అభినందించారు .అం తేకాకుండా రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీల్లో మరెన్నో పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తపరిచారు.

# పివికే 5 ఇంక్లైన్ గేట్ మీటింగ్ ముఖ్య అంశాలు

**కొత్తగూడెం ఏరియా మీకే 7 ఓసి ప్రైవేటీకరణ అడ్డుకోవడం కోసం ఐఖ్య పొరాటాలు అవసరమని వాసిరెడ్డి సీతారామయ్య తెలియజేశారు**



**భద్రాద్రి కొత్తగూడెం 13.**
కొత్తగూడెం వీకే-7 ఓసి ప్రైవేటీకరణ కి వ్యతిరేకిస్తూ సింగరేణికే అప్పగించాలని గేట్ మీటింగ్లో తెలియజేయడం జరిగినది.ఈ యొక్క మీటింగ్ కి అధ్యక్షత వహిస్తున్నటువంటి పిట్ సెక్రెటరీ హుమాయిన్ వాసిరెడ్డి సీతారామయ్య.తదుపరి ఈనెల 7,8 తేదీలలో సి%డ%యండి స్థాయి లో జరిగిన మీటింగ్ నందు ఉద్యోగుల సంక్షేమం లో భాగంగా సొంత ఇంటి పథకం, వడ్డీ లేని ఋణం, కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలు, ప్లే డే లలో ఎన్-1 ఎత్తి వేయాలని, ప్రస్తుతం వున్నా జనరల్ మజ్దూర్, బదిలీ వర్కర్ హోదా పేర్లను మర్చి జనరల్ అసిస్టెంట్ గా చేయాలనీ, ఇంకమ్ టాక్స్,సోంత ఇంటి.పథకం, తదితర అంశాలపై మీటింగ్లో పూర్తి స్థాయి లో మాట్లాడడం జరిగిందని.మీటింగ్ అనంతరం కొత్తగా చేరిన ఉద్యోగస్తులు 44 మంది ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారా మయ్య మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ సెక్రెటరీ సాబీర్ పాషా బ్రాండ్ సెక్రెటరీ వి మల్లికార్జున రావు జి వీరస్వామి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ

# సిరిసిల్ల వెంకంపేట్ పాఠశాలలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం



**సిరిసిల్ల** :సిరిసిల్ల నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం లో భాగంగా మాజీ మంత్రి వర్యులు, %దీ=వా% పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే గౌరవనీయులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారి సహకారంతో సిరిసిల్ల పట్టణంలోని 36 వ వార్డు వెంకంపేట్ పాఠశాలలో 36 వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీ కల్లూరి రాజు గారిలి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులను ఈ రోజు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు గారులి మాట్లాడుతూ విద్యలో పదవ తరగతి కీలకమని గుర్తు చేస్తూ విద్యార్థులు బాగా చదివి పరీక్షలో భవిష్యత్ లో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుతున్నానన్నారు.విద్యార్థులకు మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్యే కేటీఆర్ గారిలి తరపున శు భాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సబ్బని హరీష్ గారు, ప్రధానోపాధ్యాయులు దూస రఘుపతి గారు,ఉపాధ్యాయులు దేవయ్య గారు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ 'పై' దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందాం !

(14 మార్చి "జాతీయ 'పై' దినోత్సవం" సందర్భంగా) గణితశాస్త్రంలో అత్యద్భుత సంఖ్యగా 'పై' స్థిరాంకానికి పేరుంది. వైజ్ఞానికశాస్త్ర వివిధ రంగాల్లో 'పై' స్థిరాంకానికి ఎనలేని ప్రాధాన్యత కల్పించబడింది. ఒక వృత్తపు చుట్టుకొలత (సర్కంఫెరెన్స్), వ్యాసాల (డయామీటర్) మధ్య నిష్పత్తిని 'పై' విలువగా గుర్తించడం జరిగింది. గణితశాస్త్రంలో 'పై' విలువ 3.14159265 లేదా 22/7గా స్థిరీకరించబడింది. గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, ఇంజనీరింగ్ లాంటి పలు వైజ్ఞానికశాస్త్ర విభాగాల్లో 'పై' ప్రాధాన్యం అత్యధికంగా ఉంటుంది. 1706లో ప్రఖ్యాత మాథమెటీషియన్ "విలియమ్ జోన్స్" కనుగొని తొలిసారి వాడిన 'పై' స్థిరాంకం నేటికీ, రానున్న అనంతకాల గమనానికి అతి ముఖ్యమైన సంఖ్యగా కొనియాడబడడం, విశేష అనువర్తనాలను కలిగి ఉండడం జరుగుతుంది. జాతీయ 'పై' దినోత్సవం-2025:1988లో భౌతిక శాస్త్రవేత్త 'లారీ షా' చొరవతో ప్రతి ఏట మార్చి 14 (3/14)న 'పై' దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభించడం, తర్వాత 2009లో అమెరికన్ జాతీయ కాంగ్రేస్ కూడా ఈ ప్రతిపాదనను అంగీకరించడంతో "జాతీయ 'పై' దినోత్సవం" ఘనంగా జరుపబడుతున్నది. 'పై' విలువ 3.14 ఉండగా, 3వ నెల (మార్చి) 14వ తారీఖున, అనగా 3/14న 'పై' దినోత్సవం జరుపుకోవడం ఓ అద్భుత సందర్భం. అదే విధంగా ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ జన్మదినం (మార్చి 14, 1879) కూడా మార్చి 14న (అనగా 3/14) ఉండడం కూడా యాదృశ్చికంగా జరిగిపోయింది. మార్చి 14న "అంతర్జాతీయ గణితశాస్త్రగణితశాస్త్రంలో 'పై' విలువ 3.14159265 లేదా 22/7గా రసాయన శాస్త్రం, ఇంజనీరింగ్ లాంటి పలు అత్యధికంగా ఉంటుంది. 1706లో ప్రఖ్యాత మాథమెటీషియన్ "విలియమ్ జోన్స్" కనుగొని తొలిసారి వాడిన 'పై' స్థిరాంకం నేటికీ, రానున్న అనంతకాల గమనానికి అతి ముఖ్యమైన సంఖ్యగా కొనియాడబడడం, విశేష అనువర్తనాలను కలిగి ఉండడం జరుగుతుంది. దినోత్సవం(ఇంటర్నేషనల్ మాథమెటిక్స్ డే)"గా కూడా ప్రపంచ దేశాలు నిర్వహించుకోవడం కొనసాగుతున్నది. జాతీయ 'పై' దినోత్సవ వేడుకలు: 'పై' విలువ ప్రాధాన్యత తెలిసిన విద్యాలయాలు, పరిశోధనాలయాలు, విద్యావంతుల సమాజం, గణిత/భౌతిక/రసాయన శాస్త్రవేత్తలు, ఇతర సంబంధిత సంఘాలు జాతీయ 'పై' దినోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం సముచితంగా ఉంటుంది. యునెస్కో 40వ సర్వసభ్య సమావేశంలో 2019లో ఈ వేడుకలను "అంతర్జాతీయ 'పై' దినోత్సవం"గా జరుపుకోవడం ముదావహం. గణితంలో త్రికోణమితి నుంచి జ్యామితి వరకు మాత్రమే కాకుండా వైజ్ఞానిక శాస్త్ర పరిశోధనలు, అంతరిక్ష విశ్వరూప వర్ణన, అణు పరమాణు నిర్మాణ వివరణలు, విద్యుత్ తరంగాలు, ఎలక్ట్రాన్ స్వభావ వివరణలు, క్వాంటం ఫిజిక్స్, ఇంజనీరింగ్ లాంటి అసంఖ్యాక రంగాల్లో 'పై' స్థిరాంకం అమూల్యమైన సంఖ్యగా గుర్తించబడింది. విద్యార్థులు, వైజ్ఞానిక శాస్త్రవేత్తలతో పాటు ఆసక్తిగల పౌర సమాజం 'పై' స్థిరాంక విలువను తెలుసుకొని, దాని అద్భుత అనువర్తనాలను తెలుసుకొని సంతృప్తి పొందాలని, ఆ విలువతో గణిత ఆటలు ఆడుకోవడానికి ప్రయత్నిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి

**గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలను పట్టించుకున్న పాపాన పోలేదు మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరిపై 2లక్షల రూపాయల అప్పు చేసిన కేసీఆర్10 సంవత్సరాలలో కల్వకుంట్ల కుటుంబం తప్ప ఎవరికీ న్యాయం జరగలేదు లక్ష కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని కొల్లగొట్టిన కేసీఆర్ గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుని బీటీ రోడ్లకు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు తీసుకువచ్చేందుకు కృషిచేసిన ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణకు ధన్యవాదాలునా వల్లే వచ్చాయని మాజీమంత్రి హరీష్ రావు చెప్పుకోవడం విడ్డూరంగా ఇంది బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మే స్థితిలో లేరు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**



**సిద్దిపేట జిల్లా,**
కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాలు అభివృద్ధి జరుగుతాయని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధి పై దృష్టి పెట్టలేదని కనీసం పట్టించుకున్న పావన పోలేదని అన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అన్యాయానికి గురైన గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపేట వేస్తున్నారని అన్నారు. అప్పుల రాష్ట్రంగా మార్చిన తెలంగాణను అప్పులు చెల్లిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకు వెళుతున్నారని అన్నారు. పది సంవత్సరాలలో కల్వకుంట్ల కుటుంబం తప్ప ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం జరగలేదని అన్నారు. లక్షల కోట్లు అప్పు చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఒక్కరిపై 2 లక్షల రూపాయల అప్పు భారాన్ని మోపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న అన్నింటిని ఓర్పు సహనంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి బాట పట్టిస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అన్యాయానికి గురైన గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపేట వేస్తున్నారని అన్నారు. గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుని బీటీ రోడ్లకు నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించారని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం నిధులు తీసుకువచ్చేందుకు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ కృషి చేశారని వారికి ధన్యవాదాలు తెలిపారు. నా వల్లే బీటీ రోడ్లకు నిధులు వచ్చాయని మాజీ మంత్రి హరీష్ రావు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బిఆర్ఎస్ ను నమ్మే స్థితిలో ప్రజలు లేరని మీరు ఏన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు మిమ్మల్ని పట్టించుకోరని అన్నారు. మరో 10 ఏళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు దీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు. పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నజ్జు అనిల్ పాల్గొన్నారు..

# చర్చకు సిద్ధం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ



**తంగళ్ళపల్లి మార్చి 13:** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడిన కాంగ్రెస్ అధ్యక్షుడు జె టోని సిరిసిల్ల అంబేద్కర్ దగ్గరికి రా నిరూపిస్తం. నువ్వు మొదటి సారి సర్పంచ్ గా గెలవడానికి మా నాయకుడు నీకు రూ. నలభై వేలు ఇచ్చింది వాస్తవం. 16వ తేదీ ఉదయం 11 గంటలకుసిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గరికి రా మేం నిజానిజాలు నిరూపిస్థం. మాట్ల మధుకు సవాల్ విసిరిన టోనీ. గత ప్రభుత్వ దోపిడీ పాలనను ప్రశ్నిస్తూ మా ప్రజాపాలనను వివరిస్తూ మాట్లాడితే వ్యక్తిగత దూషణలా? చర్చకు రావడం చేతగాక,సమాధానం చెప్పే తెలివి లేక వ్యక్తిగత ఆరోపణలు చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్ఎస్ నేతల మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం. గత బీఆర్ఎస్ పాలనలో ప్రజా సమస్యలపై మాట్లాడితే మాపై పదుల సంఖ్యలో కేసులు అయినాయి. మా ప్రజా పాలనలో ఆ సమస్యలపై పోరాడుతం. మాట్ల మధు ఒక నియంతల వ్యవహరిస్తున్నాడు వచ్చే 16 తేదినాడు నీ అవినీతి,అక్రమాలను అన్ని బయటపెడతం, దమ్ముంటే చర్చకు రా అని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ మరియు యూత్ అధ్యక్షులు చుక్క రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ మల్లారపు బాలు,మునిగేల రాజు, భైరవేణి రాము, గుగ్గిల భరత్, తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు సముచిత న్యాయం చేయాలి

**సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ రెండో రోజు నిరసన కార్యక్రమం**





**సిద్దిపేట జిల్లా,** ఎస్సీ వర్గీకరణచేసిన తర్వాతనే గ్రూప్ ఫలితాలను విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన దీక్షల కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా అధ్యక్షులు పెర్క పరశు రామ్ అన్నారు.. పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగలకు సముచిత న్యాయం కలిగేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పూర్తి బిల్లు ఆమోది ంచాలని మందకృష్ణ ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా నిరసన దీక్షలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.. సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ముందు రెండో రోజు సిద్దిపేట పట్టణ అంబేద్కర్ నగర్ పక్షనా జువ్వన ప్రసాద్ ఆధ్వర్యంలోనిరసన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేము చేపట్టిన దీక్షలకు మద్దతుగా బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కి ధన్యవాదములు తెలియజేస్తు,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు కచ్చితంగా న్యాయం చేస్తారని హామీ ఇచ్చి ఇప్పుడు మాట తప్పి గ్రూప్ 1.2.3. ఫలితాలను విడుదల చేయడం సిగ్గుచేటు అన్నారు.. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధంగా అమలుచేసిన తర్వాత నే గ్రూప్ ఫలితాలను విడుదల చేయాలని ఒకవేళ ఎస్సీ వర్గీకరణ చట్టరూపం దాల్చకుండా ఉద్యోగ ఫలితాలను విడుదల చేస్తే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.. ఇప్పుడు జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు పూర్తి బిల్లు ఆమోదించి మాదిగలకు సముచిత న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు..ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బయ్యారం ఇస్తారి,ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి కొలిమి మల్లేశం ,నర్సింలు శ్రీనివాస్, గుడి కందుల నరేష్, స్వామి, మల్లేశం, మదాసు బాబు, చెప్యాల కిట్టు, బెజ్జంకి గంగారం, చేప్యాల యాదగిరి, కొల్లూరు ప్రసాద్, పల్లె రాజు, కర్రెల రాజు, తదితరులు పాల్గొన్నారు..

# పాలాభిషేకం చేసిన రామచంద్రపూర్ గ్రామ రైతులు



**తంగళ్ళపల్లి :** దాచారం బానప్ప చెరువు నిండడం వలన అయకట్ట కింద ఉన్న రామచంద్రాపూర్ పొలాలు మరియు కొన్ని గ్రామాల పోలాలు ఎండిపోకుండా జక్కాపూర్ కెనాల్ నుండి నీటి విడుదల చేయించిన కెకె మహేందర్ రెడ్డి మరియు సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేసిన రైతులు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి,చౌదరి కనక లచయ్య,ఇట్టి రెడ్డి బాపు రెడ్డి,గంధం భరత్,గడ్డం సంజీవ రెడ్డి,సందీప్ ,బత్తుల బలమల్లు, పరందా ములు,మ్యకల బాలయ్య తదితరులు ఉన్నారు.

# మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన కవితక్క జన్మదిన వేడుకలు



**తంగళ్ళపల్లి:** భారత రాష్ట్ర సమితి నాయకురాలు ఎమ్మెల్సీ కవితక్క గారి 47 జన్మదిన వేడుకలు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గజ బింకార్ రాజన్న ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మాజీ ఎంపీపీలు పూసపల్లి సరస్వతి, పడిగల మానస రాజు ,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సద్ద రోజా సంయు క్తంగా కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పడగల మానస రాజు మా ట్లాడుతూ కవితక్క తెలంగాణ సంస్కృతి సాంప్ర దా ,ఆమె గొప్ప నాయకురాలు మరెన్నో ఉన్నత పద వులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు వల్ల కొండ వేణుగోపాలరావుబీ ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్,ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,జాగృతి మండల అధ్యక్షుడు కందుకూరి రామా గౌడ్ ,మహిమల మోహన్ రెడ్డి ,కురుమ రాజయ్య బండి జగన్, బండి దేవేందర్ యాదవ్, పడిగల రాజు ,నవీన్ రావ్, ఎగుర్ల కనకరాజు ,నేరెళ్ల అనిల్, గుండు ప్రేమ్ ,సిలివేరి చిరంజీవి ,వెంగళ రమేష్ మామిడాల విజయ్ ,పూస పెల్లి రామచంద్రం, కదారి నవీన్ రెడ్డి,ఉమా శంకర్ ఉన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

**పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద. నాగక్రిష్ణ బయ్యు.అభిమన్యు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. నాగక్రిష్ణ , బయ్యు అభిమన్యు మాట్లాడుతతెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 6,500 కోట్ల రూపాయల స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని , ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో గురుకులాలలో మరియు ఆశ్రమ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని , జిల్లాలో అద్దె భవనాలలో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలను నిర్మించాలని , ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని డైట్ చార్జీలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలో ఇతర వసతి గృహాలలో సక్రమంగా మెనూ అమలు అయ్యేలా అధికారులు పర్యవేక్షణ పెరిగేలా చర్యలు తీసుకోవాలని. పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పదవ తరగతి విద్యార్థులకు నాణ్యమైన అల్ప ఆహారం అందించాలని, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు కళాశాలలో ముందస్తు అడ్మిషన్ల ప్రక్రియ నియంత్రించాలని , ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలని , అలాగే జిల్లా కేంద్రంలో న్యాయ విద్య కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు భవ్యశ్రీ , జిల్లా ఉపాధ్యక్షులు రాంచరణ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు. విప్లవాభివందనాలతోభారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ

# సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

**తంగళ్ళపల్లి మార్చి 13:** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద (ఎన్ఆర్ఈజీఎస్ )రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలానికి 1 కోటి 75 లక్షల రూపాయలు నిధులను కేటాయించారు అందులో భాగంగా నేడు మండపల్లి గ్రామంలో 5 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు శ్రీ వెన్నమనేని శ్రీధర్ రావు మరియు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శ్రీ రాగుల రాజిరెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి రాజు మండల ఉపాధ్యక్షుడు సిల్వర్ ప్రశాంత్ బిజెపి సీనియర్ నాయకులు ఆసాని రామలింగారెడ్డి, దుమాల శ్రీకాంత్, సందేవేని రాజు,అమరగొ ండ,రాజు, రాము మరియు పాల్గొన్నారు

# టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన కాపుకృష్ణ టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
కొత్తగూడెం జిల్లా టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత జన్మదిన సందర్భంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య,కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జ్యోతి వృద్ధ ఆశ్రమములో కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ పుట్టినరోజు వేడుకలలో టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం, కొత్తగూడెం తాజా మాజీ మునిసిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొన్నారు. కాపుకృష్ణ మాట్లాడుతూ కవితక్క సహకారంతో కెసిఆర్ ఆశీర్వాదంతో సింగరేణి కార్మికులకు ఎన్నో సంక్షేమ హక్కులను సాధించడం జరిగింది. ముక్యంగా 2014 ముందు గత ప్రభుత్వాలు యూనియన్లు 2000 సంవత్సరం నుండి మెడికల్ అన్ఫిట్ అయ్యి 3200 మంది పెండింగ్ డిపెండెంట్ ఉద్యోగులు ఉంటే వారందరికీ టిఆర్ఎస్ ప్రభుత్వం కేసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఒకే సంవత్సరంలో అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది. కారుణ్య నియామకం ధ్వారా సుమారు 15000 పై చిలుకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం జరిగింది, ఎక్సటర్నల్ ధ్వారా సుమారు 5 వేల పై చిలుకు ఉద్యోగ అవకాశం కల్పించడం జరిగింది, కార్మికులు ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రుణం తీసుకుంటే దానిపై వడ్డీ తిరిగి ఇప్పించడం జరిగింది. కార్మికుల తల్లి తండ్రులకు కార్పొరేట్ వైద్యం కలిపించండం జరిగింది, కాపు సీతా లక్ష్మి మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ రావడానికి అనేక పోరాటాలు చేసిన ఘనత శ్రీమతి కల్వకుంట్ల కవిత ఢిల్లీ వరకు వెళ్లి ధర్నా చేసి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడం జరిగిందని బీసీలకు ఎడ్యుకేషనల్ ఉద్యోగ అవకాశాలు స్థానిక సంస్థల్లో 46%తో మూడు బిల్లులు పెట్టాలని పోరాటం చేయడం జరుగుతుందని ఈ బిల్లుల సాధించుట కొరకు అందరూ కవితక్కకి సపోర్ట్ గా ఉండాలని మహిళలందరిని కోరడం జరిగింది. ఈ పుట్టినరోజు వేడుకలలో టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం, కొత్తగూడెం తాజా మాజీ మునిసిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొన్నారు. కాపుకృష్ణ మాట్లాడుతూ కవితక్క సహకారంతో కెసిఆర్ ఆశీర్వాదంతో సింగరేణి కార్మికులకు ఎన్నో సంక్షేమ హక్కులను సాధించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అశోక్, తిరుపతి, శివకుమార్, ఫిట్ సెక్రటరీ సూర్యనారాయణ, కరాటే శ్రీనివాస్, బాబ్ జానీ,శ్రీకాంత్, పూర్ణ, అశోక్ వేణు గోపాల్, రుక్మంగాధర్ రావు, సుందర్,అరుణ్, జెన్నీ పాల్గొన్నారు.

# హోళీ పండగకు రకరకాల ఆచారాలు

**హైదరాబాద్,మార్చి13:** వసంతం మొదలయ్యే ముందు జరుపుకునే హోళీ పండుగకు చాలా ప్రాధాన్యత ఉంది. హిందువులు, నేపాల్ దేశస్థులు ఈ హోలీని జరుపుకుంటారు. హిందూ కేలండర్ ప్రకారం ఫాల్గుణ పౌర్ణిమ రోజున ఈ రంగుల పండుగను హోళీగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. హిందూ పురాణాల ప్రకారం ఈ హోలీ జరుపుకోవడం వెనుక ఓ బలమైన కారణమే ఉంది. రాక్షసుల రాజు హిరణ్యకశిపుడి సోదరే ఈ హోలికా. బ్రహ్మ దేవుడు ఇచ్చిన వరంతో హిరణ్యకశిపుడిని చంపడం దాదాపు అసాధ్యంగా మారడంతో అతడు అహంభావిగా మారతాడు. ఆ అహంకారంతోనే స్వర్గంతోపాటు భూమిపై కూడా దాడులు చేస్తుంటాడు. అయితే హిరణ్యకశిపుడి తనయుడు ప్రహ్లాదుడు మాత్రం విష్ణు భక్తుడు. దేవుడిని పూజించడం మానుకోవాలని ప్రహ్లాదునికి ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో అతన్ని చంపడానికి హిరణ్యకశిపుడు ఎన్నోసార్లు ప్రయత్నించి విఫలమవుతాడు. చివరగా తన సోదరి హోలికా ఒడిలో కూర్చోవాల్సిందిగా ప్రహ్లాదుడిని హిరణ్యకశిపుడు ఆదేశిస్తాడు. అగ్ని దహించకుండా హోలికా ఓ వరాన్ని పొందుతుంది. ఆమె ఒడిలో ప్రహ్లాదున్ని కూర్చోబెట్టి అగ్నికి ఆహుతి చేయాలని హిరణ్యకశిపుడు భావిస్తాడు. అయితే ఆ ప్రయత్నమూ విఫలమవుతుంది. ఆ మంటల్లో హోలికా పూర్తిగా కాలిపోయి మరణిస్తుంది. ప్రహ్లాదుడు పొందిన ఈ మోక్షాన్ని, హోలికా దహనమవడాన్ని హోలీగా జరుపుకుంటారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9teluguday

# నీటిశుద్ధి యంత్రం ప్రారంభించిన ఎంఈఓలు రాజశేఖర్, మన్మథ కిషోర్

**మనూరు, :** జలమే జగతికి ప్రాణాధారం జలమే ప్రగతికి మూలాధారం" అంతటి ప్రాముఖ్యత కలిగిన నీరు మంచివైతేనే మనం ఆరోగ్యంగా ఉంటాం అని భావించి, ఉండవచ్చు విద్యార్థుల దాహార్తిని తీర్చుటకై సతీష్ కుమార్ సహకారంతో నేడు ప్రాథమికోన్నత పాఠశాల అతిమ్యాల కు 25వేల రూపాయల విలువ చేసేనీటి శుద్దీకరణయంత్రం (ను అందజేయడం జరిగింది. ఈ నీటి శుద్దీకరణ యంత్రాన్ని మనూర్ మరియు నాగల్ గిద్ద మండలవిద్యాశాఖాధికారులైన శ్రీ రాజశేఖర్ షెట్కార్, శ్రీ మన్మథ కిషోర్ గార్ల చేతుల మీదుగా నేడు ప్రారంభించడం జరిగింది. ఇట్టి



కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులైన జీవన్ రాథోడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి ఇందమ్మ , పాఠశాల ఉపాధ్యాయులైన మహేష్ కుమార్, వెంకట రమణ, శివ కుమార్,నవీన్ మరియు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# వేధింపులకు గురి చేస్తున్నరెవెన్యూఅధికారులు.

## వినతి పత్రం సమర్పించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**కరీంనగర్, మార్చ్ 13** బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్టిఫికెట్ విషయంలో రెవెన్యూ సిబ్బంది వేధింపులకు గురిచేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, యువజన సంఘం కార్యదర్శి గూడూరి సురేష్ , రాష్ట్ర కార్యదర్శి పోలె శ్రీనివాస్ తో కలిసి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. అనంతరం అదనపు కలెక్టర్ తో మాట్లాడుతూ ఇటీవల గురుకుల అడ్మిషన్ నోటిఫికేషన్ , కేంద్రీయ విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. దానికి సంబంధించిన ఇన్కమ్ , క్యాస్ట్ , రెసిడెన్స్ , ఓ బి సి సర్టిఫికెట్లు అప్లికేషన్ చేయవలసి ఉంటుంది.. కానీ ఈ సర్టిఫికెట్లు ఆన్లైన్ చేసుకొని సంబంధిత



రెవెన్యూ ఆఫీసులకు వెళితే అది లేదు ఇది లేదు అనడమే కాకుండా మీరు ఎక్కడ ఉంటున్నారో అక్కడనే చేయించుకోవాలని , ఆన్లైన్ ద్వారా చేసిన సర్టిఫికెట్లు ఎక్కడనో పడవేసి తిరిగి మరలా తీసుకువచ్చిన కూడా ఇబ్బందికి గురి చేస్తున్నారు. కరీంనగర్ జిల్లాలోని వేధింపులకు గురి చేస్తున్నారు . కరీంనగర్ రూరల్ మండలంనేను పెట్టను పో అని కరాకండిగా చెప్పడమే కాకుండా ఏమైనా చేసుకో అని , ఎవరికైనా చెప్పుకో అని తనకు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నాడు. దీనిని దృష్టిలో పెట్టుకొని వారిపై చర్య తీసుకుని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మరియు నిరుద్యోగ జాబ్ అప్లికేషన్ దృష్టిలో పెట్టుకొని వాటిని సకాలంలో ఆన్లైన్ ద్వారా ప్రింట్ వచ్చేలా చూడాలని సమన్వయంగా విజ్ఞప్తి చేస్తున్నాము.

# ఎన్ఎఫ్డిపి సర్టిఫికెట్ మత్స్యకారులు తప్పనిసరిగా కలిగి ఉండాలి.

**జిల్లా వైస్ చైర్మన్ పెసరు కుమారస్వామి ముదిరాజ్.**

**కరీంనగర్/సైదాపూర్, మార్చి13 :** మండలంలోని వెన్నంపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనంలో కరీంనగర్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వైస్ చైర్మన్ పెసరు కుమారస్వామి ముదిరాజ్ గురువారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులకు ఎన్ఎఫ్డిపి సర్టిఫికెట్ ఆన్లైన్లో నమోదు చేపించి అందజేశారు. సర్టిఫికెట్లు ఈ సందర్భంగా జిల్లా వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు పొందాలంటే ప్రతి మత్స్యకారుడు తప్పనిసరిగా ఎన్ఎఫ్డీపీ సర్టిఫికెట్ కలిగి ఉండాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో వెన్నంపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు నెల్లి శ్రీనివాస్ ముదిరాజ్,కార్యదర్శి పెసర కొమురయ్య ముదిరాజ్, కోశాధికారి రేగుల తిరుపతి ముదిరాజ్,డైరెక్టర్లు రేగుల ఐలయ్య ముదిరాజ్,అన్నవేని చంద్రయ్య ముదిరాజ్,నెల్లి వీరేశం ముదిరాజ్,కుల సంఘం అధ్యక్షులు రేగుల సమ్మయ్య ముదిరాజ్, పాల్గొన్నారు.

# ఎన్ఎఫ్డిపి సర్టిఫికెట్ మత్స్యకారులు తప్పనిసరిగా కలిగి ఉండాలి

**భూమాత జీవనాడులు జీవనదులు(14 మార్చి "అంతర్జాతీయ నదుల సంరక్షణ చర్యల దినం" సందర్భంగా)**

భూగ్రహ జీవనాడులుగా జీవనదులు భూమాత ఉపరితలంపై నిరంతరం పారుతూనే ఉన్నాయి. నదులు ప్రవహించే జలాలు మాత్రమే కాదు, భూమండల గుండె సవ్వడులు. ఈ పుణ్య నదులు ధరణికే ప్రాణమిచ్చే వరాలు. పృథ్వీపై నెలకొన్న సహజ నదులు దేవుడిచ్చిన అపూర్వ వరప్రసాదాలు. జీవనదులు బిలియన్ల మానవాళికే కాదు సకల జీవకోటికి అవసరాలకు తాగు నీటిని, ఆహారాన్ని, జీవనోపాధులను కల్పిస్తున్నాయి. నదీ తీరాలు మానవ వికాస కేంద్రాలు, ఆవాస క్షేత్రాలు. ప్రపంచవ్యాప్త జీవవైవిధ్య పునరుద్ధరణతో పాటు సంరక్షణ భాద్యతలను తీసుకుంటున్నాయి. సువిశాల భారత దేశ పుణ్య భూమిపై ప్రవహిస్తున్న గంగా, గోదారి, యమున, నర్మద, సింధు, మహానది, కావేరి లాంటి జీవనదులు దేవతలుగా పూజించబడుతున్నాయి. నదీ జలాల ప్రాధాన్యం:ఏ దేశంలోనైనా నదులు జీవకోటికి తాగు నీటిని ఇవ్వడమే కాకుండా వ్యవసాయం, పరిశ్రమలు, ఉపరితల రవాణా రంగాలకు ఊపిరిగా నిలుస్తున్నాయి. నీటి ప్రాధాన్యాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఇటీవల 'జల శక్తి మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేసి పలు నదీ పరిరక్షణ చర్యలను తీసుకుంటున్నాయి. గత ఐదు దశాబ్దాలుగా మంచి నీటి వనరుల్లో జీవించే జీవరాశుల్లో దాదాపు 83 శాతం వరకు కనుమరుగా అయ్యాయని తెలుస్తున్నది. నేటి డిజిటల్ యుగంలో మారుతున్న జీవనశైలి, జీవన విలువల నడుమ నదుల పరిరక్షణ యజ్ఞానికి అనేక అవాంతరాలు ఎదురవుతున్నాయి. నదీ జలాల కాలుష్యం, పారిశ్రామిక వ్యర్థాల తలనొప్పి, నదీ జలాల దుర్వినియోగం, అర్థరహిత డ్యామ్‌ల నిర్మాణం, జలాల అక్రమ తరలింపు, వాతావరణ ప్రతికూల మార్పులు, స్వార్థానికి నదీమతల్లిని వెన్నుపోటు పొడవడం, అక్రమ



మైనింగ్, అడవుల నరికివేత, ఆహార అభద్రత, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం, నదీ జలాల పరిరక్షణ చట్టాల ఉల్లంఘనలు లాంటి కార్యకలాపాలతో నదులు పలుచబడడం లేదా నదీ జలాలు గరళ కేంద్రాలుగా మారడం కొనసాగుతున్నది. మన నదులు, మన భవిష్యత్తు: నదీ జలాల పరిరక్షణ, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయడానికి ప్రజా చైతన్య కార్యక్రమాల నిర్వహణకు 1997 నుంచి ప్రతి ఏట 14 మార్చిన ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం" లేదా "ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఆక్షన్ ఫర్ రివర్స్" వేడుకలను నిర్వహించడం జరుగుతున్నది. 2025 అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం ఇతివృత్తంగా "మన నదులు, మన భవిష్యత్తు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించుట జరుగుతోంది. నీటి కాలుష్య కట్టడి, నీటిని వ్యాపారంగా మార్చే ప్రైవేట్ రంగాల రెక్కలు విరవడం, నదీ జలాల దుర్వినియోగాలను అరికట్టడం, వ్యర్థాలను నదుల్లో కలుగకుండా అడ్డుకట్ట వేయడం, శుద్ధ జలాల సంరక్షణ, నదీ తీరాల దురాక్రమణలను వ్యతిరేకించడం, వాటర్ షెడ్ నిర్మాణాలు చేపట్టడం, నదుల జీవవైవిధ్యాలను కాపాడడం లాంటి చర్యలు తీసుకోవడం ద్వారా నదుల పునరుద్ధరణ జరిగి పూర్వపు శుద్ధ జలాలు తిరిగి జరజరా వాగులై, ఏరులై, నదులై నవ్వుతూ భూమిని ఒక పవిత్ర సహజ పుట్టినిల్లుగా చూసుకోవడం మనందరి కనీస కర్తవ్యం. నదుల పరిరక్షణతో సుస్థిరాభివృద్ధి ముడిపడి ఉంటుంది. ప్రపంచ మానవాళి ఐక్యతతో మానవ హారం పడితేనే నదుల పునర్వైభవం సుసాధ్యం అవుతుంది. నదుల పరిరక్షణ అంటే మానవాళినా మనుగడను కాపాడుకోవడమే అని భావించాలి. కాలుష్య నదీ జలాలు మానవ, జీవకోటి ఉనికికే పెను ప్రమాదాలని గుర్తుంచుకోవాలి. అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం వేదికగా నదీ జలాల శుద్ధి, అక్రమ డ్యామ్‌ల నిర్మాణాలను వ్యతిరేకించడం, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు, నదుల అంశంలో పోటీల నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు లాంటివి పెద్ద ఎత్తున నిర్వహించి రాబోయే తరానికి సరైన తాగు నీటి వనరులను అమూల్య బహుమతులుగా అందిద్దాం, నదీమతల్లులకు నిత్యం ప్రణమిల్లుదాం. డా: **బుర్ర మధుసూదన్ రెడ్డి**

# సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యకు బీసీ హక్కుల సాధన సమితి ఆత్మీయ సన్మానం

**నల్గొండ జిల్లా, మార్చ్ 13** ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఎన్నికైన నెల్లికంటి సత్యానికి బీసీ హక్కుల సాధన సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా బాధ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సత్కార కార్యక్రమానికి హాజరైన బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు మాట్లాడుతూ తెలంగాణలో ఉద్య మాల కేంద్రమైన నల్లగొండ జిల్లా పార్టీ కార్య దర్శి కి ఎమ్మెల్సీ గా అవకాశాన్ని పార్టీ కల్పిం చడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ..... ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమానికి ఊతం లభిం వచ్చే సూచనలు కల్పిస్తున్నాయని, ఇప్పటికే క మ్యూనిస్టు పార్టీకి శాసనమండలితో పాటు శాస నసభలో ప్రజా సమస్యలపై గళం వినిపించే అవకాశం ఇచ్చిన



ప్రజలకు ఆయన ధన్య వాదాలు తెలియజేశారు. త్వరలో రానున్న స్థాని క సంస్థలో ఎన్నికల్లో కూడా ఎక్కువ స్థానాల్లో లని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే వారిని ప్రజలు ఎన్నుకోవాలని గ్రామీణ ప్రాంతాలు సత్వరం అభివృద్ధి చెందాలంటే కమ్యూనిస్టులనే గెలిపి ంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో బీసీ హక్కుల సాదన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్లెం కృష్ణ రాష్ట్రసహాయకార్యదర్శిలొడంగి శ్రవణ్ ఉన్నారు

# గ్రూప్ 2 లో 70 వ ర్యాంకు సాధించిన నిఖిల్ రెడ్డి ని సన్మానించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్/సైదాపూర్, మార్చి 13** సైదాపూర్ మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన సంత పూరి నిఖిల్ రెడ్డి గ్రూప్ 2లో 70 ర్యాంకు సాధించడంతో గురువారం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హుజురాబాద్ పట్టణంలోని బృందావన్ కాలనీలో నివాసముంటున్న నిఖిల్ రెడ్డిని కలిసి అభినందించి, సన్మానించారు. అలాగే కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నిఖిల్ రెడ్డి హుజురాబాద్ పట్టణంలో ప్రాథమిక విద్యను, పై చదువుల కోసం హైదరాబాదులో విద్యాభ్యాసాన్ని పూర్తిచేసుకుని, గతంలో గ్రూప్ 4 పరీక్షల్లో ఏడవ ర్యాంకు సాధించారని తెలిపారు. ప్రస్తుతం కరీంనగర్ డిటిఓ కార్యాలయంలో ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న నిఖిల్ రెడ్డి, తాజాగా గ్రూప్ 2లో 70 వ ర్యాంకు సాధించడం హర్షనీ యమన్నారు.



భవిష్యత్తులో గ్రూప్ 1 సాధించాలనే సంకల్పం నిఖిల్ రెడ్డికి ఉందని, అందులో కూడా విజయం సాధించి మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు బిజెపి సీనియర్ నాయకులు తిప్ప బత్తిని రాజు పోతుల సంజీవ్ బొరగాల సారయ్య సబ్బని రమేష్ గంట సంపత్ గుడిపాటి కొం డారెడ్డి హృతిక్ మోతే మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ ను కలిసిన ఎంఐఎం నాయకులు

**కరీంనగర్, మార్చి 13** కరీంనగర్ జిల్లా నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన గౌస్ఆలం ను, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ కార్పొరేటర్లు కలిసి జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పూల బొకే అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖకు తమ పార్టీ ద్వారా సహాయ సహకారాలను అందిస్తామని గులాం అహ్మద్ చెప్పారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా హలీం స్టాల్స్, హోటల్లు, రెస్టారెంట్లు, మిల్క్ హౌస్ లు, ఐస్ క్రీమ్ పార్లర్ లు, టీ స్టాల్స్, ఫ్రూట్ మార్కెట్ వెజిటేబుల్ మార్కెట్ కిరాణా షాపులు వంటివి రాత్రి వేళల్లో తెరిచి ఉంచేలా చొరవ తీసుకోవాలని సిపిని కోరారు. ఇఫ్తార్ వేళలో



ట్రాఫిక్ పోలీసుల తనిఖీల నుంచి మినహాయింపు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై సిపి సానుకూలంగా స్పందించినట్లు గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ ఎంఐఎం నాయకులు బర్కత్ అలీ హాఫ్ ఇజ్ సయ్యద్ ఖాద్రి సమరుద్దీన్ ఇబ్రహీం శర్ఫుద్దీన్, అఖీల్ ఫిరోజ్, అలిబాబా, అజర్, మాజిద్ హుస్సేన్, వాజిద్ అలీ, అంజద్ ఖాన్, సాజిద్, కాజం ఖాన్, సమీ, యఖుబ్, అబ్దుల్లా ఖాన్, సుల్తాన్ మీర్జా, అమాన్ తదితరులు పాల్గొన్నారు

# యువ వికాసం కాదు... మరో మోసం

- నిరుద్యోగ భృతి హామీ అమలు ఏమైంది ?
- ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయ్
- నిరుద్యోగ యువతకు రాహుల్ గాంధీ సమాధానం
- పట్టభద్రుల ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి

**రామచంద్రాపురం :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి, తీరా గద్దెనెక్కాక మోసం చేశారని ఉమ్మడి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి మండిపడ్డారు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని దగా చేశారని ఆయన విమర్శించారు. గురువారం ఈ మేరకు బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ... గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు



యువవికాసం పేరుతో మరో మోసానికి తెరతీసిందని ఆరోపించారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై రాహుల్ గాంధీ తెలంగాణ నిరుద్యోగ యువతకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు ప్రియాక గాంధీ, రాహుల్ గాంధీ అశోక్‌నగర్ ప్రాంతంలో యూత్ డిక్లరేషన్‌ను ప్రకటించారన్నారు. జాబ్ క్యాలెండర్ పెడుతామని చెప్పినట్లు గుర్తు చేశారు. నిరుద్యోగులకు 4వేల భృతి ఇస్తామని, ఇలా ఎన్నో అనేక హామీలు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్నా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. ఇప్పటి వరకు జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదని మండిపడ్డారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వకపోవడంతో కోర్టు మెట్లు ఎక్కాల్సి రావాల్సి రావడం సిగ్గుచేటని విమర్శించారు. ఇకనైనా ఇచ్చిన హామీల అమలు చేయాలని లేదంటే నిరుద్యోగులు, ఉద్యోగులు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు..

# ఛత్తీస్‌ఘడ్‌లో మావోలకు ఎదురుదెబ్బ

## పోలీసులకు లొంగిపోయిన 17మంది మావోలు

**బీజాపూర్,మార్చి13:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 17మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 9మందిపై రూ.24లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. సీఆర్‌పీఎఫ్ పోలీసుల ఎదుట లొంగిపోయిన వారిలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు దినేష్ మొడియం (36), అతడి భార్య జ్యోతి తాటి అలియాస్ కళా మొడియం (32) ఉన్నట్లు తెలిపారు. దినేష్ తలపై రూ.8లక్షలు, జ్యోతిపై రూ.5లక్షల చొప్పున రివార్డు ఉన్నట్లు బీజాపూర్ సీనియర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. అలాగే, ఏరియా కమిటీ సభ్యులు దుడ్ల కరంపై రూ.5లక్షలు, మరో ఆరుగురి తలలపై రూ.లక్ష చొప్పున రివార్డు ఉందన్నారు. వీరందరూ గంగలూరు ఏరియా కమిటీలో వివిధ హోదాల్లో చురుగ్గా ఉన్నవారేనన్నారు. వీరి లొంగుబాటు వెనుక డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డు, బస్తర్గ ÷టైర్స్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, సీఆర్‌పీఎఫ్, కోబ్రా దళాలు కీలక పాత్ర పోషించినట్లు ఎస్పీ వివరించారు. సైద్ధాంతిక లోపాలు, అమాయక గిరిజనుల పట్ల కొందరు సీనియర్లు దోపిడీకి పాల్పడటం వంటి చర్యలతో కలత చెందడం, భద్రతా బలగాల ప్రభావం పెరిగిన నేపథ్యంలో వీరంతా లొంగిపోయినట్లు బీజాపూర్ సీనియర్ ఎస్పీ తెలిపారు. అలాగే, గ్రామాల్లో అభివృద్ధి కోసం తాము చేపట్టిన నియా నెల్లనార్' (యువర్ గుడ్ విలేజ్) అనే పథకం పట్ల ఆకర్షితులయ్యారన్నారు.

# వాకింగ్ బూట్‌తో రాహుల్ ద్రావిడ్ ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్న ఆర్ఆర్ కోచ్.





జైపూర్: రాజస్థాన్ రాయల్స్ కోచ్ రాహుల్ ద్రావిడ్ గాయపడ్డ విషయం తెలిసిందే. ఈ యేటి ఐపీఎల్ సీజన్ ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభంకానున్న నేపథ్యంలో.. అతను ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్నాడు. అయితే ఎడమ కాలుకు .. మెడికల్ వాకింగ్ బూట్ వేసుకుని అతను గ్రౌండ్‌కు వచ్చాడు. జైపూర్‌లో జరుగుతున్న ట్రైనింగ్ క్యాంపుకు.. వాకింగ్ బూట్‌తోనే వచ్చాడు. వారం క్రితం బెంగుళూరులో క్లబ్ క్రికెట్ ఆడుతున్న సమయంలో రాహుల్ ద్రావిడ్ గాయపడ్డాడు. రాజస్థాన్ రాయల్స్ రాహుల్ ద్రావిడ్‌కు చెందిన వీడియోను పోస్టు చేసింది. ద్రావిడ్ త్వరగా కోలుకుంటున్నట్లు ఆ పోస్టులో చెప్పారు.ఎడమ కాలుకు వాకింగ్ బూట్ ఉన్నా.. ద్రావిడ్ మాత్రం చురుకుగా ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్నాడు. ఆ జట్టు క్రికెటర్లతో హ్యాండ్ షేక్ చేశడు. కొందరు ఆటగాళ్లతో డిస్కషన్ చేశాడు. రియాన్ పరాగ్, యశస్వి జైస్వాల్‌తో ముచ్చటించాడు. బుధవారం జరిగిన శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా వీక్షించాడు ద్రావిడ్. సోషల్ మీడియా యూజర్లు ద్రావిడ్ కమిట్‌మెంట్‌ను మెచ్చుకున్నారు.టీమిండియా మాజీ క్రికెటర్, హెచ్ కోచ్ ద్రావిడ్.. ఫిబ్రవరి 22వ తేదీన జరిగిన కేఎస్సీఏ గ్రూప్ 1 విజిన్ లీగ్ మ్యాచ్‌లో ఆడాడు. ఆ మ్యాచ్‌లో అతని కుమారుడు అన్వయ్‌తో కలిసి అతను ఫీల్డ్‌లోకి దిగాడు. విజయ క్రికెట్ క్లబ్ తరపున అతను 50 ఓవర్ల మ్యాచ్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో ద్రావిడ్ 6వ స్థానంలో బ్యాటింగ్ చేశాడు. 8 బంతుల్లో 10 రన్స్ చేశాడు. ద్రావిడ్, అన్వయ్ అయిదో వికెట్‌కు 17 రన్స్ జోడించారు. ఆ తర్వాత మరో సారి రెండవ మ్యాచ్ ఆడుతున్న సమయంలో ద్రావిడ్ గాయపడ్డాడు. కుమారుడు అన్వయ్‌తో కలిసి క్రీజ్‌లో ఉన్నప్పుడే ద్రావిడ్ కాలికి గాయమైంది.

# ఐపీఎల్‌లో ఆడేందుకు మిచెల్ మార్ష్‌కు గ్రీన్ సిగ్నల్..!




కేవలం బ్యాట్స్‌మెన్‌గా లక్నో తరఫున బరిలోకి..!ఐపీఎల్-2025 సీజన్‌లో ఆడేందుకు ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ అనుమతి లభించింది. అయితే, కేవలం బ్యాట్స్‌మెన్‌గా మాత్రమే ఆడనున్నాడు. ఈ సీజన్‌లో మిచెల్ మార్ష్ లక్నో సూపర్‌జెయింట్స్ తరఫున బరిలోకి దిగనున్నాడు. ఇప్పటి వరకు ఐపీఎల్‌లో ఆడుతాడా? లేదా? అన్నది అనుమానాస్పదంగా ఉండగా.. నిపుణులతో చర్చించిన తర్వాత లక్నో జట్టు తరఫున ఆడేందుకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లుగా ఓ నివేదిక పేర్కొంది. రీహాబిలిటేషన్, వైద్య పరీక్షల అనంతరం ఈ ఆల్‌రౌండర్‌కు షరతులతో కూడిన అనుమతి వచ్చింది. అతను బౌలింగ్ చేయొద్దని.. ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో వీపుపై ఎక్కువగా ఒత్తిడిపడకుండా చూసుకోవాలని స్పెషలిస్ట్ అడ్వైజ్ ఇచ్చాడు.ఈ క్రమంలో మిచెల్ మార్ష్ కేవలం లక్నో సూపర్‌జెయింట్స్‌కు ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా మాత్రమే ఆడనున్నాడు. మార్ష్ చాంపియన్స్ ట్రోఫీ జట్టులో ఈ ఆల్‌రౌండర్ లేకపోవడంతో ఆ లోటు కనిపించింది. గత కొంతకాలంగా పరిమిత ఓవర్ల క్రికెటర్‌లో మార్ష్ కీలక సభ్యుడిగా కొనసాగుతున్నాడు. మార్ష్ బ్యాటింగ్, బౌలింగ్‌లో ఇబ్బందుపడుతున్న నేపథ్యంలో భారత్‌తో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ చివరి మ్యాచ్‌లో తుది జట్టు నుంచి తప్పించారు. అతని స్థానంలో బ్యూ వెబ్‌స్టర్‌కు చోటు కల్పించారు. మిచెల్ మార్ష్ జనవరిలో జరిగిన బిగ్ బాష్ లీగ్‌లో కేవలం ఒక మ్యాచ్ మాత్రమే ఆడాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి దూరంగా ఉన్నాడు. తాజాగా ఐపీఎల్‌లో ఆడేందుకు గ్రీన్ సిగ్నల్ లభించింది.

# గంభీర్ ముందుగానే.. భారత ‘ఏ’ జట్టుతో ఇంగ్లండ్‌కు



**ఢిల్లీ :** ఈ ఏడాది జూన్ నుంచి ఇంగ్లండ్‌తో జరుగబోయే ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం టీమ్ఇండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్.. ప్రధాన జట్టు కంటే ముందే ఆ దేశానికి వెళ్లడానికి ఆసక్తి చూపుతున్నాడు. ప్రధాన ఆటగాళ్లంతా ఐపీఎల్‌తో బిజీగా గడిపే సమయంలో భారత ‘ఏ’ జట్టు ఇంగ్లండ్‌కు వెళ్లనుండగా.. ఆ జట్టుతో కలిసి గంభీర్ వెళ్లాలని భావిస్తున్నట్టు సమాచారం. ముందే వెళ్లడం వల్ల రిజర్వ్ బెంచ్‌ను మరింత బలోపేతం చేసుకోవచ్చునని, ఎవరి సత్తా ఏమిటో తెలుసుకునేందుకు ఇదొక చక్కటి అవకాశమని గంభీర్ అనుకుంటున్నాడు.ఈ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం టీమ్ఇండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్.. ప్రధాన జట్టు కంటే ముందే ఆ దేశానికి వెళ్లడానికి ఆసక్తి చూపుతున్నాడు. ప్రధాన ఆటగాళ్లంతా ఐపీఎల్‌తో బిజీగా గడిపే సమయంలో భారత ‘ఏ’ జట్టు ఇంగ్లండ్‌కు వెళ్లనుండగా.. ఆ జట్టుతో కలిసి గంభీర్ వెళ్లాలని భావిస్తున్నట్టు సమాచారం.ఇదే విషయాన్ని అతడు ఆస్ట్రేలియా పర్యటన నుంచి వచ్చిన వెంటనే బీసీసీఐతో జరిగిన సమావేశంలో చర్చించినట్టు బోర్డు ప్రతినిధి ఒకరు తెలిపారు. ఒకవేళ గంభీర్ గనక భారత ‘ఏ’ జట్టుతో వెళ్తే అలా వెళ్లిన తొలి హెడ్‌కోచ్‌గా నిలుస్తాడు. రవిశాస్త్రి హెడ్‌కోచ్‌గా ఉన్నప్పుడు భారత ‘ఏ’ టూర్లకు రాహుల్ ద్రవిడ్ వెంట వెళ్లేవాడు. ద్రవిడ్ కోచ్ అయ్యాక ఆ బాధ్యతలను వీవీఎస్ లక్ష్మణ్ చూసుకున్నాడు.

# ఢిల్లీని ఢీకొట్టేదెవరు?




ముంబై : దాదాపు నెల రోజులుగా క్రికెట్ అభిమానులను విశేషంగా అలరిస్తున్న మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 3వ సీజన్ ముగింపు దశకు చేరుకుంది. ఈ మెగా టోర్నీలో మిగిలిఉంది ఇక రెండు మ్యాచ్‌లే. లీగ్ దశ మంగళవారమే ముగియగా 5 విజయాలతో టేబుల్ టాపర్‌గా ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా మూడోసారి ఫైనల్ చేరింది. ఇక తొలి ఎడిషన్ విన్నర్ ముంబై ఇండియన్స్.. మూడోసారి ఎలిమినేటర్ పోరుకు సిద్ధమైంది. తొలి రెండు సీజన్లలో ఘోరంగా విఫలమైనప్పటికీ సారథ్య మార్పుతో గుజరాత్ జెయింట్స్ తొలిసారిగా నాకౌట్ దశకు అర్హత సాధించింది. గురువారం ముంబైలోని బ్రబౌర్న్ స్టేడియం వేదికగా ముంబై-గుజరాత్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన విజేత.. ఈనెల 15న ఇదే వేదికపై ఢిల్లీతో జరిగే ఫైనల్‌లో అమీతుమీ తేల్చుకోనుంది.ఫేవరైట్‌గా ముంబై2024లో ఆడిన 8 మ్యాచ్‌లలో ఐదు మ్యాచ్‌లను గెలుచుకున్న ముంబై.. ఈ సీజన్‌లో గుజరాత్‌తో తలపడ్డ రెండు మ్యాచ్‌లలోనూ విజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్ పరంగా గుజరాత్ కంటే ముంబై మెరుగ్గానే ఉంది. ఈ సీజన్‌లో టాప్ స్కోరర్‌గా ఉన్న సీవర్ బ్రంట్.. 8 మ్యాచ్‌లలో ఏకంగా 69.33 సగటుతో 416 పరుగులు చేసింది. ఆల్‌రౌండర్ హీలి మాథ్యూస్.. బ్యాట్‌తో 227 పరుగులు సాధించడమే గాక బంతితో 14 వికెట్లు పడగొట్టి టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉంది. హర్మన్‌ప్రీత్ ఆరంభ మ్యాచ్‌లలో విఫలమైనా గత నాలుగు మ్యాచ్‌ల నుంచి నిలకడగా ఆడుతూ ఫామ్‌లోనే ఉంది. ఇక స్పిన్ ఆల్‌రౌండర్ అమెలియా కెర్ 14 వికెట్ల పడగొట్టడంతో పాటు బ్యాట్‌తోనూ విలువైన పరుగులు చేస్తోంది. ఎలిమినేటర్ పోరులోనూ ముంబై ఈ నలుగురు మరోసారి సత్తా చాటుతారని ఆశిస్తోంది. తొలి ఎడిషన్‌లో ఫైనల్ చేరడమే గాక కప్పు కొట్టిన ముంబై.. రెండో సీజన్‌లో బెంగళూరు చేతిలో ఓడిపోయింది.ఆ ముగ్గురిపైనే జెయింట్స్ ఆశలుబెత్ మూనీ నుంచి సారథ్య పగ్గాలు అందుకున్న గార్డ్‌నర్.. కెప్టెన్‌గా విజయవంతమైంది. జట్టు ఆటతీరును పూర్తిగా మార్చిన ఆమె.. కెప్టెన్‌గా అటు బంతితో పాటు బ్యాట్‌తోనూ సత్తా చాటుతోంది. ఎలిమినేటర్‌లోనూ ఆమె చెలరేగితే ముంబైకి తిప్పలు తప్పవు. ఫల్మలి మెరుపులు మెరిపిస్తుండగా లిచ్‌ఫిల్డ్,డాటిన్‌వంటి ప్లేయర్లుగుజరాత్‌సొంతం.

# తొలి రౌండ్‌లోనే సింధు ఔట్



ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ చాంప్‌బర్మింగ్‌హామ్: ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప్స్ లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధుకు భారీ షాక్ తగిలింది. గాయం తర్వాత కోలుకుని బరిలోకి దిగిన ఈ డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్.. తొలి రౌండ్‌లోనే నిష్క్రమించి నిరాశపరిచింది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ మొదటి రౌండ్‌లో సింధు 21-19, 13-21, 13-21తో కొరియా అమ్మాయి కిమ్ గ యున్ చేతిలో ఓటమిపాలైంది. తొలి గేమ్‌లో 20-12తో తిరుగులేని ఆధిక్యంలో ఉన్న సింధు.. ఆ తర్వాత కిమ్ అనూహ్య పోరాటంతో వెనుకడుగు వేసింది. తొలి గేమ్ ఆఖర్లో పుంజుకున్న కిమ్.. వరుసగా రెండు గేమ్‌లు గెలుచుకుని సింధును ఇంటికి పంపించింది. మిగిలిన మ్యాచ్‌ల విషయానికొస్తే.. మిక్స్‌డ్ డబుల్స్‌లో రుత్విక-రోహన్ జంట 21-10, 17-21, 24-22తో తైవాన్ జోడీ యా హాంగ్ వీ-నికోల్ చన్‌ను మట్టికరిపించి ప్రిక్వార్టర్స్‌కు అర్హత సాధించింది.21తో కొరియా అమ్మాయి కిమ్ గ యున్ మహిళల డబుల్స్‌లో గాయత్రి-త్రిసా 21-17, 21-13తో సుంగ్ షువా యున్- చెన్ సు యు (తైవాన్)ను చిత్తు చేశారు. వరుసగా రెండు గేమ్‌లు పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ద్వయం 20-22, 18-21తో డానియల్ లడ్‌గార్డ్, మాడ్స్ వెడ్‌గార్డ్ జోడీ చేతిలో ఓటమిపాలైంది. దీంతో లీగ్ దశలోనే సాత్విక్, చిరాగ్ పోరాటం ముగిసినట్లయ్యింది.

# నష్టాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 74వేల పాయింట్లకు పడిపోయింది. ప్రధాన బెంచ్‌మార్క్ సూచీలన్నీ ప్రారంభంలోనే లాభాలను కోల్పోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే.. సెన్సెక్స్ 74,392.54 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,401.11 గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 73,770.59 పాయింట్లకు చేరింది. చివరకు 200.85 పాయింట్ల నష్టంతో 73,828.91 వద్ద ముగిసింది. నిఫ్టీ 73.30 తగ్గి.. 22,397.20 పాయింట్ల వద్ద స్థిరపడింది.దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 74వేల పాయింట్లకు పడిపోయింది. ప్రధాన బెంచ్‌మార్క్ సూచీలన్నీ ప్రారంభంలోనే లాభాలను కోల్పోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే.. సెన్సెక్స్ 74,392.54 పాయింట్ల వద్ద ప్రారంభమైంది.దాదాపు 1,463 షేర్లు పెరగ్గా.. 2,348 షేర్లు పతనమైంది. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, హీరో మోటోకార్ప్, ఇండస్ఇండ్ బ్యాంక్, హిందాల్కో ఇండస్ట్రీస్ నష్టపోయాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, సిప్లా, ఎన్‌టీపీసీ లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం తగ్గాయి. రంగాల వారీగా చూస్తే ఆటో, ఐటీ, మెటల్, మీడియా, రియాల్టీ 0.5శాతం నుంచి ఒకశాతం పతనం కాగా.. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 0.5 శాతం పెరిగాయి.

# గిల్ కు ఐసిసి అవార్డ్.. యువ బ్యాటర్ నయా రికార్డు !




టీమిండియా యువ బ్యాట్స్‌మన్, స్టార్ ఓపెనర్ శుభ్‌మాన్ గిల్ ఐసిసి నుండి ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ఈరోజు ఫిబ్రవరి నెలకు “ఐసిసి పురుషుల ప్లేయర్ ఆఫ్ ది మంత్’ను ప్రకటించింది. ఐసిసి ప్రకటించిన ఫిబ్రవరి నెలలో ఐసిసి ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గిల్ గెలుచుకున్నాడు.గిల్ తో పాటు, ఆసీస్ ఆటగాడు స్టీవ్ స్మిత్, న్యూజిలాండ్ ఆటగాడు గ్లెన్ ఫిలిప్స్ కూడా ఫిబ్రవరి నెల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు కోసం పోటీ పడ్డారు. అయితే, గిల్ అత్యధిక ఓట్లతో అవార్డును గెలుచుకున్నాడు.దీంతో అత్యధికసార్లు ఈ అవార్డును అందుకున్న భారత క్రికెటర్‌గా గిల్ రికార్డు సృష్టించాడు. గిల్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలుచుకోవడం ఇది మూడోసారి. గిల్ ఈ అవార్డును 2023 జనవరి, సెప్టెంబర్ అందుకున్నాడు.ఫిబ్రవరిలో దుమ్మురేపిన గిల్..ఫిబ్రవరిలో ఇంగ్లాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను టీమ్ ఇండియా 3-0తో క్లీన్ స్వీప్ చేయడంలో గిల్ కీలక పాత్ర పోషించాడు. ఈ సిరీస్‌లో శుభ్‌మాన్ గిల్ ఒక సెంచరీ, రెండు అర్ధ సెంచరీలతో సహా 259 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా గిల్ మంచి ప్రదర్శన ఇచ్చాడు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై గిల్ 46 పరుగులు, బంగ్లాదేశ్‌పై సెంచరీ చేశాడు.

# యూజర్లకు బీఎస్ఎన్ఎల్ హోలీ ధమాకా ఆఫర్..! ఈ ప్లాన్స్ వ్యాలిడిటీని పెంచిన ప్రభుత్వ టెలికాం సంస్థ..!





ప్రముఖ ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్‌కు 9కోట్లకుపైగా మొబైల్ యూజర్లు ఉన్నారు. వినియోగదారులందరికీ కోసం బీఎస్ఎన్ఎల్ హోలీ ధమాకా ఆఫర్‌ని ప్రకటించింది. ఈ ఆఫర్ కింద భారీగా రీచార్జ్ ప్లాన్ల చెల్లుబాటును పెంచింది. ఇది వినియోగదారులకు ఎంతో ప్రయోజనకరం చేకూరనున్నది. ఈ ఆఫర్‌ను కంపెనీ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా ప్రకటించింది. మార్చి నెలలో యూజర్ల కోసం మరింత ఆకర్షణీయమైన ఆఫర్‌లను తీసుకురావాలని బీఎస్ఎన్ఎల్ యోచిస్తున్నది. పండుగ సీజన్‌లో వినియోగదారులకు ఉత్తమ సేవలను అందించనున్నది. ఇటీవల బీఎస్ఎన్ఎల్ సరసమైన రీచార్జ్ ప్లాన్ ద్వారా ప్రైవేట్ టెలికాం కంపెనీలకు గట్టి సవాల్ విసురుతున్నది.హోలీ ధమాకా ఆఫర్..బీఎస్ఎన్ఎల్ హోలీ సందర్భంగా యూజర్లకు రీచార్జ్ ప్లాన్స్ వాలిడిటీని పెంచింది. బీఎస్ఎన్ఎల్ రూ.2399 ప్రీపెయిడ్ ప్లాన్‌కు 30 రోజుల అదనంగా వ్యాలిడిటీని పెంచింది. గతంలో ఈ ప్లాన్ చెల్లుబాటు 395 రోజులు ఉండగా.. ప్రస్తుతం 425 రోజులకు పెంచింది. ఈ ప్లాన్‌లో భారత్ అంతటా అపరిమిత కాలింగ్ సౌకర్యం అందించనున్నది. అలాగే, ఢిల్లీ, ముంబయిలోని ఎంటీఎన్ఎల్ నెట్‌వర్క్‌లో కూడా ఉచిత కాలింగ్ అందుబాటులో ఉంటుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు ప్రతిరోజూ 2జీబీ హై స్పీడ్ డేటా, వంద ఉచిత ఎస్ఎంఎస్‌లను పొందవచ్చు. ఇది మొత్తం ప్లాన్ వ్యవధిలో మొత్తం 850 జీబీ డేటా అందుతుంది. దాంతో పాటు బీఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ బీటీవీ ఉచిత సబ్‌స్క్రిప్షన్‌తో కొన్ని ఓటీటీ యాప్‌ల యాక్సెస్ సైతం లభించనున్నది.ప్రముఖ ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్‌కు 9కోట్లకుపైగా మొబైల్ యూజర్లు ఉన్నారు. వినియోగదారులందరికీ కోసం బీఎస్ఎన్ఎల్ హోలీ ధమాకా ఆఫర్‌ని ప్రకటించింది. ఈ ఆఫర్ కింద భారీగా రీచార్జ్ ప్లాన్ల చెల్లుబాటును పెంచింది.బీఎస్ఎన్ఎల్ సరసమైన ప్లాన్లను అందించడమే కాకుండా దాని నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను కూడా బలోపేతం చేస్తోంది. 2025 ప్రథమార్థంలో భారతదేశం అంతటా ఒక లక్ష కొత్త 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేయాలని కంపెనీ యోచిస్తోంది. గత సంవత్సరం బీఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా 65వేల కంటే ఎక్కువ 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేసింది. మిగతా టవర్లు రాబోయే నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. దాంతో వినియోగదారులకు మెరుగైన నెట్‌వర్క్ కనెక్టివిటీని అందించనున్నాయి.

# వోక్సెన్ విశ్వవిద్యాలయంతో చేతులు కలిపిన మాజీ భారత క్రికెట్ ఐకాన్ ఎంఎస్కే ప్రసాద్




**హైదరాబాద్, :** క్రీడా విద్యలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తూ రిటైర్డ్ భారత క్రికెటర్, మాజీ బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ ఎంఎస్కే ప్రసాద్‌కు వోక్సెన్ విశ్వవిద్యాలయం ఆతిథ్యం ఇచ్చింది. ఇటీవల క్యాంపస్‌కు వచ్చిన ప్రసాద్, వోక్సెన్ స్పోర్ట్స్ అకాడమీ మౌలిక సదుపాయాలను అన్వేషించారు.వోక్సెన్ విశ్వవిద్యాలయంతో ఎంఎస్కే ప్రసాద్ అంతర్జాతీయ క్రికెట్ అకాడమీ, సిక్స్ఎస్ స్పోర్ట్స్ మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. ఈసందర్భంగా ఎంఎస్కే ప్రసాద్ మాట్లాడుతూ%%% భవిష్యత్ క్రికెట్ స్టార్లను రూపొందించడంలో నిర్మాణాత్మక శిక్షణ పాత్రను వెల్లడించారు. ఐపీఎల్ పదేళ్లకు రూ.7,000 కోట్ల విలువైన టీవీ హక్కులతో ప్రారంభమై ఇప్పుడు కేవలం ఐదు సంవత్సరాలకు రూ.50,000 కోట్లకు విస్తరించిందన్నారు. ఇది బీసీసీఐ, ఐపీఎల్ కౌన్సిల్ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. గవాస్కర్ రవిశాస్త్రి వంటి ప్రతిభావంతులను గుర్తించడంలో విశ్వవిద్యాలయ క్రీడలు కీలక పాత్ర పోషించాయన్నారుగత తరాల నుండి నేటి క్రికెట్ దృశ్యం వరకు, విజి ట్రోఫీ వంటి విశ్వవిద్యాలయ స్థాయి లీగ్‌లు అద్భుతమైన ఆటగాళ్లను తయారు చేశాయన్నారు. వోక్సెన్ విశ్వవిద్యాలయం ప్రపంచ ప్రమాణాలతో కూడిన అద్భుతమైన క్రీడా సౌకర్యాన్ని తయారు విశ్వవిద్యాలయం ప్రపంచ ప్రమాణాలతో చేయడం పట్ల సంతోషంగా వుందన్నారు. ప్రతిభను సరైన మార్గంలో పెంపొందించడానికి మనం దానిని ఉపయోగించుకోవాలన్నారు.

# సిప్‌లకు తగ్గుతున్న ఆదరణ




న్యూఢిల్లీ, మార్చి 12: ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌ల్లోకి పెట్టుబడులు గత నెల ఫిబ్రవరిలో తగ్గుముఖం పట్టాయి. గతంతో పోల్చితే 26 శాతం పడిపోయి రూ.29,303 కోట్లకే పరిమితమయ్యాయి. అంతకుముందు నెల జనవరిలో రూ.39,688 కోట్లుగా, డిసెంబర్‌లో రూ.41,156 కోట్లుగా ఉండటం గమనార్హం.స్టాక్ మార్కెట్ ఒడుదొడుకుల నడుమ స్మాల్, మిడ్‌క్యాప్ స్కీముల్లో పెట్టుబడులు క్రమేణా క్షీణిస్తున్నట్టు మార్కెట్ నిపుణులు చెప్తున్నారు. ఫిబ్రవరిలో స్మాల్‌క్యాప్‌లోకి ఇన్వెస్ట్‌మెంట్లు రూ.3,406 కోట్లుగా, మిడ్‌క్యా ప్‌లోకి రూ.3,722 కోట్లుగా ఉన్నాయి. జనవరిలో ఇవి వరుసగా రూ.2,866 కోట్లు,

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఇది ప్రభాస్ క్రేజ్ అంటే.. రీరిలీజ్‌లోను హాట్ కేకుల్లా అమ్ముడైన టిక్కెట్స్

కృష్ణంరాజు నట వారసుడిగా ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రభాస్ తన క్రేజ్‌ని అమాంతం పెంచుకుంటున్నాడు. మధ్యలో కొన్ని ఫ్లాపులు పలకరించిన తర్వాత వరసగా హిట్స్ అందుకుంటున్నాడు. బాహుబలి సినిమాతో వరల్డ్ వైడ్ గా అభిమానులను సంపాదించుకున్న ప్రభాస్.. సలార్, కల్కి సినిమాలతో సూపర్ సక్సెస్ అందుకొని తన సత్తా ఏంటో నిరూపించాడు. ఇక ప్రభాస్ తన తర్వాతి సినిమాల లైనప్ చూస్తే దుమ్ము రేపడం ఖాయం. ప్రస్తుతం మారుతితో రాజా సాబ్ అనే సినిమా చేస్తున్న ప్రభాస్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత సందీప్ రెడ్డితో 'స్పిరిట్'.. సలార్ 2, కల్కి 2 చిత్రాలలో నటించనున్నారు. ఇక ప్రభాస్ నటించిన సలార్ చిత్రం ఎంత పెద్ద హిట్టైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా భారీ యాక్షన్ డ్రామాగా రూపొంది ప్రభాస్ అభిమానులకి మంచి ఫీస్ట్ అందించింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 21న రీరిలీజ్ చేయబోతున్నారట.



ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. పది అంటే పది నిమిషాల్లో థియేటర్లో నాలుగు షో టికెట్స్ సేల్ కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. హైదరాబాద్ సిటీలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ థియేటర్లలో సుదర్శన్ హాలులో సలార్ చిత్రం రీరిలీజ్ అవుతుంది. ఈ థియేటర్‌లో సినిమా చూడడం ఒక అనుభూతి మాదిరిగా ఉంటుంది. అందులో ప్రభాస్ సినిమా చూస్తే ఆ థ్రిల్లే వేరు. అందుకే జనాలు సలార్ సినిమా రీరిలీజ్ చూసేందుకు ఎగబడుతున్నారు. ఈ సినిమా కలెక్షన్స్ విషయంలో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయడం ఖాయం అంటున్నారు. ప్రస్తుతం ప్రభాస్ రెండు పడవల మీద ప్రయాణం చేస్తున్న విషయం తెలిసిందే . ఒక వైపు మారుతి దర్శకత్వం వహిస్తున్న 'ది రాజా సాబ్' చిత్రీకరణలో పాల్గొంటూనే మరొక వైపు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఫౌజీ షూటింగ్ పూర్తి చేస్తున్నాడు. కొన్ని రో జులు ఒక సినిమా ఇంకొన్ని రోజులు వేరే సిని మా చేస్తున్నాడు. ఇవి రెండు పూర్తయ్యాక సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' సిని మా చేయనున్నట్టు తెలుస్తుంది. అయితే స్పిరిట్ సినిమా చేసే సమయంలో సందీప్ పూ ర్తిగా ప్రభాస్‌ని లాక్ చేయనున్నాడు. ఇక ఈ మూవీ తర్వాతే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్' సీక్వెల్, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ చేయనున్నాడని అంటున్నారు.

# తెలుగువారికి నన్ను దగ్గర చేసిన చిత్రం 'యుగానికి ఒక్కడు' : కార్తీ

తమిళ నటుడు కార్తీ నటించిన క్లాసిక్ చిత్రాలలో 'యుగానికి ఒక్కడు' (తమిళంలో 'ఆయిరత్తిల్ ఒరువన్') ఒకటి. సెల్వరాఘవన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని డ్రీమ్ వ్యాలీ కార్పొరేషన్ బ్యానర్‌పై ఆర్. రవీంద్రన్ నిర్మించారు. కార్తీ, రీమా సేన్, ఆండ్రియా జెరెమయ్యా ప్రధాన పాత్రల్లో నటించారు. హిస్టర్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా వచ్చిన ఈ చిత్రం 2010లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో సూపర్ హిట్ అందుకుంది. ఇక ఇదే సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నటుడు కార్తీ. అయితే ఇదే సినిమాను దాదాపు 15 ఏండ్ల సంవత్సరాల తర్వాత మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. మార్చి 14న ఈ చిత్రం రీ రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా రీ రిలీజ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడు కార్తీ. ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. నన్ను




తెలుగువారికి దగ్గర చేసిన చిత్రం యుగానికి ఒక్కడు. నేను ఎన్నో సినిమాలు చేసిన కూడా యుగానికి ఒక్కడు చిత్రం నా కెరీర్‌లో టాప్‌లో ఉంటుంది. దాదాపు 3 ఏండ్లు పగలు రాత్రి కష్టపడి చేసిన సినిమా అది. ఇది బాక్సాఫీస్ ట్రెండ్ సెట్టర్. ఈ మూవీ మ్యూజిక్ పరంగా కావచ్చు, సౌండ్ ఎఫెక్ట్స్, విజువల్ ఎఫెక్ట్స్ ఇలా అన్ని విభాగాలలో సత్తా చాటింది. ఈ సినిమాలో వచ్చిన ఎవర్రా మీరంతా అనే డైలాగ్ ప్రస్తుతం ఒక ట్యాగ్‌లైన్‌గా మారిపోయింది. అందరూ థియేటర్‌కి వెళ్లి సినిమాను ఎంజాయ్ చేయడంటూ కార్తీ చెప్పుకోచ్చాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 1279 14వ శతాబ్దం, మరియు 2010 మూడు వేర్వేరు కాలాల్లో జరిగే కథను చూపిస్తుంది. కథ ప్రధానంగా చోళ సామ్రాజ్యం చుట్టూ తిరుగుతుంది. 1279లో చోళ రాజు తన రాజ్యాన్ని ప్రజలను, సంపదను పాండ్యుల నుంచి కాపాడేందుకు తన కుమారుడిని తన ప్రజలను రహస్య స్థలానికి పంపిస్తాడు. అయితే కనిపించకుండా పోయిన చోళుల జాడని వెతకడానికి కార్తీతో పాటు శాస్త్రవేత్తలు పాండ్య వంశానికి చెందినవారు ఒక ప్రమాదకరమైన ప్రయాణం చేపడతారు. అయితే వీరు వెళ్లే క్రమంలో ఎదురైన ప్రమాదాలు ఏంటి. తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# నా సినిమా సేఫ్.. కోర్ట్ సినిమా సక్సెస్‌పై 'హిట్ 3' దర్శకుడి పోస్ట్

'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' సినిమా నచ్చకపోతే నా హిట్ 3 సినిమాకు రాకండంటూ స్టార్ హీరో నాని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయంపై ఆసక్తికర పోస్ట్ పెట్టాడు హిట్ 3 దర్శకుడు శైలేష్ కొలను. అగ్ర కథానాయకుడు నాని సమర్పణలో వచ్చిన తాజా చిత్రం 'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. ఈ సినిమాకు రామ్ జగదీశ్ దర్శకత్వం వహించగా.. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. ప్రియదర్శి, శివాజీ, సాయికుమార్, రోహిణి, హర్ష వర్ధన్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. యదార్థ సంఘటనల ఆధారంగా రాబోతున్న ఈ చిత్రం మార్చి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం పెయిడ్ ప్రీమియర్స్‌ని ప్రదర్శించగా.. ఈ షోలు మంచి పాజిటివ్ టాక్ ని తెచ్చుకున్నాయి. అయితే కోర్ట్ సినిమా హిట్టవ్వడంతో తన సినిమా సేఫ్ అంటూ పోస్ట్






పెట్టాడు హిట్ 3 దర్శకుడు శైలేష్ కొలను. నా సినిమా హిట్ 3 సేఫ్. కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ అనే చిత్రం భావోద్వేగంతో కూడిన ఒక అద్భుతమైన సినిమా. ఇది తప్పకుండా ఇది. ఈ సినిమా విజయం సాధించినందుకు చిత్రబృందానికి అభినందనలు. ప్రియదర్శి కెరీర్‌లో మరో మైలురాయి చిత్రం. ఇక నా సినిమా పనులు చూసుకోవడానికి ఎడిట్ రూమ్‌కి వెళుతున్నా. దయచేసి అందరు కోర్ట్ సినిమా చూడండంటూ శైలేష్ రాసుకోచ్చాడు. దీనికి ప్రభాస్ మిర్చి సినిమాలోని నా ఫ్యామిలీ సేఫ్ అనే మీమ్ టెంప్లెట్‌ను జోడించాడు

# వెండితెరపైనే కాదు బుల్లితెరపై కూడా సెన్సేషన్ క్రియేట్ చేసిన సంక్రాంతికి వస్తున్నాం..టీఆర్పీ అదిరిపోయింది..!

విక్టరీ హీరో వెంకటేష్ చిత్రాలని కుటుంబంతో కలిసి చూడవచ్చు. ఆయన సినిమాలు మినిమం యావరేజ్ అయిన నడుస్తాయి. ఫ్లాప్ అనేది ఉండదు. ఈ సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం అనే మూవీతో పలకరించాడు. ఈ సినిమా టాలీవుడ్ లో రీజనల్ హిట్ అయ్యింది. మళ్ళీ చాలా కాలం తర్వాత తెలుగులో ఓ సినిమా రికార్డు రన్ ని అందుకొని అందరిని ఆశ్చర్యపరచచింది. సినిమాకి తొలి షో నుండి హిట్ టాక్ దక్కడంతో ఫ్యామిలీ ఆడియెన్స్ టికెట్స్ కోసం క్యూ లైన్‌లో పడిగాపులు గాసారు. ఇలా వెండితెరపై సెన్సేషనల్ హిట్ అయ్యి 300 కోట్లకి పైగా గ్రాస్ ని అందుకుంది ఈ చిత్రం. తెలుగులో ఏ సినిమా కూడా అందుకోని మాసివ్ రన్ ఈ సినిమా అందుకోవడం విశేషం. ఇక థియేటర్ తర్వాత ఈ సినిమా ఓటీటీ, బుల్లితెరకి వచ్చేసింది. సుమారు నెలన్నర పాటు ఆపి అపుడు నేరుగా ఓటిటి సహా స్మాల్ స్క్రీన్ పై కూడా సంక్రాంతికి



వస్తున్నాం చిత్రం వచ్చేసింది. సినిమా బుల్లి తెరపైనా రికార్డ్ సొంతం చేసుకుంది. ఈ మధ్య కాలంలో ఓటీటీ స్ట్రీమింగ్ అయిన చాలా రోజుల తర్వాత బుల్లి తెరపై సందడి చేస్తున్నాయి. కానీ సంక్రాంతికి వస్తున్నాం సినిమాను ఓటీటీ స్ట్రీమింగ్ కంటే ముందే జీ తెలుగు వరల్డ్ ప్రీమియర్ టెలికాస్ట్ చేయడంతో ఈ సినిమా 18.1 రేటింగ్ సాధించి రికార్డ్ కొట్టింది. కరోనా సమయంలో ఓటీటీలు ఎక్కువ కావడంతో టీఆర్పీ 10 రీచ్ కావడమే చాలా కష్టంగా ఉండేది. గత ఐదేళ్ల కాలంలో పవన్ కళ్యాణ్ వకీల్ సాబ్ సాధించిన 19.12 టీఆర్పీ నెం.1 గా ఉండగా, ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం సినిమా 18.1 టీఆర్పీ నమోదు చేసి రెండవ స్థానంలో నిలిచింది. గత రెండేళ్లలో చూస్తే సంక్రాంతికి వస్తున్నాం సినిమానే మొదటి స్థానం దక్కించుకుంది. మన తెలుగులో ఆల్ టైం హైయెస్ట్ రేటింగ్ కనుక చూస్తే అల వైకుంఠపురములో 29 కి పైగా రేటింగ్ అందుకుంది. అయితే వెండితెరపై సంచలన విజయం సాధించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఓ మోస్తరు సంచలనం సృష్టించింది కాని ఆల్ టైం రికార్డుగా నిలవలేకపోయింది . దీంతో ఫ్యాన్స్ కాస్త అప్సెట్‌లో ఉన్నారు. ఇక ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ కథానాయికలుగా నటించిన విషయం తెలిసిందే. చిత్రానికి అనీల్ రావిపూడి దర్శకత్వం వహించారు.

# రెండేండ్ల నిరీక్షణకు తెర.. ఓటీటీలోకి వచ్చేసిన అఖిల్ 'ఏజెంట్'

ప్రధాన పాత్రలో నటించిన 'ఏజెంట్' (%ూస్త్రవత్%) చిత్రం ఎట్టకేలకు ఓటీటీలోకి వచ్చేసింది. హెూలీ పండుగ కానుకగా మార్చి 14న స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించిన సోనిలివ్ ఒకరోజు ముందుగానే ఈ సినిమాను ఓటీటీలో విడుదల చేసింది. ప్రస్తుతం ఈ చిత్రం సోనీ లివ్ వేదికగా తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. అఖిల్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమాకు సురేందర్ రెడ్డి దర్శకత్వం వహించగా.. సాక్షి వైద్య కథానాయికగా నటించింది. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్రలో నటించారు. స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రం 2023 ఏప్రిల్ 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి డిజాస్టార్ అందుకుంది. ఈ సినిమా ఇచ్చిన ఎఫెక్ట్‌కి సురేందర్ రెడ్డి, అఖిల్ ఇంకో సినిమాకు కూడా సంతకం చేయలేదంటే ఆ సినిమా డిజాస్టార్ ఎంత ఇంపాక్ట్ చూపించిందో అర్థం చేసుకోవచ్చు. గతంలో ఈ సినిమా ఓటీటీ



స్ట్రీమింగ్ డేట్ ప్రకటించినప్పటికీ అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తూ వచ్చారు. ఇక గత రెండు ఏండ్లుగా ఊరిస్తున్న ఈ చిత్రం ఎట్టకేలకు ఓటీటీలోకి వచ్చేసింది. ఈ సినిమా చూద్దామనుకున్న మూవీ లవర్స్ ఆలస్యం చేయకుండా చూసేయండి మరి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రిక్కీ అలియాస్ రామకృష్ణకు (అఖిల్) స్పై అవ్వాలన్నదే జీవితాశయం. భారత గూఢచార సంస్థ 'రా'లో చేరి దేశానికి సేవ చేయాలనే ఆలోచనతో ఉంటాడు. అందుకోసం 'రా'లో చేరేందుకు మూడుసార్లు పరీక్షలు రాసి విఫలమవుతాడు. అయితే ఎలాగైనా తాను 'రా' అధికారుల దృష్టిలో పడాలని ఎథికల్ హ్యాకింగ్‌కు పాల్పడతాడు. 'రా' అధిపతి డెవిల్ అలియాస్ మహదేవ్ (మమ్ముట్టి) కంప్యూటర్‌ను హ్యాక్ చేసి ఆయన మెప్పు పొందే ప్రయత్నాలు చేస్తాడు. అయితే అవి కూడా ఫలించకపోవడంతో రిక్కీ నిరాశకు గురవుతాడు. మరోవైపు 'రా' మాజీ ఏజెంట్ ధర్మ అలియాస్ గాడ్ (డినో మోరియా) సిండికేట్‌ను ఏర్పాటు చేసుకొని శత్రుదేశాల సహాయంతో ఇండియాను నాశనం చేయాలని చూస్తుంటాడు. గాడ్ కుట్రలను ఛేదించడానికి రిక్కీని రంగంలోకి దింపుతాడు మహదేవ్. గాడ్ పన్నాగాలకు రామకృష్ణ ఎలా అడ్డుకట్ట వేశాడు ? అసలు 'రా' మాజీ ఏజెంట్ అయిన గాడ్ దేశంపై ఎందుకు ద్వేషాన్ని పెంచుకున్నాడు? ఈ వ్యవహారంలో కేంద్రమంత్రి జయకిషన్ (సంపత్‌రాజ్) పాత్ర ఏమిటి? ఈ ఆపరేషన్‌ను పూర్తి చేసే క్రమంలో రామకృష్ణకు ఎదురైన సవాళ్లేమిటన్నదే మిగతా చిత్ర కథ..


# రెండేండ్ల నిరీక్షణకు తెర.. ఓటీటీలోకి వచ్చేసిన అఖిల్ 'ఏజెంట్'

ప్రధాన పాత్రలో నటించిన 'ఏజెంట్' (%ూస్త్రవత్%) చిత్రం ఎట్టకేలకు ఓటీటీలోకి వచ్చేసింది. హెూలీ పండుగ కానుకగా మార్చి 14న స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించిన సోనిలివ్ ఒకరోజు ముందుగానే ఈ సినిమాను ఓటీటీలో విడుదల చేసింది. ప్రస్తుతం ఈ చిత్రం సోనీ లివ్ వేదికగా తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. అఖిల్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమాకు సురేందర్ రెడ్డి దర్శకత్వం వహించగా.. సాక్షి వైద్య కథానాయికగా నటించింది. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్రలో నటించారు. స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రం 2023 ఏప్రిల్ 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి డిజాస్టార్ అందుకుంది. ఈ సినిమా ఇచ్చిన ఎఫెక్ట్‌కి సురేందర్ రెడ్డి, అఖిల్ ఇంకో సినిమాకు కూడా సంతకం చేయలేదంటే ఆ సినిమా డిజాస్టార్ ఎంత ఇంపాక్ట్ చూపించిందో అర్థం చేసుకోవచ్చు. గతంలో ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ప్రకటించినప్పటికీ అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తూ వచ్చారు. ఇక గత రెండు ఏండ్లుగా ఊరిస్తున్న ఈ చిత్రం ఎట్టకేలకు ఓటీటీలోకి వచ్చేసింది. ఈ సినిమా చూద్దా







మనుకున్న మూవీ లవర్స్ ఆలస్యం చేయకుండా చూసేయండి మరి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రిక్కీ అలియాస్ రామకృష్ణకు (అఖిల్) స్పై అవ్వాలన్నదే జీవితాశయం. భారత గూఢచార సంస్థ 'రా'లో చేరి దేశానికి సేవ చేయాలనే ఆలోచనతో ఉంటాడు. అందుకోసం 'రా'లో చేరేందుకు మూడుసార్లు పరీక్షలు రాసి విఫలమవుతాడు. అయితే ఎలాగైనా తాను 'రా' అధికారుల దృష్టిలో పడాలని ఎథికల్ హ్యాకింగ్‌కు పాల్పడతాడు. 'రా' అధిపతి డెవిల్ అలియాస్ మహదేవ్ (మమ్ముట్టి) కంప్యూటర్‌ను హ్యాక్ చేసి ఆయన మెప్పు పొందే ప్రయత్నాలు చేస్తాడు. అయితే అవి కూడా ఫలించకపోవడంతో రిక్కీ నిరాశకు గురవుతాడు. మరోవైపు 'రా' మాజీ ఏజెంట్ ధర్మ అలియాస్ గాడ్ (డినో మోరియా) సిండికేట్‌ను ఏర్పాటు చేసుకొని శత్రుదేశాల సహాయంతో ఇండియాను నాశనం చేయాలని చూస్తుంటాడు. గాడ్ కుట్రలను ఛేదించడానికి రిక్కీని రంగంలోకి దింపుతాడు మహదేవ్. గాడ్ పన్నాగాలకు రామకృష్ణ ఎలా అడ్డుకట్ట వేశాడు ? అసలు 'రా' మాజీ ఏజెంట్ అయిన గాడ్ దేశంపై ఎందుకు ద్వేషాన్ని పెంచుకున్నాడు? ఈ వ్యవహారంలో కేంద్రమంత్రి జయకిషన్ (సంపత్‌రాజ్) పాత్ర ఏమిటి? ఈ ఆపరేషన్‌ను పూర్తి చేసే క్రమంలో రామకృష్ణకు ఎదురైన సవాళ్లేమిటన్నదే మిగతా చిత్ర కథ..


# చందూతో సినిమా.. రామ్ రెడీ

తండేల్‌తో సూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు చందూ మొండేటసూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు చందూ మొండేటి (%జష్ఠ్రుఅసశీశీ వీశీఅసవ్‌ఱ%). ఆయన తదుపరి సినిమాపై క్లారిటీ రావాల్సి ఉంది. తమిళ కథానాయకుడు సూర్య కోసం ఓ కథ సిద్ధం చేశారు చందూఆయన తదుపరి సినిమాపై క్లారిటీ రావాల్సి ఉంది. తమిళ కథానాయకుడు సూర్య కోసం ఓ కథ సిద్ధం చేశారు చందూ. ఇప్పటికే ఆయనకు వినిపించారు కూడా. సూర్యకు కథ నచ్చింది. అయితే సూర్య ఇప్పుడు వరుస చిత్రాలతో బిజీగా ఉండటంతో ఆ సినిమా కాస్త ఆలస్యం అవుతోంది. సూర్య డేట్లు దొరకాలంటే కొంత కాలం వేచి చూడాలి. ఈలోగా గీతా ఆర్ట్స్‌లో చందూ ఓ సినిమా ఓ సినిమా చేయబోతున్నారని టాక్ వినిపిస్తోంది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ కోసం ఓ కథని చందూ రెడీ చేస్తున్నారని సమాచారం అందుతోంది. ఇటీవల రామ్‌ని సైతం చందూ మొండేటి కలిశారని, తన ఐడియా చెప్పారని, రామ్ కూడా





చందూతో సినిమా చేయడానికి ఉత్సాహంగా ఉన్నారని ఇన్‌సైడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ సినిమానీ గీతా ఆర్ట్స్ నిర్మించే అవకాశం ఉందని తెలిసింది. ప్రస్తుతం రామ్ 'ఆంధ్రా కింగ్ తాలుకా' (వర్కింగ్ టైటిల్స్) అనే సినిమాలో నటిస్తున్నారు. ఎనర్జిటిక్ స్టార్ రామ్ కోసం ఓ కథని చందూఅన్నీ కుదిరితే ఇది పూర్తయ్యాక చందూతో సినిమా పట్టాలెక్కించే ఛాన్స్ వుంది. త్వరలో పూర్తి వివరాలు బయటకు రానున్నాయి.

# బాలయ్యతో బోయపాటి ఆ క్రెడిట్ కొట్టేస్తాడా?

నటసింహ నందమూరి బాలకృష్ణయాభై ఏళ్ళ నటజీవితంలో అనేక రికార్డులు సాధించారు. ఆ రికార్డులు ఆయన కీర్తి కిరీటంలో రత్నాలుగా వెలుగొందుతున్నాయి. బాలయ్యతో వర్క్ చేసిన టెక్నీషియన్స్ కూడా ఆయనతో కలసి కొన్ని రికార్డులు క్రియేట్ చేయడం విశేషం! బాలకృష్ణ కెరీర్ లో ఆయనకు వరుసగా మూడు హిట్స్ తో హ్యాట్రిక్ అందించిన దర్శకులు ముగ్గురున్నారు. వారు కోడి రామకృష్ణ బి.గోపాల్ బోయపాటి శ్రీను అని బాలయ్య ఫ్యాన్స్ ఇట్టే చెప్పేస్తారు. ఇలా ముగ్గురు దర్శకులతో హ్యాట్రిక్స్ చూస్తూ సాగిన స్టార్ తెలుగునాట లేరనే చెప్పాలి. భళా అనిపించిన బాలయ్య, కోడి జోడి...అందరికన్నా బాలయ్యకు ముందు హ్యాట్రిక్ అందించిన దర్శకునిగా కోడి రామకృష్ణ నిలిచారు. బాలయ్య కెరీర్ లోనే తొలి బిగ్ హిట్ గా నిలచిన 'మంగమ్మగారి మనవడు' కోడి రామకృష్ణ దర్శకత్వంలోనే తెరకెక్కింది. ఈ సినిమా హైదరాబాద్ లో 560 రోజులు మూడు ఆటలతో ప్రదర్శితమై ఈ నాటికీ ఓ రికార్డుగా



నిలచే ఉంది. ఓ తెలుగు చిత్రం హైదరాబాద్ లో రోజూ మూడు ఆటలతో గ్యాప్ లేకుండా 560 రోజులు చూడడం అన్నది ఒక్క బాలకృష్ణ 'మంగమ్మగారి మనవడు' పేరిటే ఉంది. ఆ తరువాత 'మంగమ్మగారి మనవడు' తీసిన భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ బ్యానర్ లోనే బాలయ్యతో 'ముద్దుల క్రిష్ణయ్య మువ్వగోపాలుడు వంటి హిట్స్ ను రూపొందించారు కోడి రామకృష్ణ. ఈ మూడు సినిమాలు ఒక్కోటి 300 రోజులు ప్రదర్శితం కావడం విశేషం! ఈ రికార్డ్ ఇప్పటి దాకా తెలుగునాట ఏ హీరోకు లేకపోవడం గమనార్హం! ఆ తరువాత బాలయ్యతో కోడి రామకృష్ణ "భారతంలో బాలచంద్రుడు, ముద్దుల మావయ్య, బాలగోపాలుడు, ముద్దుల మేనల్లుడు" వంటి చిత్రాలు రూపొందించారు. వీటిలో 'ముద్దుల మావయ్య' కూడా బంపర్ హిట్ గా నిలచింది. ఈ సినిమా కూడా భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ బ్యానర్ నుండే రావడం విశేషం! 'ముద్దుల మావయ్య' కూడా గోల్డెన్ జూబ్లీ చూసింది. ఒక బ్యానర్ లో ఒకే హీరోతో ఓ డైరెక్టర్ మూడు గోల్డెన్ జూబ్లీస్ చూడడమన్న అరుదైన రికార్డును కోడి రామకృష్ణ సొంతం చేసుకున్నారు. అది బాలయ్యతోనే కోడికి సాధ్యమైందన్న విషయాన్ని మరువరాదు. ఓ హీరోతో ఓ డైరెక్టర్ వరుసగా రెండు సినిమాలతో 19 కేంద్రాలలో సిల్వర్ జూబ్లీ చూడడమన్న రికార్డ్ ఈ నాటికీ చెక్కుచెదరకుండా ఉంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861